12-7Pg1exHMNWJQEf.qxd:12-7Pg1exHMNWJQEf.qxd 1/1/02 6:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
12-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 163 పేజీలు: 12 వెల: 6.50

నీట్‌పై 'సుప్రీం' విచారణ 18కి వాయిదా
ప్రతి లక్షమందిలో 12 మంది ఆత్మహత్యలు
4లో

# పోలవరంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలమే

## ఈ ప్రాజెక్టు నా జీవిత లక్ష్యం

### దార్లపూడి సమీపంలో నిలిచిపోయిన పోలవరం కాలువ పనులు పరిశీలించిన సిఎం చంద్రబాబు

### రెడ్ కార్పెట్లు పరవొద్దని అధికారులకు సూచన



గురువారం దార్లపూడి సమీపంలో పోలవరం కాలువ పనులు పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు

**నక్కపల్లి/యస్ రాయవరం, జులై 11, ప్రభాతవార్త:** రాజులు ఇక్కడకు రాలేదని ప్రజలు ఆశీర్వదించిన ప్రజా పాలకులం వచ్చామని మాకు రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పెట్లు అవసరం లేదని భవిష్యత్తులో పర్యటన సందర్భంలో ఇటువంటి రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పెట్లు ఉంటే చర్యలు తప్పవని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో ఉన్న నిలిచిపోయిన పోలవరం కాలువ పనులను పరిశీలించేందుకు ఇక్కడకు గురువారం ఉదయం 12గంలకు చేరుకున్నారు. ముందుగా పోలవరం కెనాల్ పనులకు సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్లో ఆయన రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌లతో కలిసి క్షుణంగా పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు పనులు ఆగిపోయిన విషయాన్ని పనులు ప్రారంభిస్తే ఎంత వేగంగా పూర్తి అవుతాయి అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం కెనాల్ పైకిఎక్కి పూర్తిస్థాయిలో వీక్షించారు. అనంతరం టాప్‌లేని వేదికపై నుంచి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ >>2



గురువారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# రాష్ట్రంలో 7213 కి.మీ రోడ్ల నిర్మాణం

## రూ.4976 కోట్లు కేటాయింపు

### చురుకుగా గ్రామీణ రోడ్ల అనుసంధానం: డి.సిఎం పవన్

**విజయవాడ, జులై 11,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రవన్ కల్యాణ్ తెలిపారు. రూ.4976 కోట్లు నిధులతో 7213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల >>2



గురువారం విశాఖ స్టీల్‌ప్లాంటును సందర్శిస్తున్న కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామి

# విశాఖ ఉక్కుకు భయంలేదు..

## ముందుముందు మరింతగా అభివృద్ధి

### మూడు నెలల్లో తీపి కబురు

### కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి

**గాజువాక, జులై 11, ప్రభాతవార్త:** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగీకరించిందంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో గురువారం కేం ద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. గత ఎన్డీయే ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తెరతీసిన నేపథ్యంలో తదుపరి చేపట్టాలి ్సన చర్యలపై ప్రస్తుతం కేంద్రం మల్లగుల్లాలు పడుతున్న తరుణంలో వాస్తవ పరిస్థి >>2

# రేషన్ 'స్కాం'లో ఐఏఎస్‌లు!

## ఐదుగురి పాత్ర ఉందన్న మంత్రి నాదెండ్ల

### బియ్యం అక్రమ తరలింపులో బయటికొస్తున్న వాస్తవాలు

### రాయితీ బియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్ర ప్రారంభించిన మంత్రి



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారంలో తవ్వేకొద్ది అనేక నిజాలు బయటపడుతున్నాయని ఎపి పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ స్కామ్‌లో ఐదుగురు ఐపిఎస్‌ల పాత్ర ఉందన్నారు. విజయవాడ ఎపిఐఐసి కాలనీ(గురునానక్‌నగర్)లోని రైతు బజారులో ప్రజలకు రాయితీపై నాణ్యమైనబియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ధరలు స్థిరీకరణపై రిటైల్ వర్తకులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మీడియాతోమాట్లాడుతూ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకుని వచ్చారు. కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసామన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఇవాల్సిన రూ.600కోట్లు త్వరలో చెల్లిస్తామన్నారు. నిత్యావసర సరుకులను రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు రైతు బజారులన్నింటిలోను బియ్యం, కందిపప్పు పంపిణీ ప్రారంభించిందన్నారు.

సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరకులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా ప్రజలు కష్టాలు తీర్చేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హోల్‌సెల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు సైతం రూ.160కే నాణ్యమైన కిలో కందిపప్పు, తక్కువ ధరకే బియ్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కిలో బియ్యం స్టిమ్డ్ బిపిటీ రూ.49కి, అదే బిపిటీ రా రైస్ అయితే కిలో రూ.48కి అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో పంచదార సహా పలు చిరుధాన్యాలను రైతు బజార్ల ద్వారా రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

రైతులనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని ఎపి పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. గత అయిదేళ్ల పాలనలో రైతులు ఎంతో ఆవేదనకు గురయ్యారన్నారు. ఆర్థిక ఇబ్బందులను చవి చూసారన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలకు కుడా బకాయిలు పెట్టేసారన్నారు. రూ.36,300కోట్లు అప్పులు పాలు చేసారన్నారు. రూ.1659కోట్లు రైతులకు బకాయిలు పడ్డారన్నారు. ఈ బకాయిల విషయంలో కంగారు పడవద్దు, రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి బాధ్యత మాదన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రైతుల >>2

# ఆర్థిక శాఖపై 18న శ్వేతపత్రం

## రాష్ట్రానికి రూ. 14 లక్షల కోట్ల రుణభారం

**విజయవాడ. జులై11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుత ఫైనాన్షియల్ స్టేటస్‌పై ఈ నెల 18న ఆర్థికశాఖ శ్వేత పత్రం విడుదల చేయనునది. ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడు కీలక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న రాబడులు కన్నా అధికంగా రుణాలు ఉండటం, దాదాపు అన్ని ప్రభుత్వరంగాలు ఆర్థికలోటు ఉండటాన్ని అధికారులు ఈ సమావేశాల్లో సిఎం చంద్రబాబుకు వివరిస్తున్నారు. నిన్న నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం రూ.14లక్షల కోట్లు రుణభారంతో ఉన్నట్లు గుర్తించారు. శ్వేత పత్రం విడుదలకు ఈ రుణాలు ఏయే రంగాల్లో చేసారు. సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో ఆర్థికంగా ఎంత వినియోగించారు. ఎంత దుర్వినియోగం చేసారనే అంశంపై అధికారుల నుంచి సిఎం చంద్రబాబు వివరాలు తీసుకున్నారు. ఇదే సందర్భంలో ఎలా రుణాల సమస్యను పరిష్కరించుకోవాలనే అంశంపై చంద్రబాబు అధికారులను ఆరా తీసారు. అయితే శ్వేత పత్రం విడుదల రూపకల్పనకు లభించిన సమాచారం, ఇతర వివరాల్లో మరింత స్పష్టత కోసం మరో పర్యాయం ఆర్థిక శాఖతో సమీక్షను నిర్వహించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదే క్రమంలో ఈ నెల 18న సచివాలయంలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం మధ్యాహ్నం విడుదల చేయాలని నిర్ణయించారు.

# రెండేళ్లలో 'భోగాపురం' రెడీ

## ఎయిర్‌పోర్టుకు సత్వర అనుమతులు: సిఎం చంద్రబాబు

### పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించిన ముఖ్యమంత్రి

**విజయనగరం,జులై 11, ప్రభాతవార్త ప్రతినిధి :** భోగాపురం ఎయిర్‌పోర్టుకు అవసరమైన అనుమతులను, కనెక్టివిటీ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల పరిశీలనకువచ్చిన ఆయన గురువారం ఎయిర్‌పోర్టులో జిఎంఆర్ సంస్థ ఏర్పాటుచేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. జిఎంఆర్ సంస్థ బిజినెస్ ఛైర్మన్ జిబిఎస్ రాజు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐపి రావు పవర్ పాయింట్ ద్వారా ఎయిర్‌పోర్టుకు సంబంధించిన అంశాలను వివరించారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించి 97 శాతం ఎర్త్‌వర్క్, 32 శాతం రన్‌వే పనులు, టాక్సీవే పనులు 16 శాతం వరకు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి సంబంధించి విశాఖ నుంచి భోగాపురం మధ్య 12 క్రిటికల్ జంక్షన్‌లు ఉన్నాయని, వాటిపై ఫ్లైఓవర్‌లు, బ్రిడ్జిలు వేయాల్సిన అవసరం ఉందని , ఇప్పటికే నేషనల్ హైవేస్ అద్యయనం చేయడం జరిగిందని వివరించారు భోగాపురం నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న స్టేట్ హేవేను 2 లైన్‌ల నుంచి 4 లైన్‌లకు మార్చాలని, విశాఖపట్నం బీచ్ నుంచి భోగాపురం వరకు 6 లైన్‌ల రహదారి వేయాలని డెడికేటెడ్ ఎక్స్ ప్రెస్ వేను వేయడం ద్వారా టూరిజం కారిడార్‌ను కూడా అభివృద్ధి చేసినట్లు అవుతుందని చంద్రబాబు నాయుడు >>2

# ఫిన్‌టెక్ హబ్‌గా విశాఖ

### • పేదరికం లేని సమాజం లక్ష్యం • ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగే సంస్థ సిఐఐ • సంస్థ ప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమైన సిఎం చంద్రబాబు




**విశాఖపట్నం, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విశాఖపట్నంలో సిఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సిఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరుపున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సిఐఐ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐఐ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమన్నారంటే..

మిమ్మల్ని ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని, నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. 1995లో తొలిసారిగా నును ముఖ్యమంత్రి అయినప్పుడు సిఐఐ చిన్న సంస్థగా ఉండేదని, ఇప్పుడు అదే సిఐఐ పెద్దసంస్థ. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగేసంస్థ అని కొనియాడారు. అప్పట్లో ప్రతి ఏడాది సిఐఐ కాన్ఫరెన్స్ నిర్వహించేవాళ్లం. అప్పుడుకనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితిలో షెడ్డుల్లో, హోటల్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించుకునే దుస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే సేవారంగం, పబ్లిక్ గవర్నెన్స్, ప్రైవేట్ గవర్నెన్స్, కార్పొరేట్ గవర్నెన్స్‌తో సహా ప్రతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఒక్కరు భారతీయులను నమ్ముతారు. ఇదొక శుభ పరిణామం. మన భారతీయులుసైతం ఏ ప్రాంతం వారితోనైనా, ఏ ప్రాంతంతో అయినా ఇమడగలరు. ప్రపంచంలో ఇండియా నెంబర్1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉండనుంది.

**విద్యుత్ సంస్కరణలకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్**

1998లోనే తొలిసారి విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది ఆ ంధ్రప్రదేశ్ ప్రధానంగా ట్రాన్స్ మిషన్, జనరేషన్, సంస్థలకు పంపిణీ, దేశంలోనే తొలిసారిగా రెగు ్యలేటరీ కమిషన్ తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఒపెన్‌స్పెపాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ఫస్ట్ ఎమిరేట్ ఫ్లైట్ తీసుకొచ్చాం. అదే సమయంలో తొలిసారి హైదారాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట నిర్మాణానికి నాందిపలికాం. ఆ తర్వాతే బెంగుళూరు, ముంబాయి మొదలైనవి చేపట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేట్ సంస్థల రూపంలో జివికె సంస్థ వచ్చింది. ఆ సమయంలో టెలిక మ్యూనికేషన్ రంగంలో కేవలం విఎస్ >>2

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది: సిఎం

4లో

# 19 మంది ఐఏఎస్‌లు, ఇద్దరు ఐపిఎస్‌ల బదలీ

### విజిలెన్స్‌ఎన్‌ఫోర్సుమెంటు డిజిగా హరీశ్‌కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్

**విజయవాడ,జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్ అధికారులను భారీగా బదిలీ అయ్యారు. 19మంది ఐఎఎస్‌లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. వీరితో పాటు ఇద్దరు ఐపిఎస్ అధికారులను కుడా బదలీ చేసారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ డిజిగా హరీశ్ కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు. జి.అనంతరాములను అటవీపర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ఆర్‌పి సిసోడియాను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యదర్శిగా(పోస్టింగ్), జి.జయలక్ష్మిని సిసిఎల్‌ఎ చీఫ్ కమీషనర్‌గాను, కాంతిలాల్ దండేను ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శిగాను, సురేశ్‌కుమార్‌ను పెట్టు బడులు మౌలికసదుపాయాల కార్య >>2

## 'ఆధార్' లేకున్నా 'అమ్మకు వందనం' వర్తింపు

**విజయవాడ,జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధార్ కార్డు లేనప్పటికి కొన్ని కీలక మార్గదర్శకాలను "అమ్మకు వందనం" వర్తించేవిధంగా ప్రభుత్వం తాజాగానిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు అమ్మకు వందనం, స్టూడెంట్ కిట్ ప్రయోజనాలు పొందడానికి ఆధార్ కలిగి ఉండా లని, ఒకవేళ లేకపోతే నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వంసూచించింది. ఆధార్‌వచ్చేవరకు 10రకాల పత్రాలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. అమ్మకు వందనం పథకంకింద దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, పాఠశాలలకు పిల్లల్నిపంపించే తల్లులు లేదా సంరక్షకులకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం చేయనున్నారు. విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. స్టూడెంట్ కిట్‌కింద ప్రభుత్వ, ఎయిడెడ్ బడుల్లో చదివే విద్యార్థులకు బ్యాగ్, మూడుజతల ఏకరూప దుస్తులు, బెల్టు, జతబూట్లు, రెండుజతల సాక్సులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్‌లు, ఆంగ్ల నిఘంటువు ఇస్తున్నారు. ఈ రెండు పథకాల కింద ప్రయోజనం పొందేందుకు ఆధార్‌నుకలిగి ఉండాలి. ఒకవేళ ఎవరికైనా లేకపోయినా విద్యాశాఖద్వారా ఆధార్, నమోదు సదుపాయాన్ని కల్పించాలనిసూచించారు. ఆధార్ వచ్చే వరకు ఓటరు గుర్తింపుకార్డు, ఉపాధి పథకం కార్డు, కిసాన్ పాస్‌బుక్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు లేదా తపాలా పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, వ్యక్తిని ధ్రువీకరిస్తూ గెజిటెడ్‌అధికారి సంతకంచేసినపత్రం, తహసీల్దారు ఇచ్చేపత్రం, విభాగంసూచించే ఏ పత్రాన్నైనా అనుమతిస్తారని వెల్లడించారు.

12-7pg2exHMNWJQE.qxd:12-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1





పోలవరం పనులను గురించి సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న ఇరిగేషన్ అధికారులు

# సస్యశ్యామలమే

>> పోలవరం పూర్తయితే ఉత్తరాంధ్ర సస్యశ్యామలమవుతుందని ఇది నా జీవిత కోరికని అన్నారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాఫ్టర్ దిగిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు హోంమంత్రి వంగల పూడి అనిత, ఎంపీ సిఎం రమేష్‌లతో పాటు జిల్లా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయ్‌కుమార్ కేఎస్ రాజు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్, పీలా గోవింద సత్యనారాయణలు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని అత్యధికంగా ఐదు లక్షల ఓట్లు మెజారిటీ వచ్చిన ప్రాంతం అనకాపల్లి జిల్లా అని అందులో పాయకరావు పేట నియోజకవర్గం మంచి మెజారిటీ వచ్చిందని అందుకే ముందుగా మీ రుణం తీర్చుకునేందుకు ఉత్తరాంధ్ర పర్యటన వెళ్లే ముందు పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని ఇక్కడకు వచ్చానని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా రెండు లక్షల 80వేలఎకరాలకు త్రాగుసాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయని అటువంటి అవకాశాలను విడిచి పెట్టి ఐదు సంవత్సరాల క్రితం ఎక్కడ పనులు ఉండిపోయాయో అక్కడే ఉండిపోయాయని ఎద్దేవా చేశారు. పోలవరంను 72శాతంపూర్తిచేస్తే అధికారంలోకి వచ్చిన ఐదేళ్లు ఏ పని చేయకపోవడంతో కాపర్ డ్యాం గోదావరిలో కలిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పోలవరంపూర్తియితే సాగునీరు త్రాగునీరు పుష్కలంగా వస్తాయని దాంతో కరువు ఉండదన్నారు. తక్షణమే డెంటర్లు పిలిచి పనులు ప్రారంభించేదిశగా ఇంజనీర్లుకు సూచనలు ఇచ్చామన్నారు. ఫేజ్ 1లో రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగానీరు అందించేదుకు ప్రణాళికలు సిద్ధం చేశామనానరు. వంశధార, గోదవరి, కృష్ణ నదుల అనుసంధానం ద్వారా రైతులకు మేలు చేకూర్చే దిశగా యన్డీయే కూటమి పనిచేస్తుందన్నారు. జిల్లాలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలలో ఇథనాల్ తయారి యూనిట్లు నెలకొల్పి రైతులకు కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా 800కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని 98కిలోమీటర్లు వరకు పని పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీరు అందించే కార య్రకమం చేపడతామని వీలైనంత మేరకు పూర్తి చేసి మీరు రుణం తీర్చుకుంటారని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు కొనసాగుతామని చంద్రబాబు నాయుడు అన్నారు. నిరుద్యోగ యువత కసం మెగా డిఎస్సీ, ప్రజలు భూములు రక్షణకై ల్యాండ్ టైటలింగ్ యాక్ట రద్దు ఆగస్టు 15నుంచి పేద ప్రజల ఆకలి తీర్చే దిశగా రాష్ట్రంలో 183అన్న క్యాంటిన్లు ప్రారంభిస్తామన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకువచ్చి ఎన్నికల హామీలను నిలబెట్టుకున్నామన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రతిపైసా పొదుపు చేసి ప్రజల కోసం ఖర్చు పెడతామన్నారు. ఎన్డీఏ విజయం ఈ దేశంలోనే రాష్ట్రంలోనే ఒక చరిత్రని అన్నారు.

# ఫిన్‌టెక్ హాబ్‌గా విశాఖ

>> ఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్ ఉండేవని, నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్‌తో మాట్లాడి వాటి సేవలను రాష్ట్రానికి తీసుకొచ్చానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

**పేదరిక నిర్మూలనకు కృషిచేద్దాం:**

పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను, ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగా ఉండాలి. ఆ దిశగా మనం ప్రయత్నంచేయాలి. పేదరికం పోగొట్టేందుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈ రోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పనిచేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్ అని, ఇతర అంశాలన్నీ కేపిటల్‌కు అదనం అని వివరించారు.

షార్ట్ మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుంటుందో మీరుచెప్పాలని, మీరు మాకు మార్గదర్శకత్వం అందించండి, అవకాశాలు సృష్టించుకుని ముందుకెళ్దాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. అధునాతన సాంకేతికతను వినియోగించుకుని క్షేత్రస్థాయి నుంచే ప్రణాళికను రచించి ముందుకు పోదాం. దేశానికి లేని ఆధార్ అనే వ్యవస్థ మనకు ఉంది.

**సిఐఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన సిఎంచంద్రబాబు:**

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతున్నారు. ఈ అంశంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్వాకల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌కి మంచి పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్‌ప్రోసెసింగ్‌రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. ఇతర పరిశ్రమలు, రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుంది. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధిపైనే. మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం. ప్రగతి సాధిద్దాం. మేం స్కిల్ గణన, ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టాం. రాష్ట్ర యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. తద్వారా వారు ఆర్థికంగా స్థిరపడి అవకాశాలను కల్పిస్తాం. అందుకోసం రాష్ట్రంలో స్కిల్ గణన చేపట్టామన్నారు. రాష్ట్రంలో విశాలమైన సముద్రతీరం ఉంది. సమర్ధవంతమైన మౌళికసదుపాయాలు, అవసరమైన మానవ వనరులన్నాయి. మా రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రో ప్రొసెసింగ్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ సిటిలో మంచి అవకాశాలున్నాయి. రాష్ట్రానికి దగ్గర్లో బెంగుళూరు ఎయిర్‌పోర్ట్ ఉంది. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ అమలు చేసే ఆలోచన ఉంది. రాబోయే 4,5 నెలల్లో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ అమలు చేసే తొలికార్యక్రమం చేపట్టబోతున్నాం. మా రాష్ట్ర సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచనలతో వస్తేకలిసి పనిచేద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలుచేసే తొలి కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు.

గతంలో మేం విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హాబ్‌గా తీర్చిదిద్దామని, లండన్, సింగపూర్‌ను మోడల్‌గా తీసకుని విశాఖను ఫిన్ టెక్ హాబ్‌గా మరింత అద్భుతంగా తీర్చిదిద్దుదాం. మీకెలాంటి రాయితీలు ఇవ్వాలన్న అంశంపై ఆలోచిస్తాం. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.

మళ్లీ మనమంతా ఈ సంవత్సరంలోనే కలుద్దాం. వాయిదా వేయం. తర్వాత మీటింగ్ ఈ ఏడాది డైనమిక్ సిటీ అయిన విశాఖపట్నంలోనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నేను ప్రతి ఒక్క నేషనల్ కౌన్సిల్ మెంబర్‌ను ఆహ్వానిస్తున్నాను. మీరు కూడా మా అమరావతి పెట్టుబడులతోరండి. మీ సంస్థలప్రధానకార్యాలయాలుఇక్కడ నెలకొల్పండడి. మీకు భూములిచ్చే బాధ్యత మాప్రభుత్వం తీసుకుంటుంది. నేను ఏ విషయాన్నైనా ముందుగానే అంచనా వేసే అమలు చేస్తాను. మనం పట్టుదలతో కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం ఎప్పటికైనా వస్తుందని నమ్మేవ్యక్తిని నేను అని వివరించారు. 4వ సారి నేను ముఖ్యమంత్రిగా అయిన సందర్భ చారిత్రాత్మక విజయంతో కూడుకున్నది . మనం చేసిన మంచి పనులకు ఫలితాలు సత్వరం రానప్పటికి తప్పకుండా ఏదో ఒకరోజు వస్తాయనడానికి ఈ చారిత్రాత్మక విజయమే నిదర్శనం. పి4 మోడల్‌లో మీరంతా మాకు సహాయం చేయాలనికోరుతున్నాను. అమరావతిలో నిర్మించాల్సిన సిఐఐ యూనివర్శిటి గత విధానాల కారణంగా ముంబాయికి తరలిందని, యూనివర్సిటీ సెంటర్‌ని అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలన్న సిఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు సిఎం స్పందించారు. మీరు సిఐఐ 2వయూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించండి. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం అని, అమరావతినిఅద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేసారు.



గురువారం జింబాబ్వే రాయబారి స్టెల్లాకోమా ఆధార పత్రాలను ఆమోదిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 7213 కి.మీ రోడ్ల నిర్మాణం

>> నిర్మాణం వల్ల పేదరికం నిర్మూలనతోపాటు సామాజిక ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారులు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎఐఐబి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి పవన్ కల్యాణ్‌కి వివరించారు. వారితో గ్రామాలకు రహదారుల అనుసంధానం ముఖ్యమన్నారు. ఆ కోణంలో దృష్టిపెట్టాలన్నారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారి అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర సమకూర్చాల్సిన మ్యాచింగ్‌గ్రాంటును 30శాతం నుంచి 10శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడాతామన్నారు.

గ్రామాల్లో రహదారుల నిర్మాణం వలన పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామన్నారు.

# నిరంతరాయ విద్యుత్ కు ప్రత్యేక కార్యాచరణ

**విశాఖపట్నం, జులై 11, ప్రభాతవార్త :** వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని ఏపీఈపీడీసీఎల్ సిఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒకప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశాలకనుగుణంగా సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పర్యవేక్షక ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వరకు టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం ద్వారా అంతరాయాలను నివారేంచేందుకు పలు సూచనల నిచ్చామన్నారు. జిల్లాలవారీగా తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను గుర్తించేందుకు 33కెవి ఫీడర్స్ 11కెవి ఫీడర్స్ ని ఎంపిక చేసుకొని వాటిని సర్వే చేసి లోపాలను పిఎంఐ సర్వేమొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు.

ఇందులో భాగంగా గాలి వేసేటప్పుడు చెట్ల కొమ్మలు తగలడం ఒరిగిన స్తంబాలు తుప్పుపట్టిన స్తంభాలు పొట్టి స్తంబాలు స్తంబాలు మద్య దూరం ఎక్కువగా ఉండి వేలాడుతున్న వైర్లు ఇన్సులేటర్ పగుళ్లు సపోర్ట సపోర్ట స్తంభాలు లేకపోవడం మొదలగు విషయాలిను నమోదు చేసి వాటిని త్వరితగతిన సరిచేసి అంతరాయాలను పూర్తిగా నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అందించేందుకు ఆదేశాలిచ్చామన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:11/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 061517
2nd Prize Rs.1000000/- 728441
3rd Prize Rs.7000/- 25236
4th Prize Rs.3500/-
11940 33295 38685 59204 63558
63697 74009 74672 90913 94478
5th Prize Rs.200/-
0435 2314 3001 6533 6692
6895 8488 8726 9130 9458
6th Prize Rs.100/-
0379 1270 3156 4017 4122
4304 6614 7220 7281 9656
7th Prize Rs.50/-
082 103 229 387 475
523 699 774 872 981
8st Prize Rs.100000/- 061517
9st Prize Rs. 50000/- 61517
10st Prize Rs. 30000/- 1517
11st Prize Rs. 1000/- 517
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SJ 409588
2nd Prize Rs.1000000/- 219638
3rd Prize Rs.7000/- 51895
4th Prize Rs.3500/-
13613 32215 33101 44895 50929
55105 71639 81738 82640 97423
5th Prize Rs.200/-
2195 3063 3642 3971 4739
5888 5938 6687 7289 8869
6th Prize Rs.100/-
2504 3691 4601 4606 5006
5779 5895 5920 8855 9057
7th Prize Rs.50/-
082 143 245 366 463
591 628 758 886 981
8st Prize Rs.100000/- 409588
9st Prize Rs. 50000/- 09588
10st Prize Rs. 30000/- 9588
11st Prize Rs. 1000/- 588
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

DrawDate on:11/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KG 773887
2nd Prize Rs.1000000/- 175522
3rd Prize Rs.7000/- 03662
4th Prize Rs.3500/-
20034 30524 35052 35380 40003
56883 66003 68388 87254 91904
5th Prize Rs.200/-
0178 2114 2633 2659 3462
4180 4559 5483 6524 9733
6th Prize Rs.100/-
1581 2829 6670 6707 7976
8404 9218 9879 9883 9963
7th Prize Rs.50/-
026 135 214 349 458
520 666 759 874 972
8st Prize Rs.100000/- 773887
9st Prize Rs. 50000/- 73887
10st Prize Rs. 30000/- 3887
11st Prize Rs. 1000/- 887
12st Prize Rs. 100/- 87
13st Prize Rs. 10/- 7

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SD 059084
2nd Prize Rs.1000000/- 528873
3rd Prize Rs.7000/- 98678
4th Prize Rs.3500/-
08305 11422 11660 22159 29126
54649 64807 72811 81451 83528
5th Prize Rs.200/-
3177 4581 5364 6068 6165
6466 6826 9491 9560 9776
6th Prize Rs.100/-
0180 1641 5291 5311 6526
7220 7400 7728 8630 9877
7th Prize Rs.50/-
047 110 264 313 427
512 661 739 803 906
8st Prize Rs.100000/- 059084
9st Prize Rs. 50000/- 59084
10st Prize Rs. 30000/- 9084
11st Prize Rs. 1000/- 084
12st Prize Rs. 100/- 84
13st Prize Rs. 10/- 4

DrawDate on:11/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- DJ 682981
2nd Prize Rs.1000000/- 981377
3rd Prize Rs.7000/- 68648
4th Prize Rs.3500/-
04741 16160 45462 54170 79054
82870 85116 85690 87442 92235
5th Prize Rs.200/-
0473 0826 2727 3643 4394
6743 7416 7557 8267 8790
6th Prize Rs.100/-
1266 2580 2940 4465 5356
5448 7051 7237 9093 9929
7th Prize Rs.50/-
061 151 277 326 468
514 613 742 816 993
8st Prize Rs.100000/- 682981
9st Prize Rs. 50000/- 82981
10st Prize Rs. 30000/- 2981
11st Prize Rs. 1000/- 981
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- LB 499196
2nd Prize Rs.1000000/- 366184
3rd Prize Rs.7000/- 38891
4th Prize Rs.3500/-
09699 23310 23961 31948 55666
62974 64511 94068 95896 97060
5th Prize Rs.200/-
1508 2575 2939 5018 5340
5758 5817 6201 7836 9674
6th Prize Rs.100/-
0436 0699 1214 2064 2388
2463 2534 3244 4573 8178
7th Prize Rs.50/-
090 194 298 365 449
510 660 795 866 960
8st Prize Rs.100000/- 499196
9st Prize Rs. 50000/- 99196
10st Prize Rs. 30000/- 9196
11st Prize Rs. 1000/- 196
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

## THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:11/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 698542
2nd Prize Rs.7000/- 62310
3rd Prize Rs.3500/-
13049 34842 45829 47234 49053
67292 77995 77999 81886 84580
4th Prize Rs.200/-
1510 2377 3603 4875 5266
5441 6391 7770 7818 7881
5th Prize Rs.100/-
4205 5521 6312 6564 6603
7188 7511 8768 9476 9842
6th Prize Rs.50/-
091 127 200 336 459
581 643 780 879 983

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 563715
2nd Prize Rs.7000/- 41816
3rd Prize Rs.3500/-
05566 13635 25018 38751 39919
47557 53808 63318 65306 70466
4th Prize Rs.200/-
4050 4445 4657 5045 6177
6416 6972 7754 8859 9302
5th Prize Rs.100/-
1463 1802 2042 2209 2260
5565 6949 6961 7207 9887
6th Prize Rs.50/-
007 180 274 314 471
597 628 725 833 966

DrawDate on:11/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 728473
2nd Prize Rs.7000/- 55451
3rd Prize Rs.3500/-
24021 35509 40196 42761 42946
46210 54886 58831 88373 95853
4th Prize Rs.200/-
0187 1324 1580 3123 3485
6590 7738 8008 9206 9821
5th Prize Rs.100/-
0707 2130 3050 5733 6671
7181 7215 7260 7916 9233
6th Prize Rs.50/-
024 104 236 319 421
587 697 708 800 911

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 847949
2nd Prize Rs.7000/- 62582
3rd Prize Rs.3500/-
03821 25829 35918 57475 60291
64571 71004 77479 79924 92902
4th Prize Rs.200/-
0642 3383 4870 5590 6022
7857 8929 9345 9882 9988
5th Prize Rs.100/-
0265 0895 1076 1483 3382
3551 3678 5685 7933 8668
6th Prize Rs.50/-
005 162 287 337 474
500 624 752 856 998

DrawDate on:11/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 638954
2nd Prize Rs.7000/- 73220
3rd Prize Rs.3500/-
16889 27179 27795 38105 49567
51644 62693 73297 84648 95564
4th Prize Rs.200/-
0616 0626 1839 1970 5511
7274 7414 7723 9199 9628
5th Prize Rs.100/-
0121 1639 2117 3573 4209
5107 5856 6160 6524 7145
6th Prize Rs.50/-
091 106 277 393 485
578 651 771 874 979

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 672600
2nd Prize Rs.7000/- 48149
3rd Prize Rs.3500/-
15361 26131 26680 37558 48258
59329 59930 61516 83332 94164
4th Prize Rs.200/-
1447 2358 3513 4368 5642
5818 6672 7561 9384 9800
5th Prize Rs.100/-
0151 0269 0602 1901 3530
3652 6660 6825 8029 8912
6th Prize Rs.50/-
064 102 223 319 413
597 698 799 843 950

# ఉక్కుకు భయంలేదు..

>> తులు తెలుసుకునేందుకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో కలిసి ప్లాంట్‌ను ఆధ్యంతం పరిశీలించారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌పై ప్రైవేటీకరణ పేరెత్తకుకండానే కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంపై ఆందోళన అవసరం లేదని, దీనిపై అనేక మంది ఆధారపడి ఉన్నారని కాబట్టి దీనిని రక్షించడం తమ బాధ్యతని కుమారస్వామి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్థ్యంతో తిరిగి ఉత్పత్తి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ప్లాంట్ సందర్శన అనంతరం కుమారస్వామి అక్కడి విజిటర్స్ డైరీలో తన అభిప్రాయం పంచుకున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ సందర్శించిన తరువాత నాకు ఈ ప్లాంట్ దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతుంది అని అర్థమైంది. అనేక కుంటుంబాలు వారి రోజువారి అవసరాలు, జీవనోపాధికోసం ఈ ప్లాంట్ మూతపడుతుంది అని మీరు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దు ప్రధానమంత్రి ఆశీస్సులు, సహాయంతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఇప్పట్లో ముందుకెళ్లడం లేదని మరో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇప్పుడు కుమారస్వామి కూడా ఆందోళన అవసరం లేదని చెప్పడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర తగు సమయంలో నిర్ణయాలు తీసుకుంటుందని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ కూడా ఇప్పటికే స్పష్టం చేయడం తాజాగా చోటు చేసుకుంటున్నా పరిణామాలు కార్మికులు ఉద్యోగుల్లో భరోసా నింపేలా ఉన్నాయని కార్మిక వర్గాల అభిప్రాయం పడుతున్నారు. సందర్శించిన వారిలో ఎంపిలు శ్రీభరత్ కెవిఎల్ స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బీజేపీ నాయకులు యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఐఎఎస్‌లు!

>> బకాయిల చెల్లింపు విషయంలో సానుకూల రీతిలో స్పందించారన్నారు. రైతుల బకాయిలు తీర్చడానికి రూ.1000కోట్లు మంజూరు చేసారని వెల్లడించారు. ఆహార భద్రత కుడా తమ బాధ్యత అన్నారు. బియ్యం, నిత్యావసర సరుకులు తూకంలో తేడా వచ్చినా, పక్కదారి పట్టించినా ఉపేక్షించేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఏ ద్వారంపూడి కుటుంబం చేసిన అవినీతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందన్నారు. ద్వారంపూడి కుటుంబంపై చర్యలుంటాయన్నారు. రైతుల పొట్టకొట్టినవారిపైన చర్యలు ఉంటాయన్నారు. బియ్యం అక్రమ రవాణాతో ప్రమేయం ఉన్న ఐపిఎస్ అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు, స్థానిక ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు, జిల్లా కలెక్టర్ జి.సృజన, పౌరసంబంధాల శాఖాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇద్దరు ఐపిఎస్‌ల బదలీ

>> దర్శిగాను, అదనపు బాధ్యతలతో గ్రామ, వార్డు సచివాలయం కార్యదర్శిగాను నియమించారు. జిఎడి కార్యదర్శిగాను సురేశ్‌కే అదనపు బాధ్యతలను అప్పగించారు. సౌరబ్‌గౌర్‌ను ఐటిశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, యువరాజ్‌ను పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శిగాను, హర్షవర్ధన్‌ను మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగాను అదనపు బాధ్యతలపై నియమించారు. పి భాస్కర్‌ను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శిగాను, ఈడబ్ల్యుఎస్ జిఎడి సర్వీసెస్ అదనపు బాధ్యతలపై నియమించారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా కె.కన్నబాబును నియమించడంతో పాటుగా గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమీషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. వినయ్‌చంద్‌కు పర్యాటక శాఖ కార్యదర్శిగాను, వివేక్ యాదవ్‌ను యువజన సర్వీసులు, క్రీడల శాఖ కార్యదర్శిగాను, సూర్యకుమారిని మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీపై నియమించారు. ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా సి.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

జె.నివాస్‌ను ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా విజయరామరాజుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. హిమంశు శుక్లాకు, సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఢిల్లీరావుకు పోస్టింగ్ ఇచ్చారు, వ్యవసాయశాఖ నుంచి హరి కిరణ్‌ను బదిలీ చేసారు. గిరిజా శంకర్‌ను ఆర్థిక శాఖ నుంచి రిలీవ్ చేసారు.

# రెండేళ్లలో 'భోగాపురం' రెడీ

>> తెలిపారు. తారక రామ తీర్థ సాగర్ పూర్తి చేయడం ద్వారా ఎయిర్‌పోర్టుకు నీటి సమస్య లేకుండా చూడాలని వివరించారు. పైప్ లైన్‌ను 12 కిలో మీటర్ల వరకు వేయడం జరిగిందని అప్రోచ్ రోడ్ పంప్ హౌస్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. స్టాఫ్ క్వార్టర్లుకోసం 24 ఎకరాల భూమి కేటాయంచారని, ఇందులో 21 ఎకరాలను ఇప్పటికే అప్పగించారని, 3 ఎకరాల వరకు కోర్ట్ స్టేలో ఉందని, స్టే ఆర్డర్‌ను ఎత్తివేసేలా చూడాలని సిఎంను కోరారు. 132 కెవి సబ్ స్టేషన్ కోసం 5.47 ఎకరాలను కేటాయించారని, గత రెండు నెలలుగా బిల్లులు చెల్లించలేదని, నిధులు కేటాయిస్తే ఆ పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ అన్ని రకాల అనుమతులును, నిధులను కనెక్టివిటీ వ్యవహారాలను అత్యంత ప్రాధాన్యతనిచ్చి చేస్తామని పనులు వేగంగా జరిగి 6 నెలల ముందే ఆపరేషన్‌లోకి వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్త్రీ శిశు శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, జిల్లాకు చెందిన ఎంఎల్ఎలు లోకం నాగమాధవి, అదితి విజయలక్ష్మి గజపతిరాజు బేబీనాయన, కోళ్ల లలిత కుమారి, కర్రోతు బంగార్రాజు, జీఎంఆర్ బిసిఎం బివిఎన్ రావు, కేంద్ర పౌర విమాన యాన శాఖ కార్యదర్శి ,ఎయిర్‌పోర్టు అథారిటీ చైరమన్ , జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆర్‌డిఓ సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.10.04
పుబ్బ మ1.03
వర్జ్యం రా.9.11-10.59
దు.ఉ.10.10-11.02, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.15,
సా.4.45-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుం విలువైన సమాచారం అందుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హెూదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-7Pg3exHMNWJQEC.qxd:12-7Pg3exHMNWJQEC.qxd 1/1/02 5:44 AM Page 1



# పాత పెన్షన్‌పథకాన్ని పునరుద్ధరించండి

## - ఎంప్లాయిస్ సంఘ్ డియస్ ప్రభాకర్



పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్న నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైలే, జులై 11 ప్రభాతవార్త** నూతన పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య ఇచ్చిన పిలుపు మేరకు గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్న నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ ప్రభుత్వమైనా సిబ్బందికి మంచి చేసే విధానాలు, నిర్ణయాలు తీసుకోవాలని, అలా కాకుండా సిబ్బందికి, కార్మికులకు, అన్యాయం చేసే నిర్ణయాలు తీసుకోవడం గర్హనీయం అన్నారు. కొత్త పెన్షన్, పాత పెన్షన్‌లలోని వ్యత్యాసాన్ని ఆయన వివరించారు. కావున కొత్త పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి మల్లిఖార్జున, కుళ్లాయప్ప, ఆర్‌కె జోసెఫ్, సుభానుల్లా, ప్రకాష్ బాబు, కె.లక్ష్మినారాయణ, డి.మల్లికార్జున, లింగన్న, అప్పారావు, శ్రీరాంకుమార్ ఆయా బ్రాంచిల నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలుపై నిషేధం

**విజయవాడ.జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం తాజా మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలుపై నిషేదం విధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.గత అయిదేళ్ళ కాలంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో తరచుగా ఫర్నీచర్ కొనుగులు పేరిట భారీగా బిల్లులు పెట్టిన విషయాన్ని గమనించిన క్రమంలో స్టేట్ గవర్నమెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఫర్నిచర్ కొనుగోలు అంశాలు వివాదస్పదం అవుతున్నాయి.ఇటీవల గత సీఎం కాలంలో సీఎంవోలో భారీ స్ధాయిలో ఫర్నిచర్ కొనుగోలు చేసినట్లు అభియోగాలు వచ్చాయి.వాటిని తిప్పి పంపించాలంటూ కూటమి నాయకులు ప్రకటనలు చేసారు,.

పలు మంత్రుల పేషీల్లో పెద్ద ఎత్తున వ్యయం చేసిన కొనుగోలు చేసిన ఫర్నిచర్ కన్పించలేదనే విమర్శలు ఉన్నాయి.ఏపీ ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం ఎన్నికల ఫలితాలకు ముందుగా కీలకాదేశాలు జారీ చేసిన,పలు శాఖల్లో ఫర్నిచర్ గల్లంత యిందంటున్నారు. ప్రభుత్వ ఆర్దిక స్దితిగతుల రీత్యా ఇకపై ఫర్నీచర్‌కు ఎక్కువ వ్యయం చేయకూడదని గవర్నమెంట్ భావి స్తోంది. ఇప్పుడున్న ఫర్నీఛర్‌ను వినియోగించుకోవాలని ప్రభుత్వ శాఖలను ఆదేశించిందంటున్నారు. నూతనం ఫర్నీచర్ కొనుగోలును నిషేదించింది. గతంలో కొనుగోలు చేసిన ఫర్నిచర్ ఎంత, ఏ స్దితిలో ఉంది. గమనించి వినియోగించాలని ఆదేశించింది.

# టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసు.. 16 వరకు తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ సాగింది. వైకాంగ్రెస్ పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘురామ్, దేవినేని అవినాష్, ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై వాదనలు కొనసాగాయి. విచారణను హైకోర్టు ఈ నెల 16కు వాయిదా వేసింది. అప్పటివరకు వరకు తొదరపాటు చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. 2021 అక్టోబరు 19న తెలుగుదేం కేంద్ర కార్యాలయంపై రాడ్లు, కర్రలు, రాళ్లతో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేసినట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపణ చేసారు.ఈ కేసులో ఇప్పుడు పోలీసులు అరెస్ట్‌లకు ఉపక్రమిస్తున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ నేతలు తమను అక్రమంగా అరెస్ట్ చేయనున్నారంటూ ముందస్తు బెయిల్‌కు హైకోర్టును ఆశ్రయించారు. కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా లేదా అనే విషయాన్ని తేలుస్తామని, ఈ వ్యవహారంపై లోతైన విచారణ చేస్తామని హైకోర్టు పేర్కొంది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని, ఇతర ప్రతివాదులను ఆదేశించింది. సినిమా టికెట్ ధరల విషయంలో గతంలో దాఖలైన వ్యాజ్యంతో ప్రస్తుత పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీకి స్పష్టం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడి ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. కల్కి సినిమా టికెట్ల ధరలను 14 రోజులపాటు పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ పి.రాకేశ్‌రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.

# శ్రీకాళహస్తిలో దక్షిణ భారత దేశ వేద మహాసభ

## సకల జీవ ప్రక్రియకు మూలం వేదం




వేద విజ్ఞాన సభ దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 11 ప్రభాతవార్త** సకల జీవ ప్రక్రియకు మూలం వేదమని,వేదం ఆధారంగానే సకల కర్మలు జరుగుతున్నట్లు గురువారం రాత్రి జరిగిన దక్షిణ భారత దేశ వేద మహాసభ ప్రారంభంలో పలువురు వక్తలు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణ భారత దేశ వేద మహాసభను జనార్ధన్ సరస్వతి వేద మహాసభల ట్రస్టు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలను శ్రీకాళహస్తిలోని జీవనది స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమం సౌజన్యంతో నాలుగురోజుల కార్యక్రమాలకు గురువారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ మహాసభలకు దక్షిణ భారత దేశంలోని విద్యార్థులు,గురువులు,పండితులు హాజరయ్యారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో ఇలాంటి ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలను నిర్వహించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పరమపవిత్రమైన క్షేత్రాన్ని పాలించే అవకాశం పరమేశ్వరుడు తనకు కల్పించటం అదృష్టమన్నారు. తనకు వేదాల గురించి మాట్లాడే అంత విజ్ఞానం లేదన్నారు.

వేద సదస్సుతో సుభిక్షం: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణ భారత దేశంలోని నిష్ణాతులతో వేద సభను ఏర్పాటు చేసారు. జనార్ధన్ సరస్వతి వేద విద్యాన్ సారధ్యంలో 15వ వేద సభను ఏర్పాటు చేసారు. కైలాసగిరి పర్వతపంక్తుల్లో ని తుఫాన్ సెంటర్ సమీపంలోని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సభను ప్రారంభిస్తూ సకల లోక ప్రక్రియ వేదం నుంచి పుట్టిందని వేదం ద్వారానే భారత దేశం జగద్గురువుగా ఆవిర్భవించిన ట్రస్టు అని అధ్యక్షులు సాయినాధ్‌శర్మ అన్నారు. ఇక్కడ నాలుగు రోజుల పాటు మహాసభలు జరిపి 12 సంవత్సరాల పాటు వేద విద్య అభ్యసించిన విద్యార్థులకు వేద పరీక్షలు నిర్వహించి చివరి రోజు సర్టిఫికేట్లు ప్రధానం చేస్తామని ప్రకటించారు.శ్రీకాళహస్తివేదాలకు నిలయమని పరమేశ్వరుని సన్నిధిలో వేదపండితులు సమ్మేళనం జరపటం ఈ ప్రాంతానికి ఉన్న విశిష్టత అద్దం పట్టిందని సాయినాధ్‌శర్మ అన్నారు.రాయలసీమ జోన్ నిర్వాహకులు మారుతీశర్మ మాట్లాడుతూ వేదం శివతత్వం నుంచి పుట్టిన దేవుని భాష అన్నారు.

# ఖచ్చితంగా ఆదుకుంటాం - రిటైర్డ్ పార్ట్‌టైమ్ విఎఒ, విఆర్‌ఒ లకు మంత్రి అనగాని హామీ

**సచివాలయం,జూలై 11,ప్రభాతవార్త :** చాలీచాలని పెన్షన్‌తో ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ పార్ట్ టైమ్ విఏఓ,విఆర్ఓ లను ఖచ్చితంగా ఆదుకుంటామని రాష్ట్ర రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా ఇచా ్చరు.గతంలో వీరికి రూ.2వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4వేలు చేసింది,2014-19నాటి టిడిపి ప్రభుత్వమేనని గుర్తు చేశారు.గురువారం సచివాలయంలో రిటైర్డ్ పార్ట్ టైమ్ విఏఓ, విఆర్ఓ ల ఫెడరేషన్ నాయకులు వల్లూరు రంగారావు,ఇతర నేతలు మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.కేవలం రూ.4వేల పెన్షన్‌లో దుర్భరంగా జీవనం సాగిస్తున్నామని, తమ పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలని కోరారు.గత వైసీపీ ప్రభుత్వం తమ పెన్షన్‌ను రూ.10వేలు పెంచుతామని చెప్పి మోసం చేసిం దని,అంతేకాక తమ రేషన్‌కార్డులు కూడా తీసేసిందని ఆవేదన వెలిబుచ్చారు.తమకు పెన్షన్ పెంచడంతోపాటు రేషన్‌కార్డులు కూడా ఇప్పించాలని కోరారు.వీరి సమస్యలను సావధానంగా విన్న మంత్రి న్యాయం చేస్తామన్నారు.

# 353.80 కిలోల గంజాయితో నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు వద్ద 153.80 కిలోలు గంజాయి, కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న గొడౌన్ వద్ద ఉన్న 200 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా 353.80 కిలోలు గంజాయిని, ఒక భారత్ బెంజ్ లారీని, 4 సెల్‌ఫోన్లు, రూ.4వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ,

స్వాధీనం చేసుకున్న గంజా యి విలువ దాదాపు ఇరవై లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి పి.సోమశేఖర్ వెల్లడించారు.

## త్రిపుల్ ఐటిలకు ఎంపికైన అభ్యర్థుల ప్రాథమిక జాబితా విడుదల

**విజయవాడ.జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటి) పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల్లో ప్రవేశాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసారు.పందిగుంట్ల లిఖిత,మల్లగుండ్ల మహేష్,గోశుల గోపిక .,భాగ్యశ్రీ పండిట్, కాటుబోయిన లక్ష్మీప్రియ,పినబోతు ఇషిత,శకలభక్తుల శ్రీవల్లి,కుర్రా పాంచజన్య, శ్రీరాముల రూపేష్,దేవరశెట్టి భవాని శంకర్‌లు మొదటి 10 ర్యాంకులు సాధించారు.ఎంపికైన విద్యార్దులకు నూజివీడు,ఇడుపులపాయ(ఆర్కేవాలి)లలో జూలై22,23 తేదిల్లో ,ఒంగోలులో జూలై24,25 తేదిల్లో, శ్రీకాకుళంలో జూలై26,27 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు.



## - ప్రజాపంపిణీ వ్యవస్థ మళ్లీ బలోపేతం చేస్తాం - మంత్రి కొల్లు రవీంద్ర

### - రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం

### - బియ్యం తప్ప ఏ ఇతర వస్తువులు అందించలేదు

**అమరావతి, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు నాణ్యమైన వస్తువులు, సరసమైన ధరలకు అందించిన రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మిస్తామని రాష్ట్ర గనులు, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం రైతు బజార్‌వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గురువారం ప్రారంభించారు. రేషన్ షాపుల్లోని సరుకుల నాణ్యత, తూకం పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా మంత్రి సరుకులు అందించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్క లబ్దిదారుడు రేషన్ సరుకులు వినియోగించుకోవాలని అన్నారు. రేషన్ మాఫియా లేకుండా చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ఏర్పాటైన రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం బియ్యం, కందిపప్పు సహా 8 రకాల సరుకులు అందించిందని తెలిపారు.

# నిత్యావసర సరకుల ధరలపై కట్టడి

## ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 11 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రచారాల్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని మొదట నిరుద్యోగులకు ఇచ్చిన హామీమేరకు మెగా డియస్‌సి ఫైల్‌పై సంతకం చేసిన ఆయన ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తిలో నిత్యావసర సరకుల సరఫరా కౌంటర్‌ను ప్రారంభించారు. ఇక్కడ మంచి బియ్యం కిలో 49 రూపాయలకు, అలాగే కందిపప్పు కిలో 160రూపాయలకు నిరుపేదలకు అందించుటకు ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ వివరించారు. మార్కెట్లో ధలను అదుపు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.శ్రీకాళహస్తిలోని జయరామారావువీధిలో అయ్యప్ప జనరల్ స్టోర్‌లో తక్కువ ధరలకు కందిపప్పు, బియ్యం విక్రయ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీకాళహస్తిలోని మిల్లర్లు,టోకు వ్యాపారులతో చర్చించిన మీదట అయ్యప్ప జనరల్ స్టోర్ యజమానులు పొట్టి చంద్రగుప్త, రాజశేఖర్, యువశేఖర్‌లు ముందు వచ్చారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమాలకు అతిధులను ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు మాట్లాడుతూ గతంలో పరిపాలించిన నాయకులు 'బటన్‌లు నొక్కి' అకౌంట్‌లో సొమ్ములువేస్తున్నట్లు పేదలను ఆకర్షించుకుంటూ ధరల దరువుతో నిరుపేదల జేబులను కొల్లగొట్టారన్నారు.నేడు అలా కాకుండా సామాన్యుని బతుకు బాగుచేయుటకు కుటుంబాల సంపాదనను పెంచుటకు ప్రణాళికలు రూపొందించారన్నారు. భవన నిర్మాణ కార్మికుల జీవనోపాధి కోసం ఇసుక విధానాన్ని సరళీకృతం చేసామన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 'సూపర్ సిక్స్' అమలుకు కసరత్తు జ ర ు గ ు త ు ం ద ని వివరించారు.నేడు సమాజంలో నిత్యావసర సరకుల ధరలను నియంత్రించుటకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.ఇక విద్యుత్ చార్జీలకు సంబంధించి అధ్యయనం చేస్తున్నారని సామాన్యునికి అందుబాటులో పరిపాలనను అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ధరల దరువును అదుపు చేయటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పెద్ద వ్యాపారస్తులు,మిల్లర్లు సహాకరించాలని పిలుపు నిచ్చారు.నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సరకులను సక్రమంగా అందించుటకు డీలర్లు ప్రభుత్వంతో సహాకరించాలని పిలుపు నిచ్చారు.ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, తహశీల్దార్ జనార్ధన్ రాజు,డిటి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు జి.విజయకుమార్‌నాయుడు, మాజీ పాలసరఫరా సంఘం నాయకుడు

రావిళ్ళ మునిరాజా నాయుడు,రంగినేని చెంచయ్యనాయుడు, కంఠారమేష్,కాసరం రమేష్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మిన్నల్ రవి,సుధాకర్,సుప్రజ, రాజేంద్ర,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



తక్కువ ధరలకు బియ్యం కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ధవళేశ్వరంలో నప్రారంభించిన పూడికతీత పనులు

**రాజమహేంద్రవరం రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** ఈ వర్షాకాలంలో పారిశుధ్య మెరుగుకు అధికారులు పక్కా చర్యలు చేపడుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు ఈ చర్యలు చేపడుతున్నారు.ఈ కాలంలో అపరిశుభ్రత తాండవిస్తే సీజనల్ వ్యాధులు డయేరియా, కలరా తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. అయితే ఎక్కడా అపరిశుభ్రత వాతావరణం తలెత్త కూడదనే నెపంతో ధవళేశ్వరం పంచాయతీ అధికారులు పక్కా ప్రణాళికలతో కట్టుదిట్టంగా పూడికతీత పనులు చేపడుతున్నారు.

గ్రామంలోని పోలీస్ స్టేషన్, కాటన్‌పేట, బాలికోన్నత పాఠశాల, బ్యారేజీ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

పొక్లెన్‌ల సహాయంతో కాల్వలపై ఉన్న బెర్మలను తొలగించి పేరుకుపోయిన పూడికను తీసివేస్తున్నారు. పలుచోట్ల బ్లీచింగ్ ముగ్గులను జల్లుతున్నారు.

# తిరుమల సమాచారం

## మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు విడియోలు ఇది హేయమైన చర్య: టిటిడి



**తిరుమల,జులై 11ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంతో పవిత్రమైన తిరుమల క్షేత్రంలోకొందరు తమిళ యూట్యూబర్లు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తీసిన ప్రాంక్‌వీడియో హేయమైన చర్య అని టిటిడి తీవ్రంగా ఖండించింది. నారాయణగిరి షెడ్లలోని క్యూలైన్లో వెళ్తూ మరో కంపార్టుమెంట్‌తాళాలుతీసే ఉద్యోగిలా కొందరు యూట్యూబర్లు ఒక ఫ్రాంక్ వీడియోని రూపొందించగా, కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తున్న భక్తులు ఆ తాళాలు తీసే వ్యక్తిని టిటిడి ఉద్యోగిగా భావించి ఒక్కసారిగా పైకిలేవగానే వెంటనే కంపార్టుమెంట్ నుండి వెకిలిగా నవ్వుతూ పరుగులు పెట్టే యూట్యూబర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో తమిళనాట వైరల్‌గా మారింది. అయితే ఇదీ ప్రాంక్ వీడియోగా టిటిడి తేల్చింది. సాధారణంగా తిరుమలకు వచ్చిన భక్తులు రద్దీని బట్టి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో షెడ్లు నిండితే ఆ తరువాత ఆలయం వెలుపల అదనపు క్యూలైన్లలోనికి ప్రవేశిస్తారు. అయితే నారాయణగిరి షెడ్లు దాటి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ ప్రవేశించక ముందే భక్తులను నిశితంగా తనిఖీ చేసి,వారి నుండి మొబైల్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది. ప్రతిరోజూ భక్తుల గోవిందనామాలతో మారుమోగే తిరుమల కంపార్టుమెంట్లలలో వారి మధ్యనే ఉండి ఒకరిద్దరు ఆకతాయిలు చేసిన ఈ వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిటిడి హెచ్చరించింది.

## వెంకన్న ఆశీస్సులతో అంతా మంచి జరగాలి





**తిరుమల,జులై 11ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు, ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్,ఎంపి గొల్లబాబు వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీ క్రికెటర్ శ్రీశాంత్



**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు మాజీ క్రికెటర్ శ్రీకాంత్‌నాయక్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గత ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులు

### - స్వామివారి నిధులను పక్కదారిపట్టించారు

:కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**తిరుమల,జులై 11ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్ర దేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులుగా మారారని, ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారని కేంద్రహోమ్‌శాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రచందనం దొంగలను వదలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారని ఆరోపించారు. గత అరాచక ప్రభుత్వంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిధులను పక్కదారిపట్టించి, తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని వ్యాఖ్యలు చేశారు. శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్రమంత్రి అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో గత వైసిపి ప్రభుత్వం తప్పిదాలు చేసిందన్నారు. రాజకీయాలకు దేవుని కూడా వదలలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేవదేవునికి నిత్యం సేవచేసే రాజ్యం వచ్చిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ప్రదాని మోదీ హిందూ దేవాలయాలను పూర్తిస్థాయిలో పవిత్రత కాపాడేలా చూస్తున్నారన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు పనిచేస్తాయన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కేందమంత్రి హోదాలో బండి సంజయ్ తొలిసారిగా గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రి వెంట బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, బిజెపి నేత మేడసాని పురుషోత్తంనాయుడు ఉన్నారు.

## శ్రీవారి ఆరాధనకు మూలం వైఖానస భగవత్ శాస్త్రం

### -రాఘవదీక్షితులు



**తిరుమల,జులై 11ప్రభాతవార్త ప్రతినిది** శ్రీవేంక టేశ్వర స్వామి ఆరాధన విధానానికి మూలం వైఖానస మహర్షి రచించిన వైఖానస భగవత్ శాస్త్రమని తిరుమల వైఖానస ట్రస్ట్ అధ్యక్షుడు రాఘవ దీక్షితులు పేర్కొన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధిని సభ గురువారం జరిగింది. మరీచి మహర్షి నక్షత్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవదీక్షితులు మాట్లాడుతూ వైఖానస భగవత్‌శాస్త్రం వేదంతో కూడనిదని,.దేవాలయ సంస్కృతికి మూలమైన వేదమంత్రాలతో జరిపే వైఖానస ఆరాధన తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైందన్నార. వేలసంవత్సరాలుగా శ్రీవారికి పూజలు ఉత్సవాలు వైఖానస ఆగమం ప్రకారం జరుగుతున్నాయన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒడిశాకు చెందిన ముగ్గురు దుర్మరణం

**శ్రీకాళహస్తి,జూలై 11 ప్రభాతవార్త:**శ్రీకాళహస్తి-చెన్నై మార్గంలోని పార్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు.గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజ్‌సింగ్ బాబూన్ సింగ్,శుక్రదేవ్‌లు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఒరిస్సాకు చెందిన యువకులు తొట్టంబేడు మండలం ఆలత్తూరు గ్రామంలో సమీపంలో ఓ ప్రైవేటు కంపెనీలో దిన సరి కూలీలుగా పని చేస్తున్నారు. వారు తమ ద్విచక్రవాహనంపై విధులు ముగించుకొని శ్రీకాళహస్తివైపు వస్తుండగా చెన్నై వైపు వెళుతున్న కార్ ఢీకొని మోటార్‌సైకిల్‌పై పయనిస్తున్న ముగ్గురు మృతి చెందారు.

12-7pg5.qxd OK:12-7pg5.qxd 1/1/02 6:44 AM Page 1





## యాసిన్ మాలిక్‌కు ఉరిశిక్ష వేయాలి : ఎన్ఐఎ

### కేసు విచారణ నుంచి తప్పుకున్న న్యాయమూర్తి

**న్యూఢిల్లీ, జులై 11:** ఉగ్రవాదానికి నిధులు సమకూర్చిన కేసులో కాశ్మీరి ఉగ్రవాది యాసిన్ మాలిక్‌కు మరణశిక్ష విధించాలని జాతీయ దర్యాప్తు సంస్థ డిమాండ్ చేసింది. జీవిత ఖైదు విధిస్తూ గత యేడాది మే నెలలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. గురువారం జస్టిస్ ప్రతిభా ఎం సింగ్, జస్టిస్ అమిత్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ ముందుకు ఇది విచారణకు వచ్చింది. అయితే జస్టిస్ అమిత్ శర్మ విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో ఢిల్లీ హైకోర్టులోని మరో బెంచ్‌లో విచారణ కోసం ఆగస్టు 9న లిస్టింగ్ చేశారు. కాగా, గతంలో జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్, జస్టిస్ తల్వంత్‌సింగ్‌లతో కూడిన బెంచ్ ముందుకు ఈ కేసు విచారణకు వచ్చింది. కేసును స్వయంగా వాదించుకున్న యాసిన్ మాలిక్ తీహార్ జైలులో ఉండటంతో జైలు సూపరింటెండెట్ ద్వారా ఆయనకు కోర్టు నోటీస్ జారి చేసింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు రికార్డుకోసం కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. మరోవైపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎన్ఐఎ తరఫున ఢిల్లీ హైకోర్టులో వాదించారు. నలుగురు ఐఎఎఫ్ సిబ్బందిహత్య, రుబయ్యా సయిద్‌ని కిడ్నాప్‌కు యాసిన్ మాలిక్ కారణమని ఆరోపించారు. ఆయుధాల్లో శిక్షణ పొందేందుకు యాసిన్ మాలిక్ 1980లో పాకిస్తాన్‌కు వెళ్లాడని కోర్టుకు తెలిపారు. జెకెఎల్ఎఫ్ చీఫ్ అయ్యేందుకు ఐఎస్ఐ అతడికి సహాయం చేసిందని ఆరోపించారు. ఇలాంటి భయంకరమైన టెర్రరిస్ట్ తన నేరాన్ని అంగీకరించిన కారణంగా ఉరిశిక్ష విధించకపోతే ఉగ్రవాదులు మరణశిక్షనుంచి తప్పించుకునే అవకాశం కలుగుతుందని వాదించారు.

## నీట్‌పై సుప్రీం కోర్టు విచారణ

# 18కి వాయిదా!

**న్యూఢిల్లీ, జులై11:** నీట్-యూజీ (2024) పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది.



దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్-యూజీ (2024) పరీక్షల అక్రమ వ్యవహారంపై మరోసారి విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. తొలుత దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. 'జులై8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయి. ఆ అఫిడవిట్లు అందరూ పిటిషన్ దారులకు ఇంకా చేరలేదు. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జులై 18కి వాయిదా వేస్తున్నాం' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ పేర్కొన్నారు. లీకైన ఆ నీట్ ప్రశ్నపత్రం బీహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకా కుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికను న్యాయస్థానానికి సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది. నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమని తేలడంతో ఇందులో అవకతవకలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదని సుప్రీం కోర్టు ఇటీవల పేర్కొన్న విషయం తెలుసుకోవాలని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఎన్‌టీఏ, కేంద్రంతోపాటు సీబీఐ నుంచి నివేదికలు కోరింది.

## డేట్ మార్చి.. పేపర్ స్క్రీన్ షాట్ వైరల్ చేసి ..

### యుజిసి నెట్ పేపర్ లీక్ ఆరోపణలపై సిబిఐ!



**న్యూఢిల్లీ, జులై 11 :** యుజిసి నెట్ పేపర్ లీక్ వెనక విస్తృత స్థాయి కుట్రకోణం లేదని సిబిఐ విచారణలో వెల్లడైంది. యుజిసి నెట్ పరీక్షల్లో అవకతవలకు జరిగాయన్న ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఆ ప్రశ్నపత్రం వక్రీకరించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేసిన ఓ విద్యార్థిపై ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. ఈ స్క్రీన్‌షాట్ ఆన్‌లైన్‌లో వైరల్‌కావడంతో కేంద్ర విద్యాశాఖ పరీక్షను రద్దుచేసినసంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో విస్తృత స్థాయి కుట్ర ఏమీ జరగలేదని సిబిఐ గుర్తించింది. లీకైన ఆ ప్రశ్నపత్రం వక్రీకరించిందని, ఆ స్క్రీన్ షాట్ ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టడం వెనుక ఒక పాఠశాల విద్యార్థి ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఒక యాప్ ద్వారా ఈ చర్యకు ఒడిగట్టారని చెప్పారు. దానిపై డేట్‌ను జూన్ 17గా మార్పు చేశారని తెలిపారు. తన వద్ద తర్వాత పరీక్ష పత్రం కూడా ఉందని నమ్మించి, కొంత డబ్బు సంపాదించేందుకు దానిని వైరల్ చేసినట్లు వెల్లడించారు. అది మార్పులు చేసి పేపర్ అని ఫోరెన్సిక్ నిపుణులు గుర్తించినట్లు చెప్పారు. అలాగే ఈ వివరాలను సిబిఐ అనధికారికంగా ప్రభుత్వానికి వెల్లడించిందని, ఆ విద్యార్థిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించడానికి, పీహెచ్‌డీలో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హతకోసం జూన్ 18న దేశవ్యాప్తంగా యుజిసి నెట్ పరీక్ష రెండు షిఫ్ట్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి చెందిన జాతీయ సైబర్ నేరహెచ్చరికల విశ్లేషణ విభాగం యూజిసికి ఓ నివేదిక ఇచ్చింది. దీంతో పరీక్షల్లో అవకతవకలు జరిగాయనడానికి ప్రాథమిక ఆధారాలున్నాయని యూజిసి నిర్ధారించింది. పారదర్శకత, విశ్వసనీయత కోసం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ సంచలన ప్రకటనచేసింది. దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో పెన్నును, పేపర్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షను 9 లక్షల మందికి పైగా విద్యార్థులు రాశారు. దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై గురువారం సిబిఐ అఫిడవిట్ దాఖలు చేసింది. సంబంధిత వర్గా లను ఉటంకిస్తూ దీనిలోని వివరాలను కొన్ని జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. నీట్ పేపర్ లీక్ విస్తృత స్థాయిలో జరగలేదని, ఒక ప్రాంతానికే పరిమితమని దర్యాప్తు సంస్థ తన అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు వెల్లడించాయి. బీహార్‌లో ఒక పరీక్ష కేంద్రంలో మాత్రమే పేపర్ లీక్ జరిగిందని, అది కొద్దిమంది విద్యార్థులపై మాత్రమే ప్రభావం చూపిందని సిబిఐ పేర్కొ న్నట్లు సమాచారం. అలాగే లీకైన పేపర్ ఆన్ లైన్‌లో చక్కర్లు కొట్టలేదని తన నివేదికలో ప్రస్తావించింది. ఇదిలా ఉంటే. కేంద్రం వాదన కూడా ఇదే తరహాలో ఉంది. నీట్ (యుజిలో)మాల్ ప్రాక్టీస్ జరిగిందనడానికి గానీ, కొన్ని కేంద్రాల్లో విద్యార్థులు లబ్ది పొందేలా అక్రమాలు జరిగాయనడానికి గానీ ఎలాంటి ఆధారాల్లేవని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో స్పష్టం చేసింది.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది: సిఎం చంద్రబాబు నాయుడు




**- పెట్టుబడుదారుల్లో పోయిన విశ్వాసాన్ని కల్పిస్తాం - ఆర్థిక పరిస్థితిలో మార్పు తెస్తాం, సంపద సృష్టిస్తాం**

**విజయవాడ,జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడంపై పూర్తి స్థాయి దృష్టిని కేంద్రీకరించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్రంలో ఆర్ధిక పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. ఇందుకు కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు కారణమన్నారు. చంద్రబాబు గురువారం "ఎక్స్"వేదికగా ప్రభుత్వ స్థితిగతులను వివరిస్తూ పోస్టు చేసారు. గత ప్రభుత్వ నిర్వాకాలు ఇప్పుడు ప్రభుత్వానికి పెద్దసవాల్‌గా మారాయన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను గత ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. గత అయిదేళ్ళలో రాష్రంలో జరిగిన విధ్వంసంలో పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని పునర్నిర్వాణం చేసుకోవాలన్నారు. ఈ మిషన్‌లో ప్రజలందరి మద్దతు అవసరమన్నారు. ఈ విషయాన్ని పౌరులకు అందించడంలో మీడియా కీలకపాత్రపోషిస్తుందన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా పెట్టుబడుదారుల రాష్ట్రం అంటే భయపడే పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాల్సి ఉందన్నారు. పెట్టుబడుదారుల్లో తిరిగి విశ్వాసం కల్పించాలన్నారు. వారు రాష్ట్రంపై నమ్మకం కోల్పోయిన దశలోనే మన రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రభావానికి గురైందన్నారు. ఇప్పుడు పెట్టుబడిదారు విశ్వాసాన్ని పొందడం చాలా కీలకమన్నారు. పెట్టుబడిదారులకు మన రాష్ట్రం సురక్షితమైన గమ్యస్థానమని భరోసా ఇవ్వాలన్నారు. దేశంలో నంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. బీపీసీఎల్, విన్‌స్టాప్ సమావేశాల కారణంగా ఉపాధి కల్పనకు బీజం పడనుందన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ఇందుకు గత ప్రభుత్వ విధానాలు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా, ప్రజలపై భారం పడకుండా నూతన ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థతో సహా రాష్ట్రంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్లలన్నింటికి యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తామన్నారు. నిత్యావసర వస్తువలు ధరలను తగ్గించేందుకు ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం నుంచే రైతుబజార్లు నుంచి నిత్యావసర వస్తువులైన బియ్యం, కందిపప్పులు విక్రయిస్తామన్నారు. ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు ఏజెన్సీ లకుఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారరు, సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగ్గా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు తెలిపారు. వారిని నుంచి సమాచారాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడానికిఇ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌ల్లో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును కల్పించామన్నారు. ఉచిత ఇసుక విధానం అమలులోకి తెచ్చామన్నారు. ఇందుకు కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసినట్లు తెలిపారు. కొరత సమస్యను తీర్చడం, ధరలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు. అవినీతికి అవకాశంలేని, ప్రజలకు ఇబ్బందులు కలిగించని పాలసీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో రహదారుల దుస్థితిపై సీఎం చంద్రబాబు మలి సమీక్షను నిర్వహిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను బాగు చేయడం ఒక విధానం, అయితే తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన రోడ్లుపై దృష్టి పెట్టాలన్నారు.



## యుకె పార్లమెంట్‌లో భగవద్గీతపై ప్రమాణం చేసిన భారత్ సంతతి ఎంపి

**లండన్, జులై 11:** ఇటీవల ముగిసిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడి పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత సంగతి హవా కొనసాగింది. మొత్తం 27 మంది చట్టసభకు ఎన్నికయ్యారు. వారిలో ఒకరైన శివాని రాజా ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన విడియో నెట్టింట్లో షేర్ చేశారు. తాను భగవద్గీతపై ప్రమాణం చేసినట్లు వెల్లడించారు. లైసెస్టర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి శివాని విజయం సాధించారు. ఆమె గెలుపుతో లేబర్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. 37 సంవత్సరాలుగా ఆ స్థానం లేబర్ పార్టీకి కంచుకోట. ప్రస్తుత ఎన్నికల్లో భారత సంతతి నేత రాజేశ్ అగర్వాల్‌ను ఓడించి, ఆ కోటను ఈ కన్జర్వేటివ్ నేత బద్దలు కొట్టారు. ఈ క్రమంలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేసిన విడియోను ఆమె ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేశారు. 'లైసెస్టర్ ఈస్ట్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ..పార్లమెంట్‌లో ప్రమాణం చేయడం గౌరవంగా భావిస్తున్నాను. రాజుకు విధేయతగా ఉంటానని గీతపై ప్రమాణం చేయడం గర్వంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. గుజరాత్ మూలాలున్న ఈ 29 యేళ్ల శివాని వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు.



## ముగ్గురు కీలక నేతలతో బెంగాల్ సిఎం మమత భేటీ

**కోల్‌కతా, జులై 11:** దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. నేడు (శుక్రవారం) ఉద్దవ్ ఠాక్రే, శరద్ పవార్‌ను ముంబైలో కలవనున్నట్లు ఆమె చెప్పారు. వీలైతే అఖిలేష్‌యాదవ్‌నుకూడా కలిసే ఛాన్స్ ఉందన్నారు. కాగా, సిఎం మమతాబెనర్జీ గురువారం మాట్లాడుతూ.. 'వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ కుమారుడు వివాహం కోసం నేను ముంబై వెళ్తున్నాను ఇదే సమయంలో శుక్రవారం శివసే నేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపి చీఫ్ శరద్‌పవార్‌తో సమావేశం కాబోతున్నాను.

ఈ సందర్భంగా దేశ రాజకీయాలపై చర్చించబోతున్నాము. లోక్‌సభ ఎన్నికల తర్వాత మొదటిసారిగా మేం భేటీ అవుతున్నాము. రేపటి భేటీకి అఖిలేష్‌యాదవ్ కూడి వచ్చే ఛాన్స్ ఉంది అని చెప్పుకొచ్చారు.

## ప్రతి లక్ష మందిలో 12.4మంది ఆత్మహత్యలు!

**న్యూఢిల్లీ, జులై 11:** భారత్‌లో ఆత్మహత్మలకు పాల్పడుతున్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో అంచనాలప్రకారంచూస్తే ప్రతి లక్షమందిలో 12.4 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2022లో అయితే భారత్ మొత్తం మీద 1.71 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు డేటా చెపుతోంది. ఆరోగ్యనిపుణుల అంచనాలప్రకారంచూస్తే ఎక్కువగా మానసిక ఒత్తిడికి లోనుకావడమేనని, మానసిక అనారోగ్యం ఒక్కొక్కరిలో వారసత్వం కూడా సంక్రమిస్తుందని చెపుతున్నారు.



మాకు వస్తున్న ఎక్కువ కేసుల్లో మానసిక దౌర్భల్యంతోనే ఎక్కువమంది ఆత్మహత్యల పాలవుతున్న కేసులు వస్తున్నట్లు గంగారాం ఆసుపత్రిలో మానసిక వైద్యనిపుణులు రాజీవ్‌మెహతా చెపుతున్నారు. ఆర్థికబాధలు, బంధుత్వాలపరంగా సమస్యలు, ఆరోగ్య సమస్యలు, విధుల్లో ఒత్తిళ్లు వంటివి కూడా కారణం అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ నాలుగు అంశాలే ఎక్కువగా ఆత్మహత్యలకు హేతువుగా ఉన్నాయి.

వీటికితోడు పెరుగుతున్న అసహనం, మానసిక చిత్తచాంచల్యానికి తోడవుతున్నట్లు వైద్య నిపుణులు చెపుతున్నారు. 50 నుంచి 90శాతం ఆత్మహత్యల కేసులన్నీ కూడా మానసిక అనారోగ్యం, ఒత్తిడి కారణంగానే జరుగుతున్నాయి. వీటికితోడు చికాకు అసహనం బైపోలార్ డిజార్డర్ వంటివి కూడా ఒక కారణం అవుతున్నట్లు తేలింది.

భారతావనిలో ఇపుడు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం అనేది అతిపెద్ద సంక్షోభంగా మారుతోంది. ఎక్కువగా యువతలో పెరుగుతున్న మానసిక దౌర్భల్యం ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నట్లు నిపుణులు చెపుతున్నారు. ఆర్థిక కష్టాలు, వైద్యఆరోగ్యపరిస్థితులు, వ్యక్తిగతంగా జరిగే నష్టాలు, ఒంటరి జీవితం, ఏకాకి అవుతున్నామన్న న్యూనతా భావం వంటివికూడా ఆత్మహత్యలకు హేతువుగా మారాయని లివ్‌లౌవ్ లాఫ్ సంస్థ మానసిక వైద్యులు శ్యామ్‌భట్ తెలిపారు. భారత్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలకు ఆందోళన కలిగించే అంశమని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ మానసిక వైద్యనిపుణులు శాంభవి జైమాన్ అన్నారు. మానసిక చాంచల్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఆర్థిక అస్థిరత, భారీ ఎత్తున పేరున్న రుణభారం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు తేలింది. అలాగే వ్యాపారంలో నష్టాలు కూడా మరికొంత తోడవుతున్నాయి. వీటికి అదనంగా అన్నింటికంటే ముఖ్యంగా కుటుంబం బంధాలు, వైవాహిక జీవితంలో ఎదురయ్యే సమస్యలు, వివాహ బంధం తెగిపోవడం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు అధ్యయనంలో తేలింది.

దురదృష్టం కొద్దీ భయం, ఆత్మహత్యలగురించిన చర్చలు కూడా కొందరికి విపరీతమైన ఆలోచనలు వచ్చి ఆత్మహత్యలవైపు పరుగులు పెడుతున్నారు. తరచూ తమకు ఎదురవుతున్న అపకీర్తికూడా ఒకింత ఆత్మహత్యలకు కారణం అవుతోంది. ఈసమస్యలు ఎదుర్కొంటున్న వారిని ఛీదరించుకోకుండా వారికి సరైన ప్రోత్సాహం సహకారం అందించి మానసిక వైద్యులను సంప్రదించేటట్లు చేయాలని, వారికి సకాలంలో చికిత్స అందించడమే వారికి మేలు అని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.



ఢిల్లీలో వరదనీటిలో చిక్కుకున్న బాధితులకు సహాయం అందించిన ఇండియన్ ఆర్మీ

## పిడుగుపాట్లతో వణికిన యుపి

### ఒక్కరోజే 38 మంది మృతి!

**లక్నో, జులై 11:** ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఈశాన్యంలోని అస్సాంతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో పిడుగుపాటు కారణంగా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలన్నీ ఒక్కరోజులోనే సంభవించడం గమనార్హం. వీటి కారణంగా మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. వరదల కారణంగా యుపిలో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వేరువేరు ప్రాంతాల్లో పడిన పిడుగుల కారణంగా 38 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో ఓ మహిళ, చిన్నారులుకూడా ఉండటం విషాదకరం. పిడుగుపాటు వల్ల ప్రతాప్‌గఢ్‌లో అత్యధికంగా 11 మంది మరణించారు. సుల్తాన్‌పుర్‌లో ఏడుగురు, చందౌలీలో ఆరుగురు, మెయిన్‌పురలో అయిదుగురు, ప్రయాగ్‌రాజ్‌లో నలుగురు, మరికొన్ని జిల్లాల్లో ఒక్కో మరణం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. రానున్న అయిదు రోజుల్లో యుపిలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పొరుగు రాష్ట్రాలు సహా కేంద్రపాలిత ప్రాంతాల్లో తీవ్ర వర్షపాతం కొనసాగుతుందని అంచనా వేసింది. కాగా ముంబయి నగరంలో వర్షం భీభత్సం సృష్టిస్తోంది. రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో కొన్ని ప్రాంతాలకు ఐఎండి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రెండు రోజులు తల్లిదండ్రులతో గడపండి

### ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇచ్చిన అసోం ప్రభుత్వం



**దిస్పూర్, జులై 11:** నిత్యం పని ఒత్తిడితో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు అసోం ప్రభుత్వం ఏటా ఏదో ఒక నెలలో రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ఇస్తున్న విషయం తెలిసిందే. ఆ రెండు రోజులు ఒత్తిడిని పక్కన పెట్టి తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు ఈవీలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఈయేడాదికూడా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8 తేదీల్లో ఉద్యోగులు ఈ సెలవులను ఉపయోగించుకోవచ్చని ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం రెండు రోజులు ప్రత్యేక సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8వ తేదీల్లో ఈ సెలవులను ఉద్యోగులు ఉపయోగించుకోవచ్చు అని పేర్కొంది.

అయితే 7వ తేదీ ఛత్ పూజ, 9వ తేదీ రెండో శనివారం కావడంతో ఉద్యోగులకు మొత్తం నాలుగురోజులు కలిసొచ్చిందని పేర్కొంది. ఈ సెలవులు వ్యక్తిగత ప్రయో జనం, వ్యక్తిగత ఆనందం కోసం మాత్రం ఉపయోగించుకోకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేవలం తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించింది. వారిని గౌరవించి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొంది. తల్లిదండ్రులు, అత్తమామలు లేని ఉద్యోగులు ఈ సెలవులకు అర్హులు కాదని తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## మనీష్ సిసోడియా కేసు విచారణనుంచి తప్పుకున్న జస్టిస్ సంజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, జులై 11:** ఢిల్లీ ఆప్ సర్కారులో ఉపముఖ్యమంత్రిగాపనిచేసి మద్యం కుంభకోణం కేసులో జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న మనీష్ సిసోడియా బెయిల్‌పిటిషన్ విచారించాల్సిన బెంచ్‌నుంచి న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ కుమార్ తప్పుకున్నారు. ముగ్గురుసభ్యులున్న బెంచ్‌పై మరో న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ సమాచారాన్ని సిసోడియా న్యాయవాది అభిషేక్‌మనుసింఘ్వికి తెలియజేసారు. వ్యక్తిగత కారణాల రీత్యా సంజీవ్‌కుమార్ ఈ కేసును విచారించలేరని జస్టిస్ ఖన్నా వెల్లడించారు. తదనంతరం ఈకేసు విచారణను ఈనెల 15వ తేదీకి మరో బెంచ్‌కు దాఖలుచేసేందుకు వాయిదావేసారు. ఈ కేసు విచారణకు చీఫ్‌జస్టిస్ మరో బెంచ్‌కు రిఫర్‌చేయాల్సి ఉంటుంది. మాస్టర్ రోస్టర్ చీఫ్‌జస్టిస్ కావడంతో మరో బెంచ్‌కు ఈ కేసు బదలీ అవుతుందని చెప్పారు. ఆప్ నేత మనీష్ సిసోడియా కౌన్సెల్ చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌కు బెయిల్ పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలనికోరారు. సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ తిరస్కరించడంపై సవాల్‌చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లను దాఖలుచేసుకోవచ్చని అనుమతించడంతోనే మనీష్ ఇపుడు ఆపిటిషన్లను అత్యవసర విచారణచేయాలని కోరుతున్నారు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఈ డిప్యూటి సిఎం బెయిల్‌పిటిషన్‌ను విచారణచేసింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మనీలాండరింగ్ కేసు, లిక్కర్ కుంభకోణంలో తుది ఛార్జిషీటును ఈనెల 3వ తేదీ దాఖలు చేస్తామని చెప్పారు.

## హర్యానాలో ఐఎన్‌ఎల్డీ, బిఎస్పీలు చెట్టపట్టాల్!

### 53 స్థానాల్లో ఐఎన్‌ఎల్డీ, 37 స్థానాల్లో బిఎస్పీ పోటీకి అంగీకారం



**చండీఘర్, జులై 11:** హర్యానాలో ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్డీ), మామావతి నేతృత్వంలోని బహుజన్‌సమాజ్ పార్టీలు తాజాగా ఎన్నికలకు ముందస్తు పొత్తులు ఏర్పరుచుకున్నాయి. ఇద్దరు సమిష్టిగా కలిసి అక్టోబరులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించారు. ఐఎన్‌ఎల్డీ సెక్రటరీ జనరల్ అభయ్‌చౌతాలా, బిఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ఆకాశ్ ఆనంద్‌లు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ ఇతర భావసారూప్యత కలిగిన పార్టీలను సైతం తమతో కలుపుకుని వెళతామని చెప్పారు. తమ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి అభయ్‌చౌతాలా కొనసాగేందుకు నిర్ణయించారు. మాజీ డిప్యూటీ ప్రధాన మంత్రి చౌదరి దేవీలాల్ మనుమడే అభయ్‌చౌతాలా. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 90స్థానాలకుగాను 53 స్థానల్లో పోటీచేస్తుంది.

బిఎస్పీ 37 స్థానాల్లో పోటీచే స్తుంది. కాంట్రాక్టు పద్ధతి ఉద్యోగాల స్థానంలో శాశ్వతప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తామని, విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు ప్రతి కుటుంబం లోను సౌర విద్యుత్ ఏర్పాటుచేస్తామని, దీనివల్ల 500లోపే విద్యుత్ బిల్లు వస్తుందని తేలింది. ఉచిత మంచి నీరు, వృద్ధాప్యపింఛన్లు నెలకు 7500 రూపాయలున నిరుద్యోగ యువతకు 21 వేల రూపాయల భృతి కల్పించాలని తమ మేనిఫెస్టోను రూపొందిస్తామని ఉభయులు చెప్పారు. ఇక ఎస్సీకులాలకు సంబంధించి వందగజాల స్థలం ప్రతి కుటుంబానికి ఇస్తామన్నారు.

పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ, పదో తరగతి వరకూ ఉచిత విద్య వంటివి కల్పించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఐఎన్ ఎల్డీలో వెల్లువెత్తిన అంతర్గత అసమ్మతితో ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చౌతాల మనుమడు దుష్యంత్ చౌతాలా పార్టీని చీల్చి 2018లో జన్‌నాయక్ జనతాపార్టీని ఏర్పాటు చేసారు. 2019లో బిజెపికి మద్దతిచ్చి ప్రభుత్వం ఏర్పాటులో సహకరించింది. ఆ తర్వాత ఈ ఏడాది మార్చినెలలోనే తన మద్దతును ఉపసంహా రించుకున్నది.

## ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించండి

### డి.చంద్రం, ఫైనాన్స్ డైరెక్టర్, ఏపీఈపీడీసీఎల్

విశాఖపట్నం, జూలై, 11,, ప్రభాతవార్త

ఇటీవల సరికొత్త ఫీచర్లతో ప్రారంభించిన 'ఈస్టర్న్ పవర్' మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించవచ్చని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఫైనాన్స్ డైరెక్టర్ డి.చంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ను వినియోగిస్తున్న వినియోగదారుల సంఖ్య లక్ష నుంచి 5.07 లక్షలకు పెరిగిందని కేవలం వారం రోజుల్లోనే 4 లక్షలకు పైగా వినియోగదారులు మొబైల్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసుకున్నారని తెలిపారు. రోజువారీ లావాదేవీల సరాసరి సంఖ్య 5,000 నుంచి అత్యధికంగా 70,000 వరకు పెరిగాయన్నారు. అదేవిధంగా మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు గత నెల మొదటి 10 రోజుల్లో రూ.3 కోట్లు వసూలు కాగా ఈ నెల 10 తేదీ వరకు యాప్ ద్వారా రూ.50 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం నేరుగా థర్డ్ పార్టీ యాప్ లను ఉపయోగించలేనప్పటికీ, 'ఈస్టర్న్ పవర్' మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పే టిఎం మరియు ఇతర యాప్స్ తో పాటు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్, వాలెట్స్, క్యాష్ కార్డ్స్ ద్వారా వినియోగదారులు పెద్దఎత్తున చెల్లిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా యాప్ ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను ఫిర్యాదు చేయడం, బిల్లు వివరాలు, బిల్లు లెక్కింపు వంటి మరెన్నో ఫీచర్లను అందిస్తున్నామని తెలిపారు. QR కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా, https://play.google.com/store/apps/details?idRcom.apepdcl.easternpower&hlRen లింకు ద్వారా ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి సురక్షితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేసుకొని తమ మొబైల్స్ ద్వారా విద్యుత్ బిల్లులను సురక్షితంగా, సులభతరంగా చెల్లించవచ్చని వినియోగదారులకు డైరెక్టర్ డి.చంద్రం విజ్ఞప్తి చేసారు.

## సూపర్ సక్సెస్ ..చంద్రబాబు దార్లపూడి పర్యటన... పరుగులు పెట్టిన జనం

నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలం దార్లపూడి పోలవరం కాలువ వద్ద నిలిచిపోయిన పనులు పరిశీలించేందుకు ఇక్కడకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సూపర్ సక్సెస్ అయింది. హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలవరం కాలువ కెనాల్ వద్దకు ప్రత్యేక బస్సులు బయలుదేరగా అడుగడుగున ప్రజలు నిరాశనాలు పలుకుతూ తన బస్సు వెంట పరుగులు పెట్టారు. వారు చూపించిన ఆనందానికి ముగ్ధుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు బస్సును నెమ్మదిగా పొమ్మని చెప్పారు ఆ విధంగా ప్రతి ఒక్కరికి అభివాదం చేశారు. ఆయన ఎక్కిన బస్సులో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఉన్నారు.

## వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ హబ్‌గా విశాఖ మెడ్‌టెక్ జోన్

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

గ్లోబల్ హబ్‌గా విశాఖపట్నం మెడిటెక్ జోన్ తయారవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీని వైద్య రంగంలో మొదటి స్థానంలో నిలపాలన్న ఉద్ధేశంతోనే తమ హయాంలో మెడెటెక్ జోన్ ఏర్పాటు శ్రీకారం చుట్టామన్నారు. మెడ్ జోన్ ప్రతినిధులు సిబ్బందితో గురువారం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈసందర్భంగా మెడ్ టెక్ జోన్ లో మరో రెండు కంపెనీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో వైద్య పరికాల కోసం మెడిటెక జోన్ ఏర్పాటు చేయాలన్నా ఆలోచన వచ్చినప్పుడు ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు కానీ ఇప్పుడు మెడిటెక్ జోన్క్ష సాధిస్తోన్న విజయాలను చూస్తే చాలా ఆనందంగా ఉంది 2019లో ప్రభుత్వం మారడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో పెట్టబడులు పెట్టేందుకు కూడా చాలా మంది అసక్తి చూపలేదు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో సంస్థ ప్రతినిధులు ముందుకు నడిపించారు. యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అబినందిస్తున్నాం 1999లో రెండుసారి ముఖ్యమంత్రి అయ్యాక బయోటెక్నాలజీకి శ్రీకారం చుట్టాను బయో టెక్నాలజీ పార్క్ కి 2వేలు ఎకరాలు కేటాయించాను ఇప్పుడు అక్కడ 700విభాగాల్లో 30వేలు మంది పనిచేస్తున్నారు.కాపాడుకోగలిగాం అక్కడ తయారైన వాక్సిన్ మన ప్రధాన మంత్రి మోదీ ఇతర దేశాలకు అందించారు. 3వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక విశాఖలో శర్మ నాయకత్వంలో మెడ్ టెక జోన్ ఏర్పాటు కు ముందుకొచ్చాం కొవిడ్ సమయంలో ఇక్కడి నుంచి వెంటిలేటర్లు ఆక్సీజన్ కాని స్ట్రేటర్లు, మొబైల్ కంటెయినర్ యూనిట్ ఐ ల్యాబ్ ఆర్టీపీసీ ఆర్ తయారయ్యాయి. రోజుకు వంద వెంటిలేటర్లు ఇక్కడ తయారవుతున్నాయి. ఇతర మెడికల్ సామాగ్రిని అందించి కోట్లాది మంది ప్రజలు ప్రాణాలు కాపాడారు. ఈ ఫలితాలను చూసి నేను చాల సంతోషించాను.ఏపీలో గత ప్రభుత్వం కొనుగోలు చేయలేదు రానున్న రోజుల్లో భోగాపురం విమానాశ్రయం కూడా అందుబాటులోకి వస్తుంది. విశాఖ నా మనుసుకు ఎంతో దగ్గరైన నగరం ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారు మంచి స్వభావం కలవారు 2014లో హుద్ హుద్ తుఫాన్ సంబంవించినప్పుడు సుమారు 10రోజులు ఇక్కడే ఉండి నగరాన్ని మళ్లీ యాధాస్థితికి తీసుకొచ్చిన తర్వాతే ఇక్కడి నుంచి వెళ్లాను ఆ కృతజ్ఞతగానే 2019ఎన్నికల్లో విశాఖ పరిధిలో 4స్థానాల్లోనూమా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించారు. స్థానిక ఎంపీ 5లక్షలుకు పైగా మెజారిటీ వచ్చింది గాజువాకలో 95వేలు , భీమిలిలో 94వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేలను గెలిపించారు. గెలిచిన ప్రతి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక పోలవరం అమరావతి సందర్శించిన తర్వాత మొదటి సారి విశాఖ వచ్చాను మెడిటెక్ జోన్‌కు అన్నివిధాలా సాయం అందించడానికిమా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

## చంద్రబాబు కామెంట్స్..

- ఎక్కువ ఓట్లు వచ్చిన ప్రాంతం అనకాపల్లి జిల్లా.
- అరాచకాలు, తప్పులు చేసిన వ్యక్తి ని ప్రజలు ఎలా శిక్షించాలో అలా శిక్షించారు.
- రాజకీయాల్లో ప్రజా వ్యతిరేక ఉండకూడవు. ఆ విధంగా మన పార్టీ నాయకులు ఉండాలి.
- ప్రజలు గెలవాలి మొన్న ఎన్నికల్లో ప్రజలు గెలిచారు.
- పోలవరం ఎడమ కాలువ మెయిన్ కెనాల్ కోసం. వచ్చాను.
- ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పూర్తి చేస్తే అనకాపల్లి జిల్లా కు
- 2 లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు వస్తుంది.
- 214 కిలోమీటర్లు సాగునీరు రావాలి .
- నేను ఉన్నపుడు 70 శాతం పూర్తి చేశాను.వై.సి.పి 2 శాతం చేసింది.
- గత ప్రభుత్వం పోలవరం కాపర్ డ్యామేజి చేశారు.
- పోలవరం పూర్తి అయితే ప్రజలకు కరువు సమస్య ఉండదు.
- గోదావరి నీరు అనకాపల్లి కి రావాలి.
- 2500 ల క్యూ షెక్కుల నీళ్లు వస్తే లక్ష ఎకరాలకు అనకాపల్లి కి నీరు వస్తుంది
- ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకుంటాను.
- యాక్షన్ ప్లాన్ ప్రకారం పోలవరం 214 కిలోమీటర్లు పూర్తి చేయాల్సివుంది.
- 23 టి.ఎం.సి నీళ్లువస్తాయి.
- ఇచ్చన మాట ప్రకారం ఇంటింటికి కుళాయిలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాను.
- నా హయాంలో పోలవరం పూర్తి చేసై నా జన్మ సార్థకత అవుతుంది.
- అనకాపల్లి జిల్లా లోమూడు సుగర్ ఫ్యాక్టరీల ను తెరిపించే విధంగా కృషి చేస్తాను.
- రైతులకు న్యాయం చేయడం ఎన్. డి.ఏ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.
- మన రాష్టం దివాలా తీసింది.రానున్న రోజుల్లో సంపద సృష్టిస్తాను.
- మా ప్రభుత్వం కు 95 వేల మెజార్టీ ఇచ్చి చరిత్ర సృష్టించిన ప్రజల రుణం మర్చిపోలేను.
- విశాఖ స్టీల్ ప్లాంట్ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం సాధించిన పరిశ్రమ.
- అబద్దాలు చెబుతున్న పార్టీ వై.సి.పి నేను ప్రవేటికరణ చేయమన్నానని చెబుతున్నారు.
- వై.సి.పి నాయకులు కరుడుగట్టిన ఉగ్రవాదులు ,విశాఖ ను నాశనం చేసారు.
- 7000 రూపాయలు పింఛను ఒకేసారి ఇచ్చిన ఘనత తెదేపా కే దక్కుతుంది.
- మెగా డి.ఎస్.సి మొదటి సంతకం చేసాను.క్యాబినెట్ లో ఆమోదించడానికి సిద్ధం చేసాను.
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన పార్టీ ఎన్. డి.ఏ పార్టీ.
- ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్ లు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాము.
- ఉచిత ఇసుక ఇస్తానని మాట ఇచ్చాను మాట నిలబెట్టుకున్నాను.
- ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.
- సచివాలయ సిబ్బందితో ఒకేరోజు పింఛను లు ఇచ్చాను.
- జీతాలు కూడా ఇచ్చాము.
- రోడ్లు పూర్తిగా గుంతలమయంగా తయారైంది.
- ప్రజలకు ప్రస్తుతంస్వాతంత్ర్యం వచ్జినట్లు ఉంది.
- సౌత్ కొరియా లో కిమ్ ఉన్నాడు అలాంటి జిమ్ ఇక్కడ ఉన్నాడు.
- అప్పుడు జగన్ రోడ్ల మీదకు వస్తే చెట్లు కొట్టేవాడు. షాప్‌లుమూసివేసేవారు.
- మన ప్రభుత్వం లోకార్పెట్ కల్చర్ మారాలి.రానున్న సమావేశాల్లో కార్పెట్ ఉండదు.
- ఆడంబరాలు కాదు మనకు కావాల్సింది.
- ప్రతీ పైసా పొదుపు చేస్తాము.ప్రజల కోసం ఖర్చు చేస్తాను.

## ఆధార్‌సర్వే అధికారులకు వివరాలను ఇచ్చి సహకరించండి

### : ఎంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త

మండలంలో ఆధార్ సర్వే ఇంటింటా జరుగుతోంది. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ఆధార్ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. సర్వే కోసం వచ్చే సచివాలయ ఉద్యోగులకు ఆధార్ వివరాలను అందించి సహకరించాలని మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. మన జీవనం విదానంలో చాలా వరకూ ఆధార్‌తో ముడిపడి ఉందని ఎంపిడిఓ అన్నారు. 10సం.పూర్తయిన ఆధార్‌కార్డుదారులు అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. చిన్నారులకు కూడా ఆధార్ చేయించు కోవాలన్నారు. ఆధార్ లేని వారు ఉండకూడదని జిల్లాకలెక్టర్ ఉత్వర్డులు ప్రకారం మన సచివాలయాల్లో ఉద్యోగులకు వివరాలను అందించాలని ఎంపిడిఓ అన్నారు.

## బాలారంలో టిడిపిఫ్లెక్సీ ధ్వంసం!



కొయ్యూరు, జూలై11. ప్రభాతవార్త

మండలంలోని బాలారం గ్రామపంచాయితీ భవనం ఆవరణలో టిడిపివర్గీయులకు చెందిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎన్‌డిఎ కూటమిప్రభుత్వం అమలుచేయనున్న సూపర్‌సిక్స్ పథకాలను తెలియజేసే ఈ ఫ్లెక్సీలో మాజీసర్పంచ్ దివంగత అప్పనశ్రీరాములు ఫోటోతోపాటు, ప్రస్తుత మండల టిడిపికార్యదర్శి బంటులక్ష్మణ్ ఫోటోలు ఉన్నాయి. ఏ రాజకీయపార్టీని ఉద్ధేశించి ఎటువంటి విమర్శలు లేకుండా ఏర్పాటుచేసుకున్న ఫ్లెక్సీని ధ్వంసంచేయడంపై విచారణ జరపాలని కోరుతూ టిడిపి మండలకార్యదర్శి బంటులక్ష్మణ్ గురువారం కొయ్యూరు పోలీసులను ఆశ్రయించారు.

## విశాఖలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాఖపట్నం,జూలై 11 ప్రభాతవార్త

ఒక్క రోజు పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం విశాఖపట్నం వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం పలికారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు పరిశీలిలన అనంతరం ఆయన హెలికాప్టర్ లో నేరుగా ఏపీమెడ్ టెక్ జోన్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలికాప్యాడ్ వద్దకు 3.52 గంటలకు చేరుకున్నారు. ఈ క్రమంలో స్థానిక నేతలు అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ ,పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ ,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు. ఎమ్మెల్సీ రామారావు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ,పోలీస్ కమిషనర్ ఎస్.బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, టీడీపీ నేతలు గండిబాబ్జి ,సీతంరాజు సుధాకర్, కిడారి శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం మెడ్‌టెక్ జోన్ పరిధిలోని కలాం కన్వెన్షన్ సెంటర్‌కి కాన్వాయ్ ద్వారా చేరుకున్నారు.

## భవన నిర్మాణ కార్మిక రంగానికి అండగా ఉచిత ఇసుక జీవో

### -సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం

మధురవాడ, జూలై 11, ప్రభాతవార్త




7వ వార్డు కృష్ణానగర్ లో భవన నిర్మాణ కార్మిక రంగానికి అండగా నిలిచి ఉచిత ఇసుక జీవోతెచ్చినందుకు ఏపీ సీఎం నారా చంద్రబాబు కు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికులతో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడంజరిగింది. ఉచిత ఇసుక భవననిర్మాణ కార్మిక రంగానికి ఏర్పాటు చేసినందుకు కార్మికులందరూ కూడా పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో కార్మికుల ముఠామేస్త్రి అప్పన్న భీమిలి నియోజకవర్గం ఐటిడిపి ప్రధాన కార్యదర్శి జేపి రాజు, టీడిపి నాయకులు కాశీ, మురళి అచ్చుతరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నృత్యోత్సవాలు ప్రారంభం

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త



స్థానిక మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నాట్యరవళి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో 35వ జాతీయస్థాయి నృత్యోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను ప్రముఖ నాట్యాచార్యులు నటరాజ పరమేశ్వరన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, సంస్థ వ్యవస్థాపకులు ఉమ్మడి మహేస్‌బాబు. పి.రాజేంద్రప్రసాద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన నటరాజ నవుశ్వరన్ సభనుద్దేశించి మాట్లాడుతూ మన భారతదేశ సాంప్రదాయ కళలలో భాగమైన నృత్యకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు నాట్యకళలు నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎల ఎంఆర్‌ప్రసాద్, బాబులు మాస్టారు, రమణారావు,వివిధ ప్రాంతాల నుండి కళాకారులు వాళ్ళ తల్లిదండ్రుల కళాభిమానులు పాల్గొన్నారు.

## విజయనగరం -రాయగడ సెక్షన్ లైను డీఆర్‌ఎం తనిఖీ

విశాఖపట్నం,జూలై 11 ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలు, భద్రత మెరుగుదలల కోసం వాల్తేరు డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ విజయనగరం- రాయగడ సెక్షన్ ను తనిఖీచేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ తోపాటు ఏడీఆర్‌ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, సీనియర్ అధికారులతో కలిసి తనిఖీలో పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మూడో లైన్ పనుల పురోగతి ,స్టేషన్ల పునరాభివృద్ధి కార్యక్రమాలు, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలలపై ఈ తనిఖీ దృష్టి సారించింది. రాయగడ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, పార్కింగ్ సదుపాయాలు, స్టేషన్ భవనాల మెరుగుదలలు, రైల్వే కాలనీ అభివృద్ధి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. డీఆర్‌ఎం విజయనగరం నుండి రాయగడ వరకు విండో ట్రైలింగ్ తనిఖీని కూడా నిర్వహించారు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ సౌకర్యాల పురోగతిని అంచనా వేశారు.

## వేడుకగా స్కంద పంచమి పూజలు



జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయంలో ఆలయ ఇఓ జివి రమాబాయి సారథ్యంలో సుబ్రమణ్యస్వామి వారికి అత్యంత ప్రీతికరమైన స్కంద పంచమి సందర్భంగా ఆలయ అర్చకులు బులుసు సాయికృష్ణ స్వామి శైవ ఆగమ సాంప్రదాయంలో వేదమంత్రాలతో సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృత అభిషేము ఘనంగా నిర్వహించి తదుపరి పూలమాలలతో అలంకరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అంద చేసారు. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఆలయ సిబ్బంది కెపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌ఫుడ్‌లను మీ డైట్‌లో చేర్చడం : డాక్టర్ రోహిణి పాటిల్

ఆరిలోవ, జూలై 11, ప్రభాతవార్త

ఫ్లూ సీజన్‌ను అధిగమించడానికి అత్యున్నతమైన 8 రోగనిరోధిక శక్తిని పెంచే ఆహారాలు వర్షాకాలం తనతో పాటు సాధారణ జలులు, జీర్ణ సమస్యలు, బలహీనమైన రోగనిరోధక శక్తివంటి అనేక ఆరోగ్య సవాళ్లను తీసుకువస్తుంది. ఈ కాలానుగుణ మార్పు సమయంలో బాదం, పసుపు, అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్‌ఫుడ్‌లను మీ డైట్‌లో చేర్చడం మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుందని, మిమ్మల్ని ఆరోగ్యంగా అది ఉంచుతుందని డాక్టర్ రోహిణి పాటిల్ మరియు పోషకాహార నిపుణులు సూచించారు. సాధారణ అనారోగ్యాలను నివారించడంలో మరియు మొత్తం శ్రేయస్సు కోసం అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో మాన్సూన్ సూపర్‌ఫుడ్‌లను ప్యాక్ చేయాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు. బాదం, పసుపు, అల్లం, వెల్లుల్లి, గ్రీన్ టీ, సిట్రస్ పండ్లు, బొప్పాయి, చిలకడదుంపలు వర్షాకాల ఆహారాలకు ప్రయోజనకరమైన ఎంపికగా మారుతాయని, రుతుపవన కాలంలో మీ ఆహారంలో ఈ సూపన్‌ఫుడ్‌లను చేర్చుకోవాలని డాక్టర్ రోహిణి సిఫార్సు చేస్తున్నారు. కాలానుగుణ ఆరోగ్య సమస్యల నుండి రక్షించడానికి మరియు మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి ఈ డైట్ సహాయపడుతుందని తెలిపారు.

## గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6ను విడుదల చేసిన శాంసంగ్

ఆరిలోవ, జూలై 11, ప్రభాతవార్త

ప్యారిస్‌లో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ బడ్స్3, గెలాక్సీ బడ్స్3 ప్రోతో పాటు తమ సరికొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్6ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. కొత్త గెలాక్సీ జెడ్ సిరీస్ పరిచయంతో, శాంసంగ్ తమ అత్యంత వైవిధ్యమైన, అనువైన ఫారమ్ ఫ్యాక్టర్‌ని ఉపయోగించడం ద్వారా వినూత్నమైన మొబైల్ అనుభవాలను అందించటం ద్వారా గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని తెరుస్తోంది. గెలాక్సీ ఏఐ కమ్యూనికేషన్, ఉత్పాదకత, సృజనాత్మకత యొక్క కొత్త శకాన్ని వేగవంతం చేయడానికి శక్తివంతమైన, తెలివైన, మన్నికైన ఫోల్డబుల్ అనుభవాన్ని ఉపయోగిస్తుంది. శాంసంగ్ యొక్క సుదీర్ఘమైన ఆవిష్కరణ చరిత్ర, మొబైల్ స్పేస్‌లో అగ్రగామిగా ఉండటానికి మాకు వీలు కల్పించింది. మడతపెట్టగల ఫారమ్ ఫ్యాక్టర్‌ను సృష్టించి, మొబైల్ ఏఐ యుగానికి నాంది పలికింది. ఇప్పుడు ఈ రెండు పరిపూరకమైన సాంకేతికతలను ఒక చోట చేర్చి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం కొత్త అవకాశాలను తెరువడానికి మేము సంతోషిస్తున్నామని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌లో మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ రోహ్ అన్నారు. మా ఫోల్డబుల్స్ ప్రతి వినియోగదారు యొక్క ప్రత్యేక అవసరాలను తీరుస్తాయని, గెలాక్సీ ఏఐ యొక్క శక్తితో మెరుగుపరచబడ్డాయి. శాంసంగ్ మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందిస్తోందని జోడించారు.

## జిల్లా వైద్య ఆరోగ్య ప్రపంచ జనాభా దినోత్సవం

### ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు



మధురవాడ, జూలై 11, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు ప్రపంచ జనాబా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య శాఖాధికారి కార్యాల యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ సత్యం జంక్షన్ మీదుగా మరలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వరకు జరిగింది తదుపరి జిల్లా వైద్య శాఖాధికారి కార్యాలయంలో సమావేశ మందిరం నందు ప్రపంచ జనాబా దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ప్రోగ్రాంఅధికారులు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసమావేశాన్ని హాజరై విజయంతం చేసిన అధికారులందరికీ బి నాగేశ్వరరావు డెమో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ సభ ముగించారు. ఈర్యాలీలో సమావేశంలో ప్రోగ్రాం అధికారులందరు బి నాగేశ్వరరావు డెమా జగదీష్‌ప్రసాద్, డిఎస్ఓ ధరేంద్ర హిఈఈఓ శ్రీవిష్ణు,సిఓ ఎస్ బేగం హెచ్‌ఈ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు శశిభూషన్ డిపిఓ ఎన్‌హెచ్‌ఎం మలేరియా సిబ్బంది టిబి సిబ్బంది వైద్య ఆరోగ్య కార్యాలయం సిబ్బంది ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు నాగభూషణం ఎంపిహెచ్‌ఈఓ పాల్గొన్నారు.

## విశాఖలో గుంటూరు కారం ఫేమ్ మీనాక్షి చౌదరి సందడి

### గాజువాకలో 86వ హ్యాపీ మొబైల్ స్టోర్ ప్రారంభం



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖలో గుంటూరు కారం హీరోయిన్ మీనాక్షి చైదరి సందడి చేశారు. గాజువాకలో హ్యాపీ మొబైల్ 86వ స్టోర్‌ను గురువారం ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రారభించారు. హ్యాపీ స్టోర్ అధినేత చరణ్ నటి మీనాక్షి చేతుల మీదు గా మొబైల్ స్టోర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రజలను హ్యాపీ చేయడానికి హ్యాపీ మొబైల్ స్టోర్ పెట్టడం జరిగిందిన స్టోర్ అధినేత చరణ్ తెలిపారు. మొబైల్ స్టోర్‌లో ప్రారంభోత్సవం సందర్భంగా నాలుగు రోజులుపాటు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నాట్లు తెలిపారు. బజాజ్ ఈఎంఐ పై నాలుగు వేల రూపాయల క్యాష్‌బ్యాక్, 13వేల రూపాయలకి రెడ్మీ 13జి మొబైల్ ఫోన్ ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. 2వేల రూపాయలుకు జోడి కాలింగ్ వాచ్ అందిస్తు న్నామని నగర ప్రజలతో పాటు గాజువాక వాసులకు ఈ ఆఫర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ స్టోర్‌లో అతితక్కువ ధరలకే మొబైల్ ఫోన్లు అమ్మకం చేయడం జరుగు తుందన్నారు. ఈసందర్భంగా మొబైల్ అధినేత చరణ్‌కి ప్రత్యేక అభినందనులు తెలిపారు. సెప్టెంబర్ లో తాను నటించిన రెండు సినిమాలు రీలీజ్ అవుతున్నాయని తెలిపారు. సాంక్రాంతికి మరో సినిమా కూడా రిలీజ్ అవుతుందని మీనాక్షి తెలిపారు.

## జనాభా నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యం



ఆనందపురం, జూలై 11 ప్రభాతవార్త

పెరుగుతున్న జనాభా ను నియంత్రించ గలిగితేనే సమాజాభివృద్ధి సాధ్యమవు తుందని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి గంగునాయుడు మాట్లాడుతూ జనాభా పెరుగుదలను నియంత్రిచ పోతే అర్ధిక వ్యవస్ధ కుంటు పడుతుందన్నారు. పెరుగు తున్న జనాబాకు అనుగుణంగా వనరులను సమకూర్చుకోవడం భారంగా మారి పేదరికం పెరిగే అవకాశం ఉందన్నారు. వివాహం అయిన తరువాత ఏడాది వరకు కుటుంబ నియం త్రణ పద్ధ తులు పాటించాలని బిడ్డ తర్వాతమరో బిడ్డ కోసం మూడేళ్లు కాన్పు విరామం తీసుకోవాలని సూచించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తు న్నామని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈవిషయంలో వైద్య సిబ్బంది ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కలిగించాలని చెప్పారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించిన ప్రజలలో చైతన్యపరిచారు .వైధ్యాధికారిని షహనాజ్ సాదియా సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి పర్యవేక్షకులు కృష్ణమోహన్ పార్వతమ్మఫార్మసీ అధికారి విజయకుమార్, ఈశ్వర్ తారకేశ్ పాల్గొన్నారు.

## నిర్వీర్యమైన విద్యారంగానికి పూర్వవైభవం

ఆనందపురం, జూలై 11, ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిపోయిన విద్యా రంగానికి పూర్వవైభవం తేవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన యుడు గంటీ రవితేజ చెప్పారు. ఆయన గురు వారం మండలంలోని గొట్టిపల్లిలో పర్యటించారు ముందుగా పంచాయితీ కార్యాలయంలో సీఎం నారా చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫోటోలను ఆవిష్కరించి వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు స్టూడెంట్ కిడ్స్ ను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ లు కోరాడ నాయుడు బాబు, కోరాడ వెంకట నరసింహనాయుడు ఘట్టమనేని బోసుబాబు టీడిపి మండల చూత్ అధ్యక్షుడు యర్రా బంగారు నాయుడు, జనసేన నాయకులు తాడివాడ శివరామకృష్ణ సుంకర శివ, హెచ్‌ఎం అప్పారావు నాయకులు పాల్గొన్నారు.

## అవంతి తగరపువలస, నర్సీపట్నం కళాశాలలకు స్వయంప్రతిపత్తి గుర్తింపు




భీమునిపట్నం జూలై, 11, ప్రభాతవార్త

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, తగరపువలస అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నర్సీపట్నం, మాకవరపాలెం కళాశాలలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC ) వారు 11 జూలై 2024 న పది సంవత్సరాలకు స్వయంప్రతిపత్తి కళాశాలలుగా గుర్తింపును ఇచ్చారు. గ్రామీణ ప్రాంతములోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఏకైక లక్ష్యంతో అవంతి విద్యా సంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాలలను స్థాపించారు. మాజీ మంత్రి వర్యులు అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యను గ్రామీణ ప్రాంతములో వున్న పేద విద్యార్థులకు ఉపయోగపడాలని 1999 సంవత్సరముల నుండి విద్యా సంస్థలను స్థాపించినారు. ఈ కళాశాలలు జాతీయ స్థాయిలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ( NAAC ) నుండి A+ గుర్తింపు పొందాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందించడములోను అలాగే అత్యంత ప్రజాదరణ పొందిన ఇండియాటుడే మ్యాగజైన్స్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించిన సర్వేలో "ఉత్తమ కళాశాలలు" గా గుర్తించబడ్డాయి. వైస్ ఛైర్మన్ శివ నందీశ్ ఈ సందర్భముగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. సి. మోహన్ రావు ని, డా. మురళి కృష్ణ ని, డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్ ని, టీచింగ్ స్టాఫ్ ను , నాన్ టీచింగ్ స్టాఫ్ ను అవంతి శ్రీనివాసరావు అభినందించారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



కసింకోట జూలై, 11, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకో తలోని డి పి. ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అర్‌వి. అప్పారావు వివరించారు.కార్యక్రమంలో ఎన్. జె. వి. ప్రసాద్, ఆచంట. రవి, బి. అప్పారావు, ఆనంద్, శ్రీమతి వరలక్ష్మి, సుధారాణి,సునీత, శర్మ పాలుగోన్నారు. అలాగే కసింకోర్టులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎస్ తిరుపతి రావు తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యు రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రపంచ జన్మదినోత్సవం నిర్వహించారు

## యూకలిప్టస్ కలప వలన రూ.80 కోట్లు ఆదాయం : ఏపి పారెస్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రీజినల్ మేనేజర్ సచిన్‌గుప్త

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త



ఈఏడాది రాజమహేంద్రవరం రీజియన్ ఎపి పారెస్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ పరిధిలో యూకలిప్టస్ కలప వలన రూ.80 కోట్లు ఆదాయం వచ్చిందని రీజినల్ మేనేజర్ సచిన్‌గుప్త అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం సింగంపల్లి, చినరెల్లంగిపాడు గ్రామ సమీపంలో జరిగే యూకలిప్టస్ ప్లాంటేషన్ పనులు పరిశీలనకు వచ్చారు. ప్లాంటేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని డిపియం కృష్ణ వేణి, సురేష్, ఎస్తేరురాణి లను ఆదేశించారు. ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ యూకలిప్టస్ వలన రూ.80 కోట్లు, జీడిమామిడి, వెదురు రూ.7 కోట్లు ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో ప్రస్తుతం 140 హెక్టార్లలో యూకలిప్టస్ ప్లాంటేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. రాజవొమ్మంగి మండలంలో 70 హెక్టార్లు, మారేడుమిల్లి మండలం బందపల్లిలో 15 హెక్టార్లు, పిడతమామిడి, సూదికొండ పరిధిలో 55 హెక్టార్లులో ప్లాంటేషన్ జరుగుతున్నట్లు వివరించారు. ఒక హెక్టారుకి 2,222 యూకలిప్టస్ మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. యూకలిప్టస్ వనాల వేలంలో టెండరు పొంది ఇంకా ఉండిపోయిన వనాలు తొలగించి తరలించడానికి కాంట్రాక్టరు కాలపరిమితిని మరో రెండు నెలలు అనుమతిని ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో డిపియంలు కృష్ణవేణి, సురేష్‌కుమార్, డి.ఎస్తేరురాణి పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి



ఆనందపురం, జూలై 11, ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకై సమాజంలో గల అందరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు ఎంపీటీసీ సభ్యురాలు మరుపిల్ల పద్మజ చెప్పారు. మండలంలోని పెద్ది పాలెంలో గురువారం బేటీ బచావ్ బేటీ పడావ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చాలా మంది బాలికల ను విద్యకు దూరం చేస్తున్నారని చెప్పారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన బాలికల బంగారు భవిష్యత్తుని కొల్పోయి అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిని అధికా రులు చిత్త శుద్ధితో అమల పరచాలని కోరారు. బాలికల భవిష్యత్తే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలని కార్యకర్తలు అక్కడ సంసిద్ధమైన అరని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో భీమిలి ప్రభుత్వాసుపత్రి వైద్యులు రవీంద్ర నాయక్ ముదిలి చిన్నయ్య పాత్రుడు ఆకుల అభినవ్ అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో సాగుభూమి సురక్షితం



ఆనందపురం, జూలై 11, ప్రభాతవార్త

భూసార పరీక్షలు చేసే సాగు భూములు సారం కోల్పోకుండా సురక్షితంగా ఉంటాయని జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏడీసీహెచ్ సుబ్రహ్మణ్యం చెప్పారు. మండలంలోని వెల్లంకి పంచాయితీ పేటలో గురువారం ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి భూసార పరీక్ష శిక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సాగు భూములకు మట్టి పరీక్షలు చేయించడం వలన మట్టిలో గల లోపాలు బయట పడతాయన్నారు.దీంతో భూమికి అవసరమైన ఎరువులు మాత్రమే వాడుకోవచ్చు అని దీని వలన ఖర్చు కూడా మిగులుతుందన్నారు. నాణ్యమైన పంట దిగుబడులు సాధించాలంటే పచ్చిరొట్ట వానపాములు, ఎరువులు సెంద్రి గత్తం వాడాలని సూచించారు. విశాఖ భూసార పరీక్షా కేంద్రం ఏడిఏ దాసు, భీమిలి ఏడిఏ విజయప్రసాద్ మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ వాటి ఫలితాల విశ్లేషణ వాటి ఆధారంగా ఎరువులు వినియోగం వంటి అంశాలను ప్రత్యేకంగా విద్యార్థులకు చేసి చూపించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి సంధ్య రత్నప్రభ, ఏవో సురేష్ ఎంపీటీసీ సభ్యుడు పడాల అప్పలనాయుడు వైస్ సర్పంచ్ కంచరావు శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌ల ద్వారా హరిత నైపుణ్యాల పెంపు

### జనరేషన్ గ్రీన్ క్యాంపెయిన్



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

భారతదేశంలో 5వేల మంది విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌ల ద్వారా హరిత నైపుణ్యాలను పెంపొందించేందుకు జనరేషన్ గ్రీన్ క్యాంపెయిన్ సహకారాన్ని అందించనున్న ఏఐసీటీఈ ఒప్పో ఇండియా గ్రీన్ ఇంటర్న్‌షిప్‌లను అందించే మొదటి ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీగా ఒప్పో అవతరించింది. కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నేడు తమ జనరేషన్ గ్రీన్ క్యాంపెయిన్ ను ప్రకటించింది ఉదో గ్రాడ్యులు సగటు వర్క్‌ఫోర్స్ కన్నా 29శాతం ఎక్కువ ఉద్యోగాలను పొందే అవకాశం ఉంది టెక్నికల్ నాన్ టెక్నికల్ విభాగాలలోని అనిన స్ట్రీమ్‌లకు చెందిన విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొనవచ్చు. ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటర్ ఆఫీసర్ డా. బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏఐసీటీఈ ఇంటర్న్‌షిప్ పోర్టల్ 50లక్షల కు పైగా ఇంటర్న్‌షిప్ లను నిర్వహిస్తుందని 2025నాటికి 1 కోటికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈప్రోగ్రామ్ కార్యకలాపాలను పూర్తి చేసిన విద్యార్థులు అందరూ యాక్ట్ ఒప్పో, 1ఎంబి ద్వారా సంయుక్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేట్‌లను అందుకుంటారు.

## ఉబెర్‌తో సౌకర్యవంతమైన బైక్ రైడ్‌లు

అల్లిపురం, జూలై 11, ప్రభాతవార్త

ఉబెర్ ఈరోజు తమ ప్రసిద్ధ ద్విచక్రవాహన 'సేవ ఉబెర్ మోటో'ను రాజమండ్రి, నెల్లూరు నగరాలకు విస్తరింపచేస్తున్నట్లు వెల్లడించింది. ఇది ఏపీ అంతటా పట్టణ చైతన్యాన్ని మెరుగుపరచాలనే దాని నిబద్ధతను మరింత స్పష్టంగా వెల్లడిస్తుంది ఉబెర్ మోటో ప్రయాణికులు ట్రాఫిక్‌ను ఎవ్ యాప్ ద్వారా బైక్ రైడ్‌లను సౌకర్య వంతంగా బుక్ చేసుకోవచ్చు ఇది అవసరమైన డ్రైవర్ బైక్ వివరాలను అందించడం, టూ వే ఫీడ్‌బ్యాక్, ట్రిప్ షేరింగ్ సామర్థ్యాల వంటి ఫీచర్లను అందజేస్తుంది. లభ్యత యాక్సెసిబిలిటీపై బలమైన దృష్టితో భద్రతతో ప్రతి ఒక్కరికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఉబెర్ నిర్ధారిస్తుంది. ఉబెర్‌ఇండియా రీజినల్ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ పాడ్యే మాట్లాడుతూ భారతదేశంలోని టైర్ 2, 3నగరాల్లో మా కార్యకలాపాలను మరింతగా పెంచుకునే వ్యూహంలో భాగంగా రాజమండ్రి నెల్లూరులో ఉబెర్‌మోటో సేవలను అందుబాటులోకి తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది లక్షలాది మంది రైడర్ లకు సరసమైన, సౌకర్యవంతమైన రవాణా పరిష్కారాలను అందించడం, మా నిబద్ధతను విస్తరణ హైలైట్ చేస్తుంది రాజమండ్రి నెల్లూరు ఉబెర్ మోటో సేవలను ప్రారంభించడంతో ఏపీలోని రైడర్ లకు అందుబాటులో ఉన్న రవాణా ఎంపికల పోర్ట్‌ఫోలియోను మెరుగుపరుస్తుందని చెప్పారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, జూలై 11, ప్రభాతవార్త

ఆనందపురంలో పరిధిలోకి వెల్లంకి పరదేశి పాలెం విద్యుత్ సబ్ స్టేసన్లలో లైన్ల మరమ్మత్తు పనులు చేపడుతున్న దృష్ట్యా శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయ ఏర్పడుతుందని సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బోయిపాలెం గంభీరం, ఏపీఐఐసీ ప్రాంతం కొత్త కల్లిపాలెం వెల్లంకి బొడ్డపాలెం పేత ప్రాంతంలలో గల గృహాలు పరిశ్రమలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించాలని సురేష్‌కుమార్ ఈ సందర్భంగా కోరారు.

## ఏపిఎల్ మూడో సీజన్‌లో దుమ్మురేపి ఫైనల్స్ కి చేరుకున్న ఉత్తరాంధ్ర లయన్స్

విశాఖపట్నం, జూలై, 11,, ప్రభాతవార్త

ఏపిఎల్ మూడో సీజన్ లో జరిగిన మ్యాచ్ పై ఉత్తరాంధ్ర లయన్స్ ఘన విజయం సాధించి ఫైనల్స్ కి చేరుకున్నారు, ఉత్తరాంధ్ర లయన్స్ బౌలింగ్ చేయగా, తొలుత బ్యాటింగ్ చేసిన రాయలసీమ కింగ్స్, హనీష్ రెడ్డి (17)కి, వంశీ (35), పృథ్వి 15, గిరినాథ్ రెడ్డి 12, కమరుద్దిన్ 21, ఏడు వికెట్లకు 130 పరుగులు చేర్చారు, లయన్స్ అయ్యప్ప 4 ఓవర్లికీ 1 వికీట్లు, కుమార్ 2వికెట్లు తీసారు, వాసు 4 ఓవర్లకు 2 వికీట్లూ , శ్రీనివాస్ ఒక్క ఓవర్ కు 2 వికెట్ల కు 130 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఉత్తరాంధ్ర లయన్స్ తరుణ్ 55 బంతుల్లో 65 పరుగులు, తపస్వి 20 బంతుల్లో 34 పరుగులు, రాహుల్ 12 బంతుల్లో 12 పరుగులు, ధీరజ్ 3 బంతుల్లో 13 పరుగులు చేసి విజయానికి తోడై, చివరికి 17.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఉత్తరాంధ్ర లయన్స్ ఘన విజయం సాధించి %ూూూ% మూడవ సీజన్ లో ఫైనల్స్ కి చేరుకున్నారు, ఏపీఎల్ గేమ్ చేంజార్ గా వై .వాసు, ఏసీఏ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ యస్ తరుణ్, %=ఎూూ% సూపర్ స్టిక్కర్ గా తపస్వి విజయాన్ని చేజిక్కించుకోని ఉత్తరాంధ్ర లయన్స్ ఫైనల్స్ కి చేరుకున్నారు.

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో సాంకేతిక లోపం

విశాఖపట్నం,జూలై 11 ప్రభాతవార్త

సంకేతిక లోపం తో విశాఖ పట్నం- సికింద్రాబాద్ మధ్య నడుస్తూన్నా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సాంకేతిక లోపంతో మరో ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ప్ర యాణికులకు అసౌకర్యాం కల గించుకుండ వాల్తేరు డివిజన్ అధికారులు తక్షణమే స్పందించి వందే భారత్ ఎక్స్ ప్రెస్‌తో సమానమైన స్టాఫ్‌లతో అదే మార్గంలో ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ఈ ప్రతేక రైలు విశాఖపట్నం నుండి సికిం ద్రాబాద్‌కు 06.45 గంటలకు బయలుదేరుతుంది.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, undersigned Gudla Sathish(Old Name) D/O Satyanarayana reddy (Father's Name) born on 13/12/1974 Door No 3-200/1,6th line, Adarsha nagar, Old Dairy Farm, Visakhapatnam (Rural), Andhra Pradesh-530040 have changed my name into Gudla Sathish Reddy (New Name) shall hence forth I am being called as Gudla Sathish Reddy for all purposes. (Ro.No.14898)

★ I, undersigned Gudla jashnavi (Old Name) D/O satish reddy (Father's Name) born on 20/02/2001 Door No 3-200/1,6th line, Adarshanagar, Old Dairy Farm, Visakhapatnam, Andhra Pradesh-530040 have changed my name into Gudla Jashnavi Reddy (New Name) shall hence forth I am being called as Gudla Jashnavi Reddy for all purposes. (Ro.No.14887)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.









ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడుకి వీడ్కోలు పలుకుతున్న ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్‌రావు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వెలగపూడి రామకృష్ణబాబు, పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ ఫకీరప్ప, జేసీ తదితరులు.. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

## కెమికల్ కళాశాలలకు ఎన్‌బీఏ గుర్తింపు



మధురవాడ, జూలై 11, ప్రభాతవార్త

కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిడేషన్ (ఎన్‌బీఎ) గుర్తింపు లభించింది రాష్ట్రంలోనే ఈ కళాశాలలకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఇక్కడి విద్యార్థులకు ఏటా లభిస్తున్న క్యాంపస్ ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగాలు శతశాతం ఉత్తీర్ణత ప్రగతి అవార్డుకు ఎంపిక తదితర అంశాలతో ప్రత్యేకత నిలుపుకుంటోంది రాష్ట్రంలో ఎక్కడా డిసెంబర్ లో ఢీల్లీ ఎన్‌బీఏ టీం మెంబర్స్ కమిటీ కళాశాలను సందర్శించి గుర్తింపును మంజూరు చేసినట్టు ప్రిన్సిపాల్ డా. కె వి రమణ పేర్కొన్నారు. ఈసందర్భంగా బుధవారం కళాశాలలో బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశం నిర్వహించారు. ప్రొఫెసర్లు వివిఎస్‌ఆర్‌కె ప్రసాద్ డిప నాయుడు వి పద్మశ్రీ, డా ఒ ఆర్ ఎం రామ్, కెవి కె సుబ్బరాజు బీఎస్‌ఆర్ మూర్తి తదితరులు ప్రసంగించారు. కళాశాలలో ల్యాబ్‌లు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో సంభాసించి హార్షం వ్యక్తం చేశారు. గుర్తింపు సాధించిన నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులను అబినందించారు. ఈకార్యక్రమంలో అన్ని విభాగాల విభాధిపతులు అధా ్యపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ డిప్యూటీ సిఇఒ విచ్చేసిన వేళ..!

### మండల పరిషత్ కార్యాలయంలో 'ఆత్మీయ సమ్మేళనం'



కొయ్యూరు, జూలై11, ప్రభాతవార్త

రిటైర్డ్ డిప్యూటిసిఇఒ వెంకటరావు గురువారం మండలానికి ప్రత్యేకంగా విచ్చేసిన వేళ మండలపరిషత్ కార్యాల యంలో ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. ఈ సంధర్భంగా రిటైర్డ్ డిప్యూటిసి ఇఒ వెంకటరావు తన అనుభవాలను అధికారులు,ఉద్యోగులతో పంచుకున్నారు. విధినిర్వాహణలో ఆకస్మికంగా ఎదు రయ్యే కష్టాలు,సుఖాలు గూర్చి అనుభవపూర్వకంగా వివరించి, తగుసూచనలు,సలహాలు అందించారు. రిటైర్డ్ డిప్యూటిసిఇఒ వెంకటరావు సూచనలను, సలహాలను కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు ఆనందంగా స్వీకరించారు. అభివృద్ధికార్యక్రమాల అమలువిషయంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు మధ్య ఉండాల్సిన సమన్వయాన్ని గూర్చి ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజులతో సామరస్యపూర్వకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లాలంసీతయ్య, ఎఒ బాలమురళీకృష్ణ, చింతపల్లి ఎఒ రవీంద్ర, అనంతగిరి ఎఒ లక్ష్మీ నారాయణ, పలువురు పంచాయితీ అధికారులు, గ్రామసచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు



చోడవరం, జూలై 11, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా నాలుగోరోజు గురువారం స్వామివారు నరసిం హావ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహి స్తారు. ఈ పది రోజులు స్వామివారు రోజుకో అవ తారంలో భక్తులకు దర్శనమిస్తారు. చోడవరంలో గల కేశవస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథస్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



మధురవాడ, జూలై 11, ప్రభాతవార్త

ప్రపంచ జనాబా దినోత్సవం సందర్భంగా గురువారం సత్యం జంక్షన్ మీదుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరిచారు. ఈ ఏడాది నినాదం 'తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డకు, బిడ్డకు, మధ్య దూరం,' 'కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికీ కొత్త గుర్తింపు, దంపతులకు గర్వకారణం' అని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచ జనాబా 800 కోట్ల చేరువలో ఉందని, భారతదేశ జనాబా 144 కోట్ల చేరువలో ఉంది. మన ఆంధ్ర రాష్ట్ర జనాబా 5.79 కోట్ల చేరువలో ఉందని, మన జిల్లా విశాఖ జనాబా 25 లక్షలరు చేరువలో ఉందన్నారు. ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేసిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపాల్, ఆర్‌టిసి(ఎఫ్) డా.సుజాత, డా.పూర్ణేంద్రబాబు, డా.ఎస్.జీవన్‌రాణి, ప్రోగ్రాం అధికారులు బి.నాగేశ్వర రావు, డా.జగధీశ్వరావు, ధర్మేంద్ర, శ్రీ విష్ణు, ఎస్. బేగం, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు శశిభూషణ్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ పొందిన కీర్తిలాల్స్



ఆరిలోవ, జూలై 11. ప్రభాతవార్త

సాటిలేని హస్తకళానైపుణ్యానికి, కాలాతీల శోభకీ మారుపేరుగా నిలిచే కీర్తలాల్స్, జైపూర్‌లో జరిగిన జ్యువలరీ ఎమినెన్స్ అవార్ట్స్ 2024లో కీర్తలాల్స్ రెండు ప్రతిష్టాత్మక అవార్డులని గెలుచుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ బ్రాండ్ అక్కడ జెమ్ఫుల్స్ కలర్ స్టోన్ బ్రైడల్ జ్యువలరీ, ఇంకా డైమండ్ బేంగిల్ బ్రేస్లెట్ అవార్డులని నటి ఈషా డియోల్ చేతుల మీదుగా కీర్తలాల్ అందుకుందన్నారని, ఈ బ్రాండ్‌కు ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజ నాత్మకత, శ్రేష్టతపట్ల ఉన్న నిబద్ధతకుగాను ఈ అవార్డునను గుర్తింపుగా నిలుస్తా యన్నారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సంప్రదాయం, ఆధునికతల మేలుకలయికతో విశిష్టమైన ఆభరణాలని రూపుదిద్దడంలో ప్రత్యేకతని ఎత్తిచూపుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సూరజ్ శాంతకుమార్ ఈ గుర్తింపు లభించినందుకు కృతజ ్ఞతలు తెలుపుతూ ఇది తమకి గౌరవమని, మనసుని దోచుకునే శ్రేష్టమైన నగల్ని రూపుదిద్దడానికి సాంప్రదాయ హస్తకళానైపుణ్యాన్ని, సమకాలీన డిజైన్లతో మేళవించి కీర్తిలాల్స్ ఎప్పూడూ పరిశ్రమలో సరికొత్త ప్రమాణాల్ని నెలకొల్పడాన్ని కొనసాగిస్తూనే ఉందన్నారు. సున్నితమైన, అతిచక్కటి ఆభరణాల విషయంలో తన సారధ్యస్థానాన్ని మరోసారి దృడపరుచుకుంటూ పరిశ్రమ సారధిగా కీర్తలాల్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుందన్నారు.

## అడవిపంది దాడిలో గిరిజనుడికి తీవ్ర గాయాలు.. కాకినాడ తరలింపు



రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త

చికిలింత పంచాయతీ మద్దిబందల గ్రామానికి చెందిన జర్తా చిన్నబ్బాయి (35) అనే గిరిజనుడుపై అడవిపంది దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. పొలంకు గురువారం మద్యాహ్నం వెళ్ళగా అక్కడే పొదల్లో పిల్లలుతో ఉన్న అడవిపంది చిన్నబ్బాయిపై దాడి చేయగా ప్రక్కనే ఉన్న రైతులు అరుపులు విని అక్కడకు చేరుకోవడంతో పంది పారిపోయింది.. అక్కడ నుండి చిన్నబ్బాయిని భార్య లోవకుమారి, కుటుంబీకులు జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున వైద్య పరీక్షలు చేసారు. ఎడమచేయి బాగంలో సుమారు లీటరుకు పైగా రక్తపోయి ఉంటుందని, నీలం రంగుగా చేయి మారిందని డా.నాగార్జున అన్నారు. స్టాఫ్‌నర్స్ శిరీష, నర్స్ కుమారి కట్లు వేసి ప్రాథమిక వైద్యసేవలను అం దించారు. అత్యవసర వైద్యసేవలు అవసరమని వైద్యాధికారి కాకినాడ రిఫర్ చేసారు. 108 వాహనంలో ఇయంటి చిట్టిబాబు, పైలెట్ రాజు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నబ్బాయిని తరలించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, డి. నెం. 8-32-353, ఝాన్సీ నగర్, బంగారమ్మ గుడి దగ్గర, విటి అగ్రహారం, విజయనగరం-535004. వేరొక చిరునామా: శ్రీ ఇంటి రామారావు, తండ్రి : లేటు సూరిబాబు, ఫ్లాట్ నెం. 101, సుదుల' స్ కుటీర్, డోర్ నెం.7-42-169, అనిట్స్ కాలేజ్ ఏరియా, సంగివలస (గ్రామం), భీమునిపట్నం (మండలం), విశాఖపట్నం - 531163.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.20-06-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 20-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.19,92,032/- (అక్షరాల పందొమ్మిది లక్షల తొంభై రెండు వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు (ఏమైనా జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.08.11.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.13-11-2022న (ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.20-06-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఫ్లాట్ నెం.101: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం & మున్సిపాలిటీ పరిధిలో, అనిట్స్ కాలేజీ ఏరియా, బ్లాక్ నెం. 42, వార్డు నెం.9, సమీప డి. నెం. 7-42-169, సంగివలస గ్రామం, ఎస్. నెం.70/1లోని మొత్తం 293.6 చ॥గ॥లలో 37 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో గల స్థలం అందు "సుదుల' స్ కుటీర్" క్రింద అంతస్తులోని 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో పునాది స్థాయి వరకు గల ఫ్లాట్ నెం.101. ఆస్తి/ప్రాజెక్ట్‌నకు హద్దులు: ఉత్తరం : మేడా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: 20 అ॥ల రోడ్డు, తూర్పు: మేడా కోదండమ్మ మరియు ఇతరుల స్థలం, పడమర : మేడా కోదండమ్మ గారు మరియు ఇతరులు కలిసి ఇతరులకు అమ్మిన స్థలం, క్రింది అంతస్థులోని ఫ్లాట్ నెం. 101నకు హద్దులు : ఉత్తరం : మెట్లు & లిఫ్టు, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.

(భీమునిపట్నం జెఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.9/2017, తేది.03/01/2017 ప్రకారం)

తేది: 11-07-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

క్రింది & మొదటి అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

ఫామ్ - 17

అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)

ఓ.ఎ.నెం.2013 యొక్క 65 లోని ఆర్.పి.నెం.2014 యొక్క 162

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం

Versus

మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్ & ఇతరులు

వీరికి

సిడి -1 : మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : పొన్నాడ సత్యనారాయణ, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -2 : పొన్నాడ సత్యనారాయణ, తండ్రి : శ్రీ ఖండేశ్వర స్వామి, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -3: శ్రీ మల్లాడి ఏడుకొండలు, తండ్రి : శ్రీ జగన్నాధం, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ.

సిడి -4: శ్రీ పొన్నాడ వినయ కుమారి, భర్త : శ్రీ సత్యనారాయణ, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -5: శ్రీమతి మల్లాడి వీర వేణి, భర్త : శ్రీ ఏడు కొండలు, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ. వేరొక చిరునామా: TAPP చర్చ్ ఎదురు వీధి, సాంబమూర్తి నగర్, డైరీ ఫార్మ్, కాకినాడ.

సిడి -6: శ్రీమతి బోరా అప్పాయమ్మ, భర్త : లేటు సూరి, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం. (మరణించినారు).

సిడి -7: శ్రీమతి బోరా ఆదిలక్ష్మి, తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.

సిడి -8: శ్రీమతి చల్లా బంగారమ్మ, తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, భర్త : చల్లా రాంబాబు, నివాసం : ఇ.నెం.10-162, మెహర్‌నగర్, పాత గాజువాక, విశాఖపట్నం (వేరొక నివాస చిరునామా) డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.

ఓఎ నెం.65/2013 ప్రకారం మీరు బకాయి పడిన రూ.2,72,79,530.21 పై తోపాటు 12.75% చొప్పున తేది:13-09-2014 నుండి పైన తెలిపిన మొత్తముపై వార్షిక చక్రవడ్డీ మరియు ఖర్చులు తో కలిపి వసూలు నిమిత్తం మహారాజ శ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే తేది.28.10.2014న రికవరీ సర్టిఫికేట్ జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్ / ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించటానికి మరియు నిబంధనను తెలియజేయడానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లెయిమ్స్ లేదా దిగువ తెలిపిన ఆస్తులకు జోడించి ఉన్న బకాయిలు లేదా ఏ విధమైన లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

ఆస్తుల వివరములు - షెడ్యూల్ -సి

6, 7 & 8వ డిఫెండెంట్స్‌చే తనఖా పెట్టబడిన ఆస్తి: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఆనందపురం రిజిస్ట్రార్స్ ఆఫీస్ పరిధి, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం వద్ద సర్వే నెం.90/11 లోని ఎ.2.00 సెంట్లు లేదా 0.808 హెక్టార్ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : ఇతరులకు చెందిన స్థలం, పడమర: ఇతరులకు చెందిన స్థలం, ఉత్తరం : ఇతరులకు చెందిన స్థలం.

పైన తెలిపిన మొత్తం ఎ.2.00 సెంట్లు లేదా 0.808 హెక్టార్లు భూమి మరియు నీటి దారులు, ఉమ్మడి దారులు, అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

షెడ్యూల్ -డి

(4వ ప్రతివాదికి చెందిన ఆస్తులు): ఐటమ్ నెం.1 : డాక్యుమెంట్ నెం.5415/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.1తో 162 చ॥గ॥లు లేదా 136.08 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.2 (52 అ॥లు), పడమర : పుంత దారి (52 అ॥లు), ఉత్తరం : 20 అ॥ల వెడల్పు రోడ్డు (29 అ॥లు), దక్షిణం : ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (27 అ॥లు).

పైన తెలిపిన ఐటమ్ విస్తీర్ణం 162 చ॥గ॥ల ప్లాట్ మరియు నీటి దారులుతో కలదు., పిటిషనర్ ఆస్తి విలువ రూ.5,00,000/-.

ఐటమ్ నెం.2: డాక్యుమెంట్ నెం.5414/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.3తో 208 చ॥గ॥లు లేదా 174.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.4 (52 అ॥లు), పడమర : ప్లాట్ నెం.2 (52 అ॥లు), ఉత్తరం : 20 అ॥ల వెడల్పు రోడ్డు (36 అ॥లు), దక్షిణం : ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (36 అ॥లు).

పైన తెలిపిన ఐటమ్ విస్తీర్ణం 208 చ॥గ॥ల ప్లాట్ మరియు నీటి దారులుతో కలదు., పిటిషనర్ ఆస్తి విలువ రూ.5,00,000/-.

ఐటమ్ నెం.3: డాక్యుమెంట్ నెం.17224/2006 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టర్డు కాబడిన, కాకినాడ రూరల్, తూరంగి గ్రామ పంచాయితీ వద్ద పట్టా నెం.77, సర్వే నెం.134/2 లోని 221.05 చ॥గ॥లు లేదా 184.82 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : రోడ్డు (46 అ॥లు), పడమర : వనపర్తి సూర్యకాంతం గారికి చెందిన స్థలం (46 అ॥లు), ఉత్తరం : చెక్కపల్లి సుబ్బారావు మరియు ఇతరులకు చెందిన స్థలం (43.3 అ॥లు), దక్షిణం : ఎమ్. రాయుడు అబ్బాయి గారికి చెందిన ప్లాట్ నెం.24 (43.3 అ॥లు).

పైన తెలిపిన ఐటమ్ విస్తీర్ణం 221.05 చ॥గ॥ల ప్లాట్ మరియు నీటి దారులుతో కలదు., పిటిషనర్ ఆస్తి విలువ రూ.5,00,000/-.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 10 జూలై, 2024న జారీచేయబడినది).

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబునల్, విశాఖపట్నం

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 12 జూలై, 2024


## నిరంతర విద్యుత్‌కు ప్రత్యేక కార్యాచరణ



- ఏపిఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్
- ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించండి
- డి. చంద్రం, ఫైనాన్స్ డైరెక్టర్, ఏపిఈపిడిసిఎల్

8, 5 పేజీల్లో

## వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ హబ్‌గా విశాఖ మెడ్ టెక్ జోన్



- సిఎం చంద్రబాబు నాయుడు
- మెడ్ టెక్ జోన్‌లో మరో రెండు కంపెనీలు ప్రారంభం

5లో

## పోలవరం పూర్తయితే...
# ఉత్తరాంధ్ర సస్యశ్యామలమే

- మాకు రెడ్ కార్పెట్లు అవసరం లేదు.. నదుల అనుసంధానమే లక్ష్యం
- దార్లపూడి సభలో సిఎం చంద్రబాబు నాయుడు
- ఎస్.రాయవరం మండలంలో పోలవరం కాలువ పనుల పరిశీలన





8లో

## జివిఎంసి కార్యక్రమాలపై...
# 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సంతృప్తి



8లో

## కేంద్రమంత్రులకు ఆత్మీయ స్వాగతం



8లో

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం















## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



8లో

# స్టీల్‌ప్లాంట్‌పై ఆందోళన అవసరం లేదు



- దీనిపై అనేక మంది ఆధారపడి ఉన్నారు
- రక్షించుకోవడం ఎన్డీయే ప్రభుత్వ బాధ్యత
- మూడు నెలల్లో తీపి కబురు
- కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి



8లో

## ఘనంగా యువి రమణమూర్తి రాజు జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసిన వైసిపి కార్యకర్తలు, నాయకులు



9లో

## రవికుమార్‌కు ఏపిబిపోసిలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పదవి



- అంచలంచెలుగా ఎదిగిన తెలుగుతేజం
- పదేళ్ల క్రితం గుల్బార్గాలో కెనరా బ్యాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా చేరిక
- హర్షం వ్యక్తం చేస్తున్న తోటి ఉద్యోగులు

8లో

## మైనర్ బాలికను హత్య చేసిన నిందితుడు ఆత్మహత్య

- హత్య చేసిన ఇంటికి సుమారు 200 మీటర్ల దూరంలో కుటుంబీకుల సమక్షంలో గుర్తింపు



8లో

## సిఐఐ ప్రతినిధులతో వర్చువల్‌గా సిఎం సమావేశం

8లో

# అవంతి కళాశాలలకు స్వయంప్రతిపత్తి గుర్తింపు





5లో

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో వెన్నా భేటీ



8లో

## ఫైనల్లో ఉత్తరాంధ్ర లయన్స్



ఏపీఎల్ సీజన్ - 3 క్రికెట్ పోటీల్లో ఘన విజయం

6లో

# పోలవరం పూర్తయితే ఉత్తరాంధ్ర సస్యశ్యామలమే..

నక్కపల్లి/యస్.రాయవరం, జూలై 11, ప్రభాతవార్త

రాజులు ఇక్కడకు రాలేదని ప్రజలు ఆశీర్వదించిన ప్రజా పాలకులం వచ్చామని మాకు రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పెట్ల అవసరం లేదని భవిష్యత్తులో పర్యటన సందర్భంలో ఇటువంటి రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పరేటులు ఉంటే చర్యలు తప్పు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో ఉన్న నిలిచిపోయిన పోలవరం కాలువ పనులను పరిశీలించేందుకు ఇక్కడకు గురువారం ఉదయం 12గంలకు చేరుకున్నారు. ముందుగా పోలవరం కెనాల్ పనులకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్లో ఆయన రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ లతో కలిసి క్షుణంగా పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు పనులు ఆగిపోయిన విషయాన్ని పనులు ప్రారంభిస్తే ఎంత వేగంగా పూర్తి అవుతాయి అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం కెనాల్ పైకి ఎక్కి పూర్తిస్థాయిలో వీక్షించారు. అనంతరం టాప్‌లేని వేదికపై నుంచి ముఖ్యమంత్రి మాట్లాడుతూ పలోవరం పూర్తయితే ఉత్తరాంధ్ర సస్యశ్యామలమవుతుందని ఇది నా జీవిత కోరికని అన్నారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాఫ్టర్ దిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేషలతో పాటు జిల్లా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయ్‌కుమార్ కేఎస్ రాజు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్, పీలా గోవింద సత్యనారాయణ లు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని అత్యధికంగా ఐదు లక్షల ఓట్లు మెజారిటీ వచ్చిన ప్రాంతం అనకాపల్లి జిల్లా అని అందులో పాయకరావు పేట నియోజకవర్గం మంచి మెజారిటీ వచ్చిందని అందుకే ముందుగా మీ రుణం తీర్చుకునేందుకుఉత్తరాంధ్ర పర్యటలన వెళ్లే ముందు పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని ఇక్కడకు వచ్చానని ఆయన అన్నారు. అనితమ్మ సీఎం రమేష్ లను మంచి మెజారిటీతో గెలిపించారని వారిని భవిషత్తులో మీరంతా ప్రోత్సహించి అభివృద్ధికి ఆరు ముందడుగులు వేసేటన్లు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు కళ్ళు తిరిగే మెజారిటీ ఇచ్చిన ప్రజలకు దేవుడు ఎంత శక్తినిస్తే అంత శక్తిమేరకు ఎన్డీఏ భాగస్వామ్యంతో ప్రజలకు సేవలు అందిస్తానని కష్టపడతానని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గతంలోని ఆరాచకాలు సృష్టించిన వ్యక్తి ప్రజాకోర్టులో శిక్షకు గురయ్యారని ప్రజలు గెలిచారు. రాష్ట్రాన్ని కాపాడుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా రెండు లక్షల 80వలే ఎకరాలకు తాగు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయని అటువంటి అవకాశాలను విడిచిపెట్టి ఐదు సంవత్సరాల క్రితం ఎ్కడ పనులు ఉండిపోయాయో అక్కడే ఉండిపోయాయని ఒక ఇటుక గాని మట్టి గాని వేయలేదని గోతులు గోతులు గాని వదిలేసారని ఎద్దేవా చేశారు. పోలవరం ను 72శాలం పూర్తిచేస్తే అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళు ఏ పని చేయకపోవడంతో కాపర్ డ్యాం గోదావరిలో కలిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. 2021లో పోలవరం నీరు రైతులకు అందించాల్సి ఉండగా ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. పోవలవర ంపూర్తియితే సాగునీరు తాగునీరు పుష్కలంగా వస్తాయని దాంతో కరువు ఉండదన్నారు. తక్షణమే డెంటర్లు పిలిచి పనులు ప్రారంభించే దిశగా ఇంజనీర్లుకు సూచనలు ఇచ్చామన్నారు. ఫేజ్ 1లో రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగానీరు అందించేదుకు ప్రణాళికలు సిద్ధం చేశామనానరు. వంశధార, గోదవరి కృష్ణ నదుల అనుసంధానం ద్వారా రైతులకు మేలు చేకూర్చే దిశగా యన్డీయే కూటమి పనిచేస్తుందన్నారు. జిల్లాలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలలో ఇథనాల్ తయారి యూనిట్లు నెలకొల్పి రైతులకు కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం పూర్తి అప్పుల్లో కూరుకుపోయిందని అయినప్పటికి యన్డీయే కూటమి కష్టపడి సంపద సృష్టిస్తామని ఏపీ ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నదని ప్రధాని మోదీ కి వివరించానన్నారు. ముందుగా 800కోట్ల రూపాయలతో పనులు ప్రారంబించడానికి సిద్ధంగా ఉన్నామని 98కిలోమీటర్లు వరకు పని పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం చేపడతామని వీలైనంత మేరకు పూర్తి చేసి మీరు రుణం తీర్చుకుంటారని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు కొనసాగుతామని చంద్రబాబు నాయుడు అన్నారు. కరుడు గట్టిన ఆర్థిక ఉగ్రవాదుల వలన రాష్ట్రం అధోగతి పాలయిందని విశాఖను దోచేసిన ఘనులని ఎద్దేవా చేశారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన విదంగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా 24గంటల్లో ఒకేసారి 7వేల పెన్షన్లు పెంచి ఇచ్చామన్నారు. నిరుద్యోగ యువత కసం మెగా డిఎస్సీ ప్రజలు భూములు రక్షణకై ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు ఆగస్టు 15నుంచి పేద ప్రజల ఆకలి తీర్చే దిశగా రాష్ట్రంలో 183అన్న క్యాంటిన్లు ప్రారంభిస్తామన్నారు. ప్రజల ఆదాయం పెంచే దిశగా నైపుణ్యాభివృద్ధికై ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకువచ్చి ఎన్నికల హామీలను నిలబెట్టుకున్నామన్నారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ మాదిరి రాష్ట్రంలో సైకో పాలన వలనప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారికి పూర్తి స్వాతంత్ర్యం లభించిందన్నారు. కార్పొరేటర్ సంస్కృతికి తిలోదకాలు ఇస్తున్నామని మేం పాలకులం కాదు ప్రజాసేవకులమని ఆయన తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రతిపైసా పొదుపు చేసి ప్రజల కోసం ఖర్చు పెడతామన్నారు. 30 రోజులు కాలేదు అమరావతి మొదలకాని కుప్పం ఢిల్లీలో ప్రధాని మోదీ కలవడం తోపాటు రాష్ట్రానికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలనా కోరటం అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటన ఈ విధంగా కొనసాగుతుందని డబ్బులు అయితే లేవు అయినప్పటికీ సంపద సృష్టించి విధంగా ముందు కొనసాగుతున్నామని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఈనాడు కాదు ఏనాడు కట్టుబడి ఉన్నామని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో కాపాడుకుంటామని అందుకోసం అవసరమైతే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కష్టపడి పని చేస్తామని అన్నారు. ఏ ఒక్కరూ ఇంట్లో పడుకోవద్దని అబద్ధాలు చెప్పేవాళ్ళకి తగిన బుద్ధి చెప్పాలని చంద్రబాబు పిలుపునిచ్చారు ఎన్డీఏ విజయం ఈ దేశంలోనే రాష్ట్రంలో ని ఒక చరిత్రని అన్నారు. రాష్ట్రంలోని ఒక ఎమ్మెల్యేకి 95వేల మెజారిటీ ఇచ్చారంటే ఏకపక్షంగా ఓట్లు వేశారని దాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా అందరం కలిసి కట్టుగా పనిచేసి రుణం తీర్చుకుంటామని చంద్రబాబు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబ్బాద్ర, జానకి శ్రీను, పెదిరెడ్డి చిట్టిబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు వి విజోన్ రాజు, నల్ల వెంకటరావు గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, గోసల శ్రీకాంత్, కందుల వెంకటేశ్వరరావు, గూటూరి శ్రీనివాసరావు, రమణమూర్తి,సూరిబాబు, అల్లు నరసింహమూర్తి, దేవర సత్యనారాయణ, గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, బోదపాటి శివ దత్త, గెడ్డం బుజ్జి, జోగినాయుడు, గింజల అప్పారావు, డిఎజి విశాల్ గున్ని, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ,జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆందోళన అవసరం లేదు

గాజువాక, జూలై 11, ప్రభాతవార్త

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏపీలో తాజాగా అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం అంగీకరించిందంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో గురువారం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్టీల్ ప్లాంట్ ను సందర్శించారనగా ఎన్డీయే ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు తెరతీసిన నేపధ్యంలో తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ప్రస్తుతం కేంద్రం మల్లగుల్లాలు పడుతున్న తరుణంలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో కలిసి ప్లాంట్ ను అధ్యయనం పరిశీలించారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌పై ప్రైవేటీకరణ పేరెత్తకుండానే కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంపై ఆందోళన అవసరం లేదని, దీనిపై అనేక మంది ఆధారపడి ఉన్నారని కాబట్టి దీన్ని రక్షించడం తమ బాధ్యతని కుమారస్వామి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్ధ్యంతో తిరిగి ఉత్పత్తి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ప్లాంట్ సందర్శన అనంతరం కుమారస్వామి అక్కడి విజిటర్స్ డైరీలో తన అభిప్రాయం పంచుకున్నారు. ఈస్ట్‌లో ప్లాంట్ సందర్శించిన తరువాత నాకు ఈ ప్లాంట్ దేశ ఆర్థిక అభివృద్ధికి సమాయపడుతుందని అని అర్థమైంది. అనేక కుటుంబాలకు వారి రోజువారి అవసరాలు, జీవనోపాధికోసం ఈ ప్లాంట్ ముఖ్యమైనదని అని ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దు ప్రధానమంత్రి ఆశీస్సులు, సహాయంతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఇప్పట్లో ముందుకెళ్లడం లేదని మరో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పుడు కుమారస్వామి కూడా ఆందోళన అవసరం లేదని చెప్పడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం తగు సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ కూడా ఇప్పటికే స్పష్టం చేయడం తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు కార్మికులు ఉద్యోగుల్లో భరోసా నింపేలా ఉన్నాయని కార్మిక వర్గాల అభిప్రాయం పడుతున్నారు. సందర్శనలో వారితో ఎంపీ శ్రీభరత్ కెపిటల్ స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బీజేపీ నాయకులు యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో వెన్నా శ్రీరామ్మూర్తి భేటీ

గాజువాక, జూలై 11, ప్రభాతవార్త

కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి మర్యాదపూర్వకంగా కలిసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు సందర్శనకు గురువారం వచ్చిన తరుణంలో విశాఖ ఎయిర్‌పోర్టు కు విచ్చేసిన రామ్మోహన్‌నాయుడును ఎయిర్ పోర్టు లాంజ్ లో భేటీ అయినట్లు తెలుస్తున్నారు శ్రీరామమూర్తి తెలియజేసారు. విశాఖ పర్యాటక రంగం అభివృద్ధి విశాఖ ఉక్కు కార్మాగారం రక్షణ కు కృషి చేయాలని కోరారన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి అయితే విదేశీ పర్యటనకు అనుకూలంగా ఉంటుందన్నారు. సివిల్ ఏవియేషన్ శాఖ మంత్రి గా ఆ పదవికి రామ్మోహన్‌నాయుడు న్యాయం చేస్తారని ఆకాంక్షించారు. విశాఖ అభివృద్ధికి. డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో ఏపీ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

# రవికుమార్‌కు ఏఐబిఓసిలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పదవి

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

మన తెలుగుదేశం రవికుమార్ మరోస్కారిగా భారత దేశం మొత్తం గుర్తించే విధంగా తన నాయకత్వ పటిమను నిరూపించారు. పది సంవత్సరాల క్రితం త్రిపురాంతకం నవీ బయట్లే గుల్బర్గాలో కెనరా బ్యాంక్ లో ప్రొపెషనరీ ఆఫీసర్ గా జాయిన్ అయ్యారు. అతనిలోని ప్రతిభ పాటవాలను గుర్తించి కెనరా బ్యాంక్ ఆఫీసర్ అతనికి ఒక పదవి ఇచ్చింది అప్పటినుంచి అతనా అంచెలంచెలుగా ఎదుగుతూ 50వేల మంది సభ్యులు గల ఆఫీసర్ అసోసియేషన్ లో ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ ఆయన తరువాత ఆఫీసర్స్ కోసం ఎన్నో పథకాలను కెనరా బ్యాంక్ మేనేజ్‌మెంట్ తో మాట్లాడి తీసుకుని వచ్చారు. నుమారు ఇప్పటివరకు ఆఫీసర్ కమిటీ లబ్ధికోసం 50పథకాలను తీసుకున్నాడు. అతనిలోని నాయకత్వం లక్షణాలను , ఆఫీసర్స్ ఉన్నతాధికారులను కోసం పోజిటివ్ గా ఆలోచించే విధానం నచ్చి ఈరోజు ఏ ఐ బిఓసి లో సీనియర్ వైజ్ ప్రెసిడెంట్ పదవి అతన్ని వరించింది. అతనికి వరించిన ఈ పదవితో తెలుగు వాళ్ళని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్తారు. అతనికి ఉన్న నెగోషియేషన్స్ స్కిల్‌తో ఆఫీసర్ కమ్యూనిటీకి మరిన్ని విజయాలను చేరుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు.

# కేంద్రమంత్రులకు ఆత్మీయ స్వాగతం

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రాయానికి చేరుకున్న కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి , కేంద్ర ఉక్కు , భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మలకు రినైల్ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ భట్ ఘనస్వాగతం పలికారు. మంత్రులు హెచ్‌డి కుమారస్వామి భూపతిరాజు శ్రీనివాసవర్మ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు తొలిసారిగా సందర్శన చేయనున్నారు. వారి పర్యటనలో కేంద్రమంత్రులు విశాఖస్టీల్ ప్లాంట్ యొక్క కొన్ని ముఖ్యమైన ఉత్పత్తి యూనిట్లను సందర్శిస్తారు అనంతరం కేంద్ర మంత్రులు రినెల్ యాజమాన్యం ఉన్నతాధికారులతో చర్చలలో పాల్గొని విశాఖ ఉక్కు కార్మాగారం పనితీరును సమిక్షిస్తారు అనంతరం ఉక్కు , భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి గౌరవ కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్స్ ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులతో కూడా సంభాషిస్తారు.

# జీవీఎంసీ కార్యక్రమాలపై 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సంతృప్తి

విశాఖపట్నం - ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఆంధ్రప్రదేశ్ 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. గురువారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ కె.వి.రమణారెడ్డి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ ఎం.ప్రసాదరావు, ఎంవిఎన్ పద్మారావు, కె.కృపారావు నిర్వహించిన సమీక్ష సమావేశంలో జీవీఎంసీ డిసిఆర్ శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి ఇతర అధికారులు పాల్గొని జీవీఎంసీ రెవెన్యూ, స్మార్ట్ సిటీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, పట్టణ ప్రణాళిక, తాగునీరు మొదలైన వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా 5వ స్టేట్ కమిషన్ సభ్యులకు జీవీఎంసీ డిసిఆర్ వివరిస్తూ జీవీఎంసీ రెవెన్యూ పెంపుకు కృషి చేయడం జరుగుతుందని ఐదు సంవత్సరాలలో జీవీఎంసీ వృద్ధిరేటు అలాగే ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు జీవీఎంసీ వాణిజ్య సముదాయాల గుత్తలు, తాగునీటి పన్నులు మొదలైన ఆదాయాలపై వివరణ ఇస్తూ విశాఖ నగరం రాష్ట్రంలోనే పెద్ద నగరం అవ్వడం వలన భూ ఆధారంగా మార్కెట్ రేట్లు అధికంగా ఉన్నాయని దానికి అనుగుణంగా అద్దెలు ఎక్కువగా ఉన్నందున గుత్తేదారులు ముందుకు సరిగా రావడం లేదని సభ్యులకు వివరించారు. వాణిజ్య సముదాయాల యొక్క హద్దులు తగ్గించేందుకు ప్రభుత్వానికి నివేదించాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. తదుపరి జీవీఎంసీ ఆదాయం, జమలు, వ్యయాలపై ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు వాసుదేవరెడ్డి కమిషన్ సభ్యులకు విపులంగా వివరించారు. విశాఖ నగరం 8వ ర్యాంకు స్మార్ట్ సిటిగా గుర్తింపు పొందిందని, రూ.100 కోట్లతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు రూ.649 కోట్లు వెచ్చించి 57 ప్రాజెక్టులను పూర్తి చేశామని, మరో నాలుగు ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నాయని, కమిషన్ సభ్యులకు తెలిపారు. సోలార్ ప్లాంట్ ద్వారా ఐదు మెగావాట్ల విద్యుత్తు ఆదా అవుతుందని జీవీఎంసీ బెస్ట్ ప్రాక్టీస్ కింద విశాఖ నగరంలో 25 ఎకరాలలో కాపులుప్పాడ డంపింగ్ యార్డు వద్ద జిందాల్‌తో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు చేసి రోజుకు 1000 టన్నుల వ్యర్థాల నుంచి పది మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నగరంలో 0వేస్ట్ డంపింగ్ యార్డ్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నేషనల్ క్లీన్ హెయిర్ ప్రోగ్రాం సర్వీస్ లెవెల్ బెంచ్ మార్క్ కింద నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు చేపట్టవలసిన జాగ్రత్తలను సభ్యులకు వివరించారు. పట్టణ ప్రణాళిక విభాగం, తాగునీరు, మురుగునీటి వ్యవస్థపై కమిషన్ సభ్యులకు జీవీఎంసీ అధికారులు వివరించారు. అనంతరం కమిషన్ సభ్యులు రాష్ట్రంలో అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ అని, జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు విపులంగా వివరించినందుకు కమిటీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జీవీఎంసీ చేపట్టే కార్యక్రమాలపై ఉన్న లోటుపాట్లను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జీవీఎంసీ ఫైనాన్స్ అడ్వైజర్ మల్లకాంబ, కార్యనిర్వాహక ఇంజనీర్ సుబ్బారావు, డీసీపీ రామకృష్ణారెడ్డి, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఎస్ఆర్‌యు టీం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రాజమణి, అసిస్టెంట్ కమిషనర్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్‌కు ప్రత్యేక కార్యాచరణ

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒకప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాలకనుగుణంగా సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పర్యవేక్షక ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వరకు టెలి కాన్ఫరెన్సలు నిర్వహించడం ద్వారా అంతరాయాలను నివారేంచేందుకు పలు సూచనల నిచ్చామన్నారు. జిల్లాల వారీగా తరచూ ఏర్పడుతున్నఅంతరాయాలను గుర్తించేందుకు 33కెవి ఫీడర్స్ 11కెవి ఫీడర్స్ ని ఎంపిక చేసుకొని వాటిని సర్వే చేసి లోపాలను పిఎంఐ సర్వేమొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా గాలి వేసేటప్పుడు చెట్ల కొమ్మలు తగలడం ఒరిగిన స్తంబాలు తుప్పుపట్టిన స్తంభాలు పొట్టి స్తంబాలు స్తంబాలు మధ్య దూరం ఎక్కువగా ఉండి వేలాడుతున్న వైర్లు ఇన్సులేటర్ పగుళ్ల సపోర్ట్ సపోర్ట్ స్తంభాలు లేకపోవడం మొదలగు విషయాలిను నమోదు చేసి వాటిని త్వరితగతిన సరిచేసి అంతరాయాలను పూర్తిగా నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అందించేందుకు ఆదేశాలిచ్చామన్నారు. అందుకనుగుణంగా ఈరోజు శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం రాజమహేంద్రవరం ఏలూరు, సర్కిళ్ల వారీగా సుమారు 500ఫీడర్లను సర్వే చయటం ప్రారంభించామని లోపాలను పిఎంఐ సర్వే యాప్ లో నమోదుచేసి వాటిని సరిచేసి అంతరాయాలను తగ్గిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించి వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ సంబందించి సమస్యలను టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలియచేస్తే సకాలంలో పరిష్కరిస్తామన్నారు.

# ఎలమంచిలి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి,జూలై, 11, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో నేను మీ పక్కనే ఉంటాను అంటూ భరోసా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛమైన పాలన అందించే దిశగా ముందు వరుసలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఉన్నారు ఎమ్మెల్యే పదవి చేపట్టిన నెల రోజులకే అభివృద్ధి పరుగులు తీస్తున్న మా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అంటూ ప్రజలు జేజేలు కొడుతున్నారు,ఇందులో భాగంగా యలమంచిలి రామ్మూర్తి నగర్ లో డబల్ రోడ్డు శంకుస్థాపన చేశారు, అంతేకాకుండా గత ప్రభుత్వంలో పెరిగిన ధరలకు పేద సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని పచారి సరుకులు చౌకుదరులకు ఇప్పించేలా, బండియ శెట్టి షాపులో పేదలకు చౌక ధరలకే కిరణ సామాగ్రిని అందజేశారు, అంతేకాకుండా కోమటిపేట వీధిలో ఫాతిమా కిరాణా షాపులో నిత్యవసర వస్తువులు పేదలకు అందించారు, అంగ వైకల్యం ఉన్న బాలుడిని తన తల్లిదండ్రులు ఎత్తుకొని తీసుకురాగా అది చూసిన ఎమ్మెల్యే ఆ పిల్లవాడిని చేతుల్లోకి తీసుకొని చాలా బాధతో చలించి పోయారు ఆ బాలునిపై చేయవేసి నిమురుతూ ఏ అవసరమైన నేనున్నానంటూ హామీ ఇచ్చారు అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ పేదలు సామాన్య లు సుందరపు విజయ్ కుమార్ గారిని కలిసి తమ గోడు వినిపించారు మీరు అడిగిన ప్రతి విషయము న్యాయపరంగా ఉన్న ప్రతి వ్యక్తికి ఈ సుందరపు విజయకుమార్ ఎప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్తా, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ప్రభాకర్ రావు, డి ఈ వీరయ్య,మాజీ వైస్ చైర్మన్ కొటారు సాంబ, పెద్దపల్లి శ్రీను, ఆడారి రమణబాబు, ఆడారి సాంబమూర్తి, రమేష్ నాయుడు, సూరకాసుల రమణ బాబు, వీర మహిళలు, జనసైనికులు,కూటమి కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మైనర్ బాలికను హత్య చేసి న నిందితుడు సురేష్ ఆత్మహత్య

**హత్య చేసిన ఇంటికి సుమారు 200 మీటర్ల దూరంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య**

**నిందితుడి తండ్రి సోదరుని సమక్షంలో సురేష్ గా నిర్ధారణ...**

ఎలమంచిలి,జూలై, 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం లో మైనర్ బాలికను హత్య చేసిన నిందితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది . మైనర్ బాలికను హత్య చేసిన నిందితుడు సురేష్ మృతదేహం వద్ద అతని తండ్రి సోదరుడు పోలీసు అధికారుల సమక్షంలో మృతి చెందినది నిందితుడు సురేష్ గా పోలీసులు నిర్ధారించారు. ఈనెల ఆరవ తేదీన రాంబిల్లి మండలం కొప్ప గుండు పాలెం గ్రామంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే . గ్రామంలోని బాలిక ఇంటి వద్ద కత్తితో బాలికను హత్య చేసి పరారైన సురేష్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు . హత్య చేసిన బాలిక వద్ద పోలీసులకు లభించిన 13 పేజీల లెటర్లో విధంగానే నిందితుడు సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. బాలికను ప్రేమ పేరుతో వేధించడంతో ఆమె కుటుంబ సభ్యులు సురేష్ పై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఫోక్సో కేసు నమోదుపై జైలుకు వెళ్లి ఇటీవల కండిషన్ బెయిల్ పై వచ్చాడు. జైలు నుంచి వచ్చాక ఆ కోపంలో ఈ నెల ఆరో తారీఖున కత్తితో బాలికను హత్య చేసి పరారయ్యాడు పోలీసులు నిందితుడు కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు బాధిత బాలిక కుటుంబీకులు గ్రామంలో ఆచూకీ వెతక సాగారు. ఈ క్రమంలో బాలికను హత్య చేసిన ఇంటికి సుమారు 200 మీటర్లు దూరంలో ఉన్న పాడి పశువుల గడ్డి తోటలో మృతదేహమై ఉన్నాడు. స్థానికులకు దుర్వాసన వస్తుండడంతో గురువారం ఉదయం తోటలోకి వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చి సురేష్ గా గుర్తించారు. మృతుని వద్ద చిన్న డ్రింక్ బాటిల్ లో పురుగుల మందు ద్రావణం లభించడంతో పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సంఘటనా స్థలానికి డిఎస్పి సత్యనారాయణ సిఐ నర్సింగరావు వేలిముద్రల నిపుణులు క్లూస్ టీం బాధిత బంధువుని సమక్షంలో నిందితుడు సురేష్ గా గుర్తించారు. మృతదేహం వద్ద నుంచి చిన్న బాటిల్లో ఉన్న పురుగుల మందు బాటిల్ను కొంత నగదును 13 పపేజీల జిరాక్స్ కాపీలను పోలీసులు స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని అంబులెన్స్ లో తరలించేందుకు సిద్ధం చేశారు. మృతదేహాన్ని అంబులెన్స్లో తరలిస్తుండగా మైనర్ బాలిక తల్లి అంబులెన్స్ అడ్డుగా వచ్చి తమకు న్యాయం చేయాలని తీవ్రంగా రోదించింది దీంతో కుటుంబ సభ్యులు ఆమెను శాంతింప చేయడంతో మృతదేహాన్ని అనకాపల్లి మార్చిన తరలించారు. మైనర్ బాలికను హత్య చేసిన నిందితుడు సురేష్ మృతదేహంగా నిర్ధారించామని కేసు దర్యాప్తులో ఉందని డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు

# సిఐఐ ప్రతినిధులతో వర్చువల్‌గా సిఎం సమావేశం

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విశాఖపట్నంలో సిఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సిఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరుపున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సిఐఐ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐఐ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమన్నారంటే..మిమ్మల్ని ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని, నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. 1995లో తొలిసారిగా నును ముఖ్యమంత్రి అయినప్పుడు సిఐఐ చిన్న సంస్థగా ఉండేదని, ఇపుపడు అదే సిఐఐ పెద్దసంస్థ. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగే సంస్థఅని కొనియాడారు. అప్పట్లో ప్రతి ఏడాది సిఐఐ కాన్ఫరెన్స్ నిర్వహించేవాళ్ళం. అప్పుడుకనీస మౌళిక సదుపాయాలు కూడా లేని పరిస్థితిలో షెడ్డుల్లో, హోటల్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించుకునే దుస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే సేవారంగం, పబ్లిక్ గవర్నెన్స్, ప్రైవేట్ గవర్నెన్స, కార్పొరేట్ గవర్నెన్స్‌తో సహా ప్రతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఒక్కరు భారతీయులను నమ్ముతారు. ఇదొక శుభ పరిణామం. మన భారతీయులుసైతం ఏ ప్రాంతం వారితోనైనా, ఏ ప్రాంతంతో అయినా ఇమడగలరు. అది మనకున్న అదనపు వనరు. ప్రపంచవ్యాప్తంగా వెల్త్ క్రియేషన్, సేవా రంగంలో భారతీయులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు.ప్రపంచంలో ఇండియా నెంబర్1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉండనుంది.-విద్యుత్ సంస్కరణలకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ 1998లోనే తొలిసారి విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది ఆ ంధ్రప్రదేశ్ ప్రధానంగా ట్రాన్స్‌మిషన్, జనరేషన్, సంస్థలకు పంపిణి, దేశంలోనే తొలిసారిగా రెగ్యులేటరీ కమిషన్ తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌స్పైపాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ఫస్ట్ ఎమిరేట్ ఫ్లైట్ తీసుకొచ్చాం. అదే సమయంలో తొలిసారి హైదారాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి నాంది పలికాం. ఆ తర్వాతే బెంగుళూరు , ముంబాయి మొదలైనవి చేపట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేట్ సంస్థల రూపంలో జివికి సంస్థ వచ్చింది. ఆ సమయంలో టెలికమ్యూనికేషన్ రంగంలో కేవలం విఎస్ఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్ ఉండేవని, నాటిప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్‌తో మాట్లాడి వాటి సేవలను రాష్ట్రానికి తీసుకొచ్చానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రోడ్ సెక్టార్‌లో సైతం నెల్లూరు-చెన్నై రహదారికినాంది పలికామన్నారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వాటి సేవలు వినియోగించుకున్నారు.

**-పేదరిక నిర్మూలనకు కృషిచేద్దాం..**

పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను, ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగాఉండాలి. ఆ దిశగా మనం ప్రయత్నంచేయాలి. పేదరికం పోగొట్టేందుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈ రోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ (పి4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పనిచేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్ అని, ఇతర అంశాలన్నీ కేపిటల్‌కు అదనం అని వివరించారు. షార్ట్ మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుంటుందో మీరుచెప్పాలని, మీరు మాకు మార్గదర్శకత్వం అందించండి, అవకాశాలు సృష్టించుకుని ముందుకెళ్దాం.పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. జీరో పాపర్టీ స్టేట్, జీరో పాపర్టీ విలేజ్, జీరో పాపర్టీ లొకాలిటి మన లక్ష్యం కావాలి.ఆర్థికంగా దేశం నంబర్‌వన్‌గా ఉన్నప్పుడు పేదరికంలో ప్రజలు మగ్గుతుండడం దేశానికి మంచిదికాదు. పేదరికం లేని సమాజస్థాపనకు మీ ఆలోచనలుకావాలి. మీ మార్గదర్శకత్వం కావాలి. మీ గైడెన్స్‌లో ముందుకెళ్దాం. అంతిమంగా పేదరికం లేని సమాజం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. ఆరోజుకోసం అందరం కలిసి పనిచేద్దాం. క్షేత్రస్థాయిలో సమీక్షిద్దాం. అధునాతన సాంకేతికతను వినియోగించుకుని క్షేత్రస్థాయి నుంచే ప్రణాళికను రచించి ముందుకు పోదాం. దేశానికి లేని ఆధార్ అనే వ్యవస్థ మనకు ఉంది. ప్రస్తుతం మీరు డిజిటల కరెన్సీని చూస్తున్నారు. డిజిటల్ కరెన్సీ వినియోగం (ట్రాన్జాక్షన్స్ )లో మనం నెంబర్1లో నఉన్నాం. డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టి ముందుకు పోదాం అని చాలా రోజుల క్రితమే ప్రధానితో చర్చించానని చంద్రబాబు వివరించారు.

**-సిఐఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన ముఖ్యమంత్రి**

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతున్నారు. ఈ అంశంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్వాకల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌కి మంఇ పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్‌ప్రోసెసింగ్‌రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. వీటి కోసం కేంద్రప్రభుత్వం నిధులు కేటాయించి పలు కార్యక్రమాలు అమలు చేస్తుంది. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. ఇతర పరిశ్రమలు,రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలనుఎదుర్కొంటుంది. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధిపైనే.మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం.ప్రగతి సాధిద్దాం. మేం స్కిల్ గణన, ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టాం. రాష్ట్ర యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సిద్దంగా ఉన్నాం. తద్వారా వారు ఆర్థికంగా స్థిరపడి అవకాశాలను కల్పిస్తాం. అందుకోసం రాష్ట్రంలో స్కిల్ గణన చేపట్టామన్నారు. రాష్ట్రంలో విశాలమైన సముద్రతీరం ఉంది. సమర్థవంతమైన మౌళికసదుపాయాలు, అవసరమైన మానవ వనరులన్నాయి. మా రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రోప్రాసెసింగ్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ సిటిలో మంచి అవకాశాలున్నాయి.రాష్ట్రానికి దగ్గర్లో బెంగుళూరు ఎయిర్‌పోర్ట్ ఉంది. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ అమలు చేసి ఆలోచన ఉంది. రాబోయే 4,5 నెలల్లో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జి అమలు చేసే తొలికార్యక్రమం చేపట్టబోతున్నాం. మా రాష్ట్ర సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచనలతో వస్తే కలిసి పనిచేద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలుచేసే తొలి కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. మారాష్ట సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచనలతో వస్తే కలిసి పనిచేద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. గతంలో మేం విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దామని, లండన్, సింగపూర్‌ను మోడల్‌గా తీసకుని విశాఖను ఫిన్ టెక్ హబ్‌గా మరింత అద్భుతంగా తీర్చిదిద్దుదాం. మీకెలాంటి రాయితీలు ఇవ్వాలన్న అంశంపై ఆలోచిస్తాం. పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. 9ఏళ్ళకాలంలో హైదరాబాద్‌లో అతు్యత్తమ ఎకో సిస్టంను రూపొందించాం. విజయం సాధించామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ అనేపరాంతం లాజిస్టిక్‌బ్. నాలెడ్జ్, ఎకానమి (ఐటి, బయోటెక్నాలజీ, ఫైనాన్స్, ఫార్మా)కి ఒక మోడల్‌గా తయారయ్యింది. ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్ళలో అభివృద్ధికి నోచుకోలేదు.కానీ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో అభివృద్ధి చెందేందుకు అన్ని రకాల వనరులు, అవకాశాలు ఉన్నాయని, మినరల్ వెల్త్, వ్యవసాయ రంగ భూములున్నాయన్నారు.మంచి మనస్తత్వం గల ప్రజలు ఉన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా పనిచేయగలిగిన, చేస్తున్నా సత్తా ఉంది. ప్రపంచంలో పనిచేస్తున్న భారతీయుల్లో తెలుగువారు తప్పక ఉంటారు. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.మళ్లీ మనమంతా ఈ సంవత్సరంలోనే కలుద్దాం. వాయిదా వేయం. ఏదైనా మేం సకాలంలో చేస్తాం. వాయిదావేయం. తర్వాత మీటింగ్ ఈ ఏడాది డైనమిక్ సిటీ అయిన విశాఖపట్నంలోనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నేను ప్రతి ఒక్క నేషనల్ కౌన్సిల్ మెంబర్‌ను ఆహ్వానిస్తున్నాను. మాకు పార్లమెంట్, అసెంబ్లీల్లో అత్యధిక మెజార్టీ లభించింది. విశాఖపట్నంలో ఒకచోట 95వేలు, మరోచోట 94వేలు మెజార్టీ సాధించాం. పార్లమెంట్‌లో 5లక్షలకు పైడా మెజార్టీ సాధించాం. ప్రపంచవ్యాప్తంగా అందరూ భారతదేశం వైపు చూస్తున్నారు. మాకు మూడు అడ్వాంటేజెస్ ఉన్నాయని నమ్ముతున్నాం. మొదటిది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మాకు సాటి లేదు. నాలెడ్జ ఎకనామికి ఇదోక వెన్నెముకవంటిది. రెండోది డెమోగ్రపిక్ డివిడెంట్. మూడోది ఎంటర్‌ప్రెన్యూర్ స్కిల్ గల యువత ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోల్చి చూడండి మా యువత సత్తా తెలుస్తుందని చంద్రబాబు అన్నారు. చైనా, యూరోప్, జపాన్ లాంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా అతిపెద్ద సమస్యగా ఉంది. అదే క్రమంలో జనాభా క్రమక్రమంగా తగ్గుతోంది. భారతదేశమే ప్రతి ఒక్కరికి భవిష్యత్ అందించే గొప్పదేశంగా కనపడుతుందన్నారు. మానవ వనరులను దృష్టిలో ఉంచుకుని భారతదేశానికి అత్ధఇక స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. మీరు కూడా మా అమరావతి పెట్టుబడుతలతోరండి. మీ సంస్థల ప్రధానకార్యాలయాలుఇక్కడ నెలకొల్పండడి. మీకు భూములిచ్చే భాధ్యత మాప్రభుత్వం తీసుకుంటుంది. మూడు దశాబ్దాలుగా మీతో కలిసి పనిచేస్తున్నాం. ఇప్పుడు మీరు మాకు సాయం చేయండి. నాలెడ్జ్ ఎకనామీ, పబ్లిక్ పాలసీ క్రియేషన హబ్‌గా అమరావతి మారనుంది. అమరావతి భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోబోతుంది. త్వరలో అమరావతిని మేం అత్యుత్తమ నగరంగా తీరి ్చదిద్దుతాం. అమరావతిలో డేటా అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేద్దాం.ప్రస్తుతం మా దగ్గరున్న డేటా సమగ్రంగా లేదు. ముందస్తుగా మనం ఏ ఒక్కరు ప్రశ్నించలేని డేటాను సమకూర్చుకోవాలి. విన్నూత్న ప్రతిపాదనలతో రండి. అందుకు తగ్గ వసతులను మేం కల్పిస్తాం. నేను ఏ విషయాన్నైనా ముందుగానే అంచనా వేసే అమలు చేస్తాను. 1998లో అమలు చేసిన విద్యుత్ రంగ సంస్కరణల వల్ల నాకు ఎదురుదెబ్బ తగిలినప్పటికి ఆ సంస్కరణల ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా నేడు సగర్వంగా నిలబడింది. అది నాకు మంచి పేరుతో పాటు సంతృప్తినిచ్చింది. 1995లో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని పరిచయంచేసారు. తద్వారా అధిక సంఖ్యలో ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు వచ్చారు. ఆ రోజున నేను అందరికీ ఒకే మాట చెప్పాను. ఉద్యోగాల కోసం కాదు ఉద్యోగాలు కలి ్పంచే స్థాయికి ఎదగాలని సూచించాను. ఇటీవల నన్ను అరెస్ట్‌చేసినప్పుడు 80 దేశాల్లో 53రోజులపాటు నిరసనలు వ్యక్తం అయ్యాయి. నేను నిజాయితీగా ఉన్నానని వారికి తెలుసు. నా వల్లే వాళ్ళంతా ఇతర దేశాల్లో స్థిరపడ్డారని నమ్ముతున్నారు. అది నాకు చాలా సంతృప్తినిచ్చిన అంశం. మనం పట్టుదలతో కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం ఎప్పటికైనా వస్తుందని నమ్మేవ్యక్తిని నేను అని వివరించారు. 4వ సారి నేను ముఖ్యమంత్రిగా అయిన సందర్భ చారిత్రాత్మక విజయంతో కూడుకున్నది . మనం చేసిన మంచి పనులకు ఫలితాలు సత్వరం రానప్పటికి తప్పకుండా ఏదో ఒకరోజు వస్తాయనడాఇకి ఈ చారిత్రాత్మక విజయమే నిదర్శనం. పి4 మోడల్‌లో మీరంతా మాకు సహాయం చేయాలనికోరుతున్నాను. కొంత మేర ఇబ్బందికరమైనా అది సాధ్యమే. పేదరిక నిర్మూలనలో మన వంతు పాత్ర పోషిద్దాం. దశాబ్దాలుగా రిజర్వేషన్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నప్పటికి పేదరికం ఇప్పటికి వేళ్లానుకుపోయింది. ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తులు కలిసి విన్నూత్నమైన ఆలోచనలతో ప్రయత్నిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమని నేను నమ్ముతున్నాను. అమరావతిలో నిర్మించాల్సిన సిఐఐ యూనివర్శిటి గత విధానాల కారణంగా ముంబాయికి తరలిందని, యూనివర్సిటీ సెంటర్‌ని అమరావతిలో నిరి ్మంచేందుకు తోడ్పాటు అందించాలన్న సిఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించారు. మీరు సిఐఐ 2వ యూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించండి. మేం అందుకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం అని, అమరావతినిఅద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేసారు.

## దార్లపూడిలో అడుగుపెట్టిన చంద్రన్నకు పువ్వుల వర్షం..



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి ఆనుకుని ఉన్న పోలవరం కెనాల్ చూడ్డానికి వచ్చిన సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పువ్వుల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. చంద్రబాబు బస్సు ముందు పువ్వుల వర్షం కురిపిస్తూ మహిళలు హారతిచ్చి స్వాగతం పలికారు పలుచోట్ల మహిళలను కలుసుకునేందుకు నేరుగా ముఖ్యమంత్రి బస్ దిగి అందర్నీ పలకరిస్తూ అభివాదం చేశారు. హెలికాప్టర్ వద్ద నియోజకవర్గానికి చెందిన అనేక పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్దం, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు తో పాటు ముఖ్య నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వి. వినోద్ రాజు కూటమి నాయకులు గడ్డం బుజ్జి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, తోట నగేష్ తదితరులను అనితమ్మ చంద్రబాబుకు పరిచయం చేశారు.

## ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన చంద్రబాబు పర్యటన..



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం దార్లపూడి వద్ద ఉన్న పోలవరం కాలువ కెనాల్ పరిశీలనకు వచ్చిన సందర్భంగా తన రాక కోసం ఎదురు చూసిన వారికి అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడుగునా ఇరువైపుల నిలిచిన ఉన్న ప్రజలను చూస్తూ వారికి పలకరిస్తూ ఆయన పర్యటన కెనాల్ వరకు సాగింది. బస్సులో ఆయనతోపాటు ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రతి విషయాన్ని తెలియజేస్తూ కెనాల్ వరకు పర్యటన కొనసాగించారు.

## పెద్ద ఎత్తున వినతుల స్వీకరణ..



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెలికాప్టర్ వద్దకు చేరుకున్న పలువురు నుంచి పెద్దఎత్తున వినతులు స్వీకరించారు. కొప్పిశెట్టి బుజ్జి ఉపమాక దేవస్థానానికి సంబంధించిన అభివృద్ధి విషయం బార్ కౌన్సిల్ అధ్యక్షులు దూళి నూకరాజు ఎలమంచిలి కోర్టు శిథిలావస్థలో ఉంది నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని, పెద్ద దొడ్డి గళ్ళు కు చెందిన గొనగాల రామకృష్ణ పోలవరం కాలువ విషయంలో రైతులకు న్యాయం చేయాలని, తోటు పలువురు మహిళలు ఎదుర్కొనే వినతి పత్రాలు అందజేశారు. మార్గమధ్యంలో చంద్రబాబు బస్సు దిగి వినతి పత్రాలు స్వీకరించారు. ఆయనతోపాటు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఎంపీ సీఎం రమేష్‌లు ఉన్నారు.

## ఎండను లెక్కచేయని చంద్రబాబు



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

పోలవరం కెనాల్ వద్ద ఆగిపోయిన పనులను పరిశీలించారు. ముందుగా కాల్వకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ క్షుణ్ణంగా పరిశీలించి కెనాల్ పైనుంచి వీక్షించారు. అక్కడే ఉన్న టావెలేని వేదికపై మండుటెండను లెక్కచేయకుండా 45 నిమిషాల పాటు స్థానిక రైతులతో మాట్లాడారు. ఆయనతోపాటు అక్కడ ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌లను చూపిస్తూ వీరిని అభివృద్ధి విషయంలో ఉపయోగించుకోవాలని అని చంద్రబాబు పిలుపునిచ్చారు. షుగర్ ఫ్యాక్టరీలు ఏ విధంగా ఆదుకోవాలి అనేది అనితమ్మ, రమేష్ లు తో పాటు జిల్లాలో ఉన్న శాసన సభ్యులు ఒక టీం గా ఏర్పడి చర్యలు చేపట్టిన ఉన్నారని రైతులకు న్యాయం జరుగుతుందని ఈ సమావేశంలో తెలిపారు.

## గొర్రె పిల్ల కథను చెప్పిన ముఖ్యమంత్రి "చంద్రన్న"



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

స్టీల్ ప్లాంట్ విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు గొర్రె పిల్ల కథను చెబుతూ నవ్వుల వర్షం కురిపించారు. వాజ్‌పేయి ప్రధానంగా ఉన్నప్పుడు స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకున్నామన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా ఉండేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ అబద్ధాల వ్యక్తుల మాటలను ఖండించి వాస్తవాలు తెలుసుకోవాలని చంద్రన్న పిలుపు ఇచ్చారు.

## మరోసారి సెంటిమెంటును నిరూపించిన "చంద్రన్న"



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం పర్యటనగా ఉత్తర ఆంధ్ర జిల్లాల్లో మొదటిసారిగా ఎంపిక చేసుకున్నారు. పనులు 1999లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పట్లో రాష్ట్రంలోని విద్యుత్ సదస్సులకు సంబంధించిన పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం రేబాకలో వర్షంలో తడుస్తూ ప్రసంగించారు. హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 24 రోజులకే ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం దార్లపూడి పోలవరం కాలువ నిలిచిపోయిన పనుల పరిశీలనకు రావడంతో మరోసారి సెంటిమెంటును నిరూపించుకున్నారు.

## చంద్రబాబును కలిసిన జనసేన రాష్ట్ర కార్యదర్శి శివ దత్తు



నక్కపల్లి/ఎస్.రాయవరం జూలై, 11, ప్రభాతవార్త

నియోజకవర్గం లో ఎస్ .రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, ఎ నాయకత్వంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు కలిశారు. ఆయన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలిసెట్టి నానాజీ కూడా ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీయూడబ్ల్యూజే వినతి..



నక్కపల్లి, జూలై, 11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చిన చంద్రబాబును ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా ప్రధాన కార్య దర్శి కోరాడరవుప్రగడ నాయకత్వంలో పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నాయకులు కలిశారు. కుందూరి రాణ, లోవరాజు, వెలగ లోవరాజు, సత్యనారాయణ, విష్ణు , రమేష్ ,ముద్దరాజు, అర్జున్, రుద్ర, ఈనాడు రమణ, జ్యోతి రాజు లక్ష్మోపాలు పలువురు పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పాత్రికేయుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, అర్హత ఉన్నవారికి అక్రిడేషన్ మంజూరు చేయాలని కోరారు. పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ,అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లు ఉన్నారు.

## 14న మాజీ మంత్రి,అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాడేరులో పర్యటన



పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

మాజీ మంత్రి,అనకాపల్లి ఎమ్మెల్యే,జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణతాల రామకృష్ణ ఈ నెల 14న పాడేరులో పర్యటించనున్నారని పాడేరు జనసేన పార్టీ నాయకులు లంకెల విశ్వేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించు కుంటారని అయన తెలిపారు. అనంతరం పాడేరు వై అర్ ఫన్షన్ హాలులో కొణతాల రామకష్ణ అభిమానులు, కార్యకర్తలతో అభినందన సభ ఏర్పాటు చేస్తున్నామని కావునా ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని జన సేన పార్టీ నాయకులు లంకెల విశ్వేశ్వరరావు పిలుపు నిచ్చారు.

## ఎమ్మెల్యే రేగం మత్స్య లింగంకు జిసిసి డిఎం శుభాభినందనలు



అరకులోయ, జూలై, 11, ప్రభాతవార్త

అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం కు గురువారం గిరిజన కార్పొరేషన్ సంస్థ డివిజనల్ మేనేజర్ సింహాచలం పుష్పగుచ్ఛం అందించి తన శుభాకాంక్షలు తెలియజేశారు. అరకులోయ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న జి సి సి డివిజనల్ మేనేజర్ సింహాచలం శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సహకార సంస్థ పురోభివృద్ధికి సహకారం అందించాలని సింహాచలం కోరారు. సింహాచలం తో పాటు అకౌంటెంట్ కొండబాబు ఇతర సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఎలమంచిలి,జూలై, 11, ప్రభాతవార్త

నేడు 33/11కె.వి ఎలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి ఎలమంచిలి టౌన్-11 పరిధిలో ఫీడర్ లైన్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణములోని క్రింది ప్రాంతాలలో ధర్మవరం, సిపి పేట, కాకివాని వీధి,కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆపరేషన్) కె రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## మొక్కలు ఎదుగుదలకు బీజా అమృతం తయారీ



గొలుగొండ జూలై, 11, ప్రభాతవార్త

మండలలో ముంగర్లపాలెం, సిహెచ్‌జనాగాపురం గ్రామాలలో రైతులతో సామూహికం గా బీజామృతం తయారు చేయించారు. బీజామృతం ఉపయోగాలు రైతులకు వివరించారు. మొలక శాతం బాగా వస్తుందని,తెగుళ్లు రావని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి, సిబ్బంది పావని, బుచ్చమ్మ, పార్వతి, గంగ రైతులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

గోదావరి శభరి నదులకు రానున్న వరదల పట్ల అన్ని శాఖలు అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, వరదలకు సంబంధించి ఐదారు రోజుల ముందుగానే సమాచారం వస్తుందని అవసరమైన సామగ్రిని, మేన్ పవర్ ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన రేషన్ సరుకులు ముందుగానే పంపిణీ చేయాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రం వద్ద వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు సిద్ధం చేయాలన్నారు. వరదలు తగ్గిన తరువాత చేపట్టవలసిన కార్యక్రమాల గూర్చి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఏటపాక, విఆర్ పురం, చింతూరు, కూనవరం తహసిల్దార్లు, ఎంపిడిఓలతో మాట్లాడి వారి ప్రణాలికలను, వారి అవసరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. జేసి భావన వశిస్ట్, చింతూరు పిఒ, చింతూరు ఎఎస్పి మహేంద్ర రెడ్డి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ పిఒలు సూరజ్ గనోరే, వి. చైతన్య, చింతూరు ఎఎస్పి, ఆర్ అండ్ బి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, అగ్నిమాపక, నీటి సరఫరా అధికారులు, నాలుగు ముంపు మండలాల తహసిల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు జన్మదిన వేడుకలు...

ఎలమంచిలి,జూలై, 11, ప్రభాతవార్త

పట్టణములోని వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు గురువారం కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ కన్నబాబు రాజు రాజకీయ ప్రస్తావన విశేషమైనది అన్నారు. మాజీ ఎంపీపీ. జడ్పిటిసి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య ద్వారా మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఏకైక వ్యక్తి కన్నబాబురాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కర్రి శివా. మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు. ఏ.గుప్తా. కౌన్సిలర్లు దూది నరసింహమూర్తి. పిట్ట సత్తిబాబు. డి .అచ్యుతరావు. నాయకులు కొల్లి త్రినాధరావు. కొట్టారు కొండబాబు. పడాల శ్రీను. రాజాన శ్రీను. డి.కుమార్. కోడిగుడ్డు రమణ. అంకిరెడ్డి నరసింహారావు. మోహన్. గోపి పాల్గొన్నారు.

## రైతు బజారులో సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు



గాజువాక, జూలై, 11,ప్రభాతవార్త

జీవీఎంసీ 66వ వార్డు, కైలాష్ నగర్ మహిళా రైతు బజార్లో గురువారం నిత్యవసర వస్తువులు పేదలకి అందుబాటులో సరసమైన ధరలకు విక్రయించటం ప్రారంభించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 66వ వార్డ్ తెదేపా నాయకులు గోమాడ వాసు పాల్గొన్నారు.. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు తెదేపా కార్పొరేటర్లు,తెదేపా నాయకులు,వినాయక హౌస్ ఓనర్ హెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రైతు బజార్ విక్రయ దారులు,వినియోగదారులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో 2(ఎ)గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యాన ఎన్‌సిసి బి సర్టిఫికెట్ ప్రదానం



మాధవధార, జూలై, 11, ప్రభాతవార్త

స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో (యన్.సి.సి) బి. సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. ఈ సంవత్సరం(2024) మార్చ్ నెలలో జరిగిన (యన్.సి.సి)బి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత అయిన సీతం(20), సత్య(30),ఉమాభారతి(20) క్యాడట్స్ కు యన్.సి.సి 2(ఎ)గర్ల్స్ బెటాలియన్ స్టాఫ్ డీ.ఎస్ బొడలే (ఎస్. యమ్ )గారి ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతం కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణ రావు, సీతం ప్రిన్సిపల్ డాక్టర్ రామమూర్తి ,డీన్ డాక్టర్ నరేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి,సత్య డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. సాయి దేవమణి, ఉమాభారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్ ,సీతం కళాశాల లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్. ప్రశాంత్, సి. ఎస్.ఓ.కే. సత్యనారాయణ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాధవధార, జూలై, 11, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్, 11కెవి మధురవాడ ఫీడర్ పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపువేస్తున్నామని ఆపరేషన్ జోన్ 3 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు, తెలిపారు. మధురవాడ, రేవళ్ల పాలెం, చంద్రం పాలెం, NGGO కాలనీ, వుడా కాలనీ, భగవాన్ దాస్ కాలనీ, ఎం ఎస్ ర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉందని చెప్పారు. అలాగే కొమ్మాఆది సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవి సేవానగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తము శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు ఈ ప్రాంతంలో కొమ్మాది జంక్షన్, శ్రీనివాసనగర్, సాయిరాం కాలనీ, జి సి సి లేఔట్, టీచర్స్ లేఔట్, హౌసింగ్ బోర్డు కాలనీ, అమరావతి కాలనీ, సూర్యా పేపర్, డ్రైవర్స్ కాలనీ (సాయిరాం కాలనీ), వెంకట్ నగర్ ఎస్సీ కాలనీ, మాస్టర్ స్కూల్ ఏరియా, డిఆర్‌కె టౌన్షిప్, అన్నంరాజు నగర్, అష్టలక్ష్మీ టెంపుల్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని చెప్పారు.

## సత్య కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



మాధవధార, జూలై, 11, ప్రభాతవార్త

స్థానిక తోట పాలెం లో ఉన్న సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎం శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ. బి. సూర పు నాయుడు, ఎన్ సి సి ఆఫీసర్ శ్రీ. ఎం. ఉదయ్ కిరణ్, అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ ఆంగ్లేయ రచయితలు జంపాల హరి, అమితావ్ గోష్ జయంతి



పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఆదేశాల మేరకు ఇంగ్లీష్ విభాగం వారి ఆధ్వర్యాన గురువారం భారతీయ ఆంగ్లేయ రచయితలు జంపాల హరి, అమితావ్ గోష్‌ల జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంగ్లీష్ విభాగాధిపతి పి.కోటేశ్వరరావు ఇంగ్లీషుపై అవగాహన కల్పించారు. మరో ఆంగ్ల అధ్యాపకులు జి.భాస్కర్ రావు ఈ రచయితల జయంతిని పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్ర పై విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎన్ రసూల్ ,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వి.రమేష్ బాబు ఆంగ్ల అధ్యాపకులు కె. నిర్మల,జి.గౌరీశంకర్రావు,పి. సౌజన్య, పి.సుమిత్ర యువరాజ, వి.శంకర్రావు జి. గోవిందరాజ్, సిహెచ్ అచ్యుత్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పెదబయలు, ముంచంగిపుట్టు, హుకుంపేట మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

ఈ నెల 12 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ లైన్లో చెట్లు కొమ్మలు తొలగించడం మరియు సబ్ స్టేషన్ మరమ్మతుల నిమ్మితం పెదబయలు, ముంచంగిపుట్టు మరియు హుకుంపేట మండలంలోని బాకూరు మరియు అడ్డుమండ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పాడేరు విద్యుత్ శాఖ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.ఎం.అప్పారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## జీకేవీధిలో రసవత్తరంగా సాగిన సర్వసభ్య సమావేశం

### పలు శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎంపీటీసీలు సర్పంచులు



గూడెం కొత్తవీధి, జూలై, 11, ప్రభాతవార్త

మండలంలో ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు శాఖల పనితీరుపై అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యంపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు.విద్యా విధానాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని మారుమూల ప్రాంతాల పాఠశాలలకు ఉపాధ్యాయులు సరిగ్గా హాజరు కావడం లేదని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు అధికారులపై విరుచుకుపడ్డారు. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ విద్యుత్ అందించే వారిని, ఆ బ్యాటరీలు మాయం చేసిన వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలేవి చేపట్టడం లేదని దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ విద్యుత్ శాఖ మండల అధికారిని ప్రశ్నించారు. పాఠశాలలకు సక్రమంగా బియ్యం సరఫరా జరగడంలేదని పూర్తిస్థాయి బియ్యం పంపిణీకి గిరిజన సహకార సంస్థ అధికారులు చర్యలు చేపట్టాలని గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ అధికారులను కోరారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి మాట్లాడుతూ గంజాయి సాగుకు ప్రజలు దూరంగా ఉండాల్లన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, మండల విద్యుత్ శాఖ అధికారి ప్రభాకర్ రావు, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పి ఆర్ జె ఈ జ్యోతి బాబు,ప్రకాష్, ఏపీఓ అప్పారావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ, ఏటిడబ్ల్యూఓ జయలక్ష్మి,వైద్యాధికారులు, కార్యదర్శులు, సర్పంచులు, వైస్ ఎంపీపీలు ,ఎంపీటీసీలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణకు కృషి చేయాలి



గాజువాక, జూలై, 11,ప్రభాతవార్త

జనాభాను నియంత్రించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని సెయింట్ ఆన్స్ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు బి.పి.రాజు అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో సాంఘిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన జనాభా దినోత్సవ నిర్వహించారు.సమావేశంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయా దేవి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు తులసి ఇతర అధ్యాపకులు సలోమి, శిరీష తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారందరినీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

## కట్టడాలు కూల్చివేత



దుంబ్రిగుడ రూరల్ జూలై, 11, ప్రభాతవార్త

మండలంలోని అరకు సొంత బైలు గ్రామంలో అరకు పాడేరు ప్రధాన రహదారి సమీపంలో గల రోడ్డుకు ఇ రువైపులా నిర్మాణం చేస్తున్న దుకాణాన్ని, ఇళ్లను వైసీపీ నాయకులు ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు చటారి జానకమ్మ, స్థానిక సర్పంచ్ గుగ్గుడి శారద అధికారులు ఆదేశాల మేరకు వాటిని కూల్చివేయాలని నాయకులు ఆదేశించడంతో గురువారం కూల్చి వేస్తారు. వాటిని పరిశీలించిన సర్పంచ్ అధికారుల ఆదేశాల మేరకే కూల్చివేత తప్పదని ఆమె అన్నారు. చట్టమ్మా చుట్టం కాదని ప్రభుత్వ ఆదేశాల మేరకే చివేత తప్పదని అమీ అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్లు అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు మురళీమోహన్, వైసిపి నాయకులు సింహాచలం, చటారి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నేల బావిలో పడి రైతు మృతి



కసింకోట జూలై, 11, ప్రభాతవార్త

మండలంలోని పరవాడ పాలెం గ్రామానికి చెందిన కర్రి రాజు (48) బోరిబావిలో పడి మృతి చెందారు. రోజూ మాదిరిగానే గురువారం వచ్చాడు. ఈ క్రమంలో నేల బావి వద్దకు వచ్చి నీళ్లు తోడుతుండగా కాలు జారి పడిపోయాడు. మృతుడికి ఈత రాకపోవడంతో చనిపోయాడని భార్య పైడమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ శంకర్రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహానికి అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు

## నాలుగురోజులుగా చీకట్లోనే..

### చీకట్లో మగ్గుతున్న గోమంగి ప్రజలు మినీ గురుకులం విద్యార్థులు, ఆసుపత్రి: ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే గోమంగి ప్రజలు, మినీ గురుకుల విద్యార్థులు, గోమంగి ఆసుపత్రి లో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పెదబయలు మండలం గోమంగి పంచాయతీ గోమంగి ,కుమ్మర వీధి , డెంద్రెరాయి, గల్లేలు, సంతవీధి, సరియపల్లి కాలనీ, సావిడు మామిడి ఊబలా గారు, గోమంగి మినీ గురుకులం, ఆసుపత్రి, నాలుగు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని , విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే, గోమంగి ఆసుపత్రిలో వ్యాక్సిన్, తదితర మందులు పాడవకుండా ఉండాలి అంటే విద్యుత్ కరెంటు ఉండాలి కానీ నాలుగు రోజులుగా కరెంటు లేకపోవడంతో మందులు వ్యాక్సిన్లు పాడైపోయే పరిస్థితి ఉందనీ రాధా కృష్ణ ఆందోళన వ్యక్తం చేసారు విద్యుత్ అధికారులు లేకపోవడం పోవడం చాలా దారుణమన్నారు. తక్షణమే ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రపంచ జనాభాను తగ్గిద్దాం : డాక్టర్ జమాల్ బాషా పిలుపు



పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా లో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమల్ భాష మరియు మినుములు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సాయిశ్రీ ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వ ఏఎన్ఎం ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నుండి పాడేరు పాత బస్టాండ్ లోని అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు అందరూ నినాదాలు చేస్తూ అధికసంతనం వద్దే వద్దు, ఇద్దరు పిల్లలు ఇంటికి ముందు, చింతలేని కుటుంబం చిన్న కుటుంబం, ప్రపంచ జనాభాను తగ్గిద్దాం తగ్గిద్దాం. పెరుగుతున్న జనాభా తరుగుతున్న వనరులు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమల్ భాష మాట్లాడుతూ జనాభా పెరుగుదలపై వచ్చే ఇబ్బందులను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో గుల్లేలి సింహాద్రి ఎం.పి హెచ్ ఈ ఓ, వరలక్ష్మి హెచ్ వి, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీ గణేశ్వరి, సుజాత, శెట్టి నాగరాజు, కె. లక్ష్మణరావు, జే వి చలం, కృష్ణవేణి , బుజ్జి, నాగరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నేతల గృహ నిర్బంధం తగదు : పి.అప్పలనరస



పాడేరు, జూలై, 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖపట్నం పర్యటన సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గసభ్యులు పి.అప్పలనరస, జిల్లా నాయకులు వంతల దాస్ ను గృహ నిర్బందించడాన్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజా, ఆదివాసీ సంఘాలు ఖండించాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు నిచ్చింది. విశాఖపట్నం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు తిరిగి వెళ్లెవరకూ పాడేరులో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గసభ్యులు పి.అప్పలనరస, జిల్లా నాయకులు వంతలా దాస్ ను పాడేరు పోలిసులు గృహ నిర్బంధించారు. మఫ్టీలో వచ్చి ఉదయం నుండి ఇంటి నుంచి కదలనివ్వకుండా పోలీసులను ప్రభుత్వం ఉంచింది. ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి . అప్పలనరసన్న మాట్లాడుతూ అరకు ఎన్నికల సభలో తెలుగుదేశం పార్టీ అధినేతగా నారా చంద్రబాబు నాయుడు జి. ఓ నెంబర్ 3 రిజర్వేషన్ పునరుద్దరణ చేస్తామని హామీచ్చారు. కానీ హామీ అమలుచేయకుండానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల ఆదివాసీ నిరుద్యోగులు, ఉద్యోగులల్లో తీవ్రమైన ఆందోళనకు గురిఅవుతున్నారని ఇదే విషయాన్నీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వారికీ గతంలో తెలియజేశామని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఆదివాసీ ఉద్యమ నాయకులను సంఘవిద్రోహ శక్తుల్లా ప్రభుత్వం చూడటం తగదని, ఇటువంటి నిర్బంధం భవిష్యత్ ప్రజాస్వామ్య రక్షణకు విఘాతంగా మారనుందని అయన పేర్కొన్నారు. అలాగే విశాఖపట్నంలోని డెక్కాన్ క్రానికల్ కార్యాలయంపై టీడీపీ విద్యార్థి విభాగం , టీడీపీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోందనీ అప్పలనరస ఆన్నారు. ఈ తరహా దాడులను నియంత్రించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అప్పల నర్స హెచ్చరించారు..

## భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహాయం



అడ్డతీగల, జూలై, 11, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం రాయపల్లి పంచాయతీ వంగలమడుగు గ్రామంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుడైన పర్షిక వెంకటేశ్వర్లకు వినాయక తాపీ పనివాళ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. పర్షిక వెంకటేశ్వర్లు కు తీవ్ర అనారోగ్యం వలన ఆపరేషన్ జరిగిందని ఇక మీదట పనిచేయడానికి వీళ్లదని డాక్టర్లు నిర్ధారించారని తగినంత విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు తెలిపారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ వినాయక తాపీ పనివార్ల సంక్షేమ సంఘం కార్మికుల ఆధ్వర్యంలో రూ.5000 లు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్లల సురేష్, తలారి శ్రీను, లింగం పెదకాపు, చింతోజి వెంకటేశ్వర్లు, చాగంటి ఆది బాబు, ఇంజరపు రాజు, అశోక్, గోపి, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అరకులోయ, జూలై, 11, ప్రభాతవార్త

అరకులోయ మండలం పరిధి లోని 33కేవీ బై 11 కేవీ సబ్స్టేషను నందు గల 11 కేవీ అరకు (అంజోడ) ఫీడెర్ పై 11 కేవీ లైన్ మరమత్తులు మరియు పిఎంఐ పనులు నేడు శుక్రవారం నాడు చేపడుతున్నట్లు ఏపీ ఏపీఈపిడీసీఎల్ పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఎం అప్పారావు తెలిపారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పనులు కారణంగా నేడు ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. దీనివలన మండలంలోని పానిరంగని, , నీసనిగూడ , రవ్వలగూడ , కరసాలిగూడ, ఆర్ డుంబ్రిగుడ మరియు అరకులోయ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని చెప్పారు . విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖా తో సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



అరకులోయ, జూలై, 11, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ ఆదేశాల మేరకు, కళాశాలకు చెందిన పొలిటికల్ సైన్స్ నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ జనాభాను అదుపు చేయడం ద్వారా భవిష్యత్తులో మానవాళి మునగడకు సుస్థిరతను సాధించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు ధర్మారావు, డాక్టర్ లక్ష్మి , ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ కేంద్ర ఉక్కు మంత్రులకు వినతి



గాజువాక, జూలై, 11,ప్రభాతవార్త

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రివర్యులు హెడ్.డి కుమారస్వామికి , కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మని విశాఖ విమానాశ్రయంలో కలసి గురువారం ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సెయిల్ డైరెక్టర్ కాశీరాజు,గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , బొత్స దిలీప్ , వంశీ తదితరులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్ లో కలిపి ఆదుకోవడంతో పాటు , కర్మాగారం కోసం భూములు ఇల్లను కోల్పోయిన 8,300 మంది నిర్వాసితులకు 500 గజాల స్థలం లేదా 25 లక్షల రూపాయల నగదు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసామని అన్నారు. దీనిపై కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసరాజు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఉక్కు కర్మాగారానికి మంచిరోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తంచేసారు.

## శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘం

కొత్తవలస, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని మంగళపాలెంలోని శ్రీగురు దేవ చారిటబుల్‌ట్రస్టు సేవలు అమోగనీయమని హాస్యనటులు బ్రహ్మాశంకర్‌నారాయణ అన్నారు. గురువారం ట్రస్టు ఆద్వర్యంలో ఎన్ఐఎల్‌డి కోల్‌కటా వారి సహకారంతో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఈస్టుగోదావరి, వెస్ట్‌గోదావరి, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలు నుంచి వచ్చిన సుమారు వంద మంది దివ్యాంగులకు పైగా కృత్రిమ అవయవాలు కాలిఫర్స్ మోటారు ట్రైసైకిల్స్, మన్యువల్ ట్రైసైకిల్స్, వెల్పేర్స్ చెవిటి మిషన్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్యబ్రహ్మ శంకరనారాయణ మాట్లాడుతూ శ్రీ గురుదేవ చారిటబుల్ సేవలు అమోఘనీయమని ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు సేవలు వెలకట్టలేమన్నారు. ఈ ఆర్యక్రమంలో నీల్డ్ టీమ్ సభ్యులు, ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, ట్రస్టు వైస్ చైర్మన్ డాక్టర వి.ఫణీంద్ర, శ్రీ గురుదేవా హాస్పిటల్ బృందం, ట్రస్టు బృందం పాల్గొన్నారు.

## రైతుబజార్లో తక్కువ ధరకే సరకులు : మంత్రి సంద్యారాణి

సాలూరు, జూలై 11 ప్రభాతవార్త :



సీఎం చంద్రబాబు పేద ప్రజలకు అందుబాటు ధరలో రేషన్ సరుకులు ఉండాలని సంకల్పంతో రాష్ట్రంలో రైతుబజార్లు అలాగే పెద్ద సంస్థగత రిటైల్ దుకాణాలు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా గురువారం ఉదయం పట్టణ చిన్నబజార్‌లో కిరణా వర్త కసంఘం ఇంకా రిటైల్ మర్చంట్ వ్యాపారస్తులు సంయుక్తంగా రైతుబజార్ ఏర్పాటు చేయగా రాష్ట్ర మహిళా, శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిత్యవసర ధరలు ప్రతి నెల పెంచడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడే వారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అలా జరగకుండా ఒక నిర్ధిష్టమైన ప్రణాళిక రూపొదించి ప్రతి ఊర్లోను గ్రామాల్లోని ఇలాంటి రైతుబజార్ అలాగే పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాలు ఏర్పాటు చేయడంతో పేద ప్రజలకు ధరలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. నిమ్మాది చిట్టి, కోణిశి చిన్ని, కారపు చంద్ర, ప్రెసిడెంట్ అరిశెట్టి శ్రీనివాస్, గుప్తా, రవ్వాశ్యామ్ బంగార్రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ ఓక్ జూబ్లీ వేడుకలు

గరివిడి, జూలై 11 ప్రభాతవార్త :



ఏపిటిఎఫ్ ఆవిర్బావ చెందిన 80 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఓక్ జూబ్లీ వేడుకలు అక్టోబర్‌లో విజయనగరం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్ పెడరేషన్ జిల్లా గౌరవాధ్యఓఉడు మీసాల వెంకటరమణ, ఐపీయూ ఉపాధ్యాయుడు యజ్జిపురపు సత్యం వెల్లడించారు. అలాగే 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు అదే వేదికగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. గరివిడిలో మహాసభలుకి సంబందించి నిర్వహించిన సభలో మీసాల, యజ్జిపురపు మాట్లాడుతూ మండలంలోగల అన్ని పాఠశాలలు సందర్శించి సభ్యత్వ నమోదు, నిధులు సేకరణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఉపాధ్యాయులు సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడే ఎపిటిఎఫ్ జూబ్లీ ఉత్సవాలు విజయవంతానికి విరివిగా విరాళాలు అందివ్వాలని వారు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు సమస్యలుపై మహా సభల్లో డాక్యుమెంటేషన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి ఏ.వి శ్రీనివాస్, నాయకులు జగన్నాథరావు, ఈశ్వరరావు, డి.అప్పన్న, ఎందువ జయప్రకాస్, ఎం.రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు చర్యలు

పాచిపెంట, జూలై 11 ప్రభాతవార్త :



పత్తి వంట నలబై రోజుల లోపు వయస్సున్నప్పుడు కాండంపై మోనోక్రోటోపాస్ 1.4 లేదా ఇమ్మిడా క్లోప్రిడ్ 1.20 నిష్పత్తిలో నీటిలో కలిపి కాండంపై పూత పూసినట్లయితే తక్కువ ఖర్చుతో రసం పీల్చు పురుగులను సమర్థవంతంగా నివారించకోవచ్చని వ్యవసాయశాఖ ఏ.డి మధుసూధనరావు అన్నారు. మండలంలో మాతుమూరు గ్రామంలో గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పత్తి క్షేత్రంలో కాండంపై పూత పూసే విధానాన్ని రైతులకు వివరిస్తూ మనోక్రోటపాస్ ముందు ఒక పాళ్లలో నాలుగు పాళ్ళు నీళ్ల కలిపి, ఇమిడా క్లోప్రీడ్ మందును ఒక పాళ్ల నీటిలో కలిపి ఒక చిన్న కర్ర పుల్లకు చివరన దూది కట్టి దానిని నీటిలో ముంచి నేల నుంచి మూడవ బాగంపైన మొక్క శాఖలుగా విడిన దగ్గర మందును పూత పూసినట్లయితే మందు కణజాలం ద్వారా మొక్కలోనికి పీల్చుకోబడి 20 రోజులు వరకు రసీం పీల్చు పురుగులను నివారిస్తుందని తెలిపారు. మొక్కపై నల్ల చీమలు కనిపిస్తే పేను బంక చినన దోమ ఆశించినట్లుగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బంటు దినేష్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

బలిజిపేట, జూలై 11 ప్రభాతవార్త :



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం బలిజిపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో ఎంపిడివో ఎస్.రమేష్‌నాయుడు, ఎంఈవో 1 సామల సింహచలంలు ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్, ప్రధాన రహదారి మీదుగా విద్యార్థులు, ఉదో ్యగులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం నిర్వహించారు. ర్యాలోల జనాభా నియంత్రణ పద్ధతులు, నివారణ చర్యలకు సంబందించిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. పరిమిత కుటుంబంతో సంతోషంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ హెచ్.ఎం పి.శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సిఆర్‌ఎంటిలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు తోటపల్లి దేవస్థానం హుండీ లెక్కింపు

గరుగుబిల్లి, జూలై 11 ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానాల హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి దేవదాయ దర్మదాయశాఖ ఉన్నతాధికారులు, గ్రామ పెద్దలు సమక్షంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి పర్యవేక్షణలో జరిపేందుకు నిర్ణయించమైంది. కాబట్టి ఆసక్తిగల భక్తులు సేవకులు ఈ కార్యర్యక్రమంలో పాల్గొనాలని ఈవో వి.సూర్యనారాయణ తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు -ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, జూలై 11 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. గురువారం ఎస్.కోటలోని రైతు బజారులో బియ్యం, కందిపప్పు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక కూటమి ప్రభుత్వం నిర్ణయించిన ధరల్లోనే నిత్యావసర సరుకులు రైతు బజారులో అందు బాటులోకి రానున్నాయన్నారు. మార్కెట్‌లో నిత్యావసర సరులు ధరలు ఎక్కువగా ఉంటే రైతు బజారు పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాలు వద్ద నిత్యావసర సరులు ధరలు తక్కువగా ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో ఇకపై నిత్యావసర సరుకులు ధరలు ఇష్టానుసారంగా పెరగడం వంటివి జరగవన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమికు చెందిన టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాచిపెంట, జూలై 11 ప్రభాతవార్త :

మూడు పంచాయతీల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నాం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సింహచలం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొటికిపెంట, కొత్తవలస, కోడి కాలవలస, గరేళ్ళవలస, మిర్తివలస విద్యుత్ సరఫరా నిలిపవేస్తున్న ఆయన తెలిపారు. గ్రామస్తులు, రైతులు తమతో సహకరించాలని ఆయన కోరారు.

## సాధారణంగానే సాగిన మండల సమావేశం

రామభద్రపురం, జూలై 11 ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ క్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సాదారణ సర్వసభ్యసమావేశం గతంలో లోగానే సాధారణంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే బేబినాయన హాజరవుతారని తెలుగుదేశంపార్టీ ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గురువారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మామిడివలస ఎంపిటిసి సభ్యుడు మడక తిరుపతినాయుడు మాట్లాడుతూ రామభద్రపురం జిల్లాపరిషత్ ఉననత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ప్రజా ప్రతినిదులకు తగిన గౌరవం ఇవ్వడం లేదని, మరి ఆ పాఠశాలలో కుర్చీలుక ఊడా లేవంటునానరని ధ్వజమెత్తారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు జూనియర్ కళాశాల మంజూరైనప్పటికీ అద్యాపకులు లేని కళాశాల ఎందుకని ప్రశ్నించారు. రావివలస సర్పంచ్ కుమారి మాట్లాడుతూ మూల శిలగాం పాఠశాల కోసం ఎన్ని సమావేశాల్లో అడిగిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ అభివృద్ధి అధికారిణి సి.హెచ్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వత్మ, మండల తహశీల్దార్ ఆకుల సులోచరాణి, పంచాయతీరాజ్ డీఈఈ అప్పారావు, వ్యవసాయ అధికారి వెంకటయ్య, హౌసింగ్ డీఈఈ పలగర అప్పయ్య, అరికతోట స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారులు, వెటర్నరీ అధికారులు, ఉపాధి హామీ పథకం ఎపిఒ త్రినాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

కొత్తవలస, జూలై 11 ప్రభాతవార్త :



పిహెచ్‌సి వియ్యంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం విద్యార్థినిలచే పిహెచ్‌సి సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ బి.సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రకమం ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభా వల్ల విద్య, వైద్యం పేదరికం, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎస్.జగదాం, హెచ్.వి పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, జూలై 11 ప్రభాతవార్త :



జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే కోళ్ళలలికుమారి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. గురువారం భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే కోళ్ళ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే లోకం మాధవి

భోగాపురం, జూలై 11 ప్రభాతవార్త :



జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే లోకం మాధవి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. గురువారం భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే లోకం మాధవి ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఏడుగురు అమ్మాయిలు ఎంపిక

కురుపాం, జూలై 11 ప్రభాతవార్త :




ట్రిపుల్ ఐటి ఫేజ్-1 ఫలితాల్లో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఐదుగురు మోడల్ స్కూల్లో ఇద్దరు అమ్మాయిలు ఎంపికై అత్యుత్తమ ఫలితాలు సాధించారు. గురువారం విడుదలైన వీటిలో అమ్మాఇయలు వారి హవా చాటుకున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటికి వడ్డి అనూష, బిడ్డిక బావన, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి సాలూరు స్వాప్నిక, గ్రంది కృష్ణాజ్యోతి, ఒంగోలు ట్రిపుటల్ ఐటికి అలిబిల్లి గాయత్రి ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయులు తోట శంకరరావు తెలిజేశారు. అలాగే కురుపాం మోడల్ స్కూల్‌లో యోషిత జనసేన ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 2వ జాబితాలో ఎన్‌సిసి కోటా కింద మరికొందరు ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు హెచ్.ఎం తెలిపారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అభినందనలు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

సాలూరు, జూలై 11 ప్రభాతవార్త :

సాలూరు మండలంలో ఉన్న పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ అధికారి వి.వి.కిశోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో జీగిరాం, మామిడిపల్లి, గంగన్నదొర వలస, గ్రామాల విద్యుత్ లైన్లు మరమ్మతుల చేయడం అలాగే కరెంటు తీగలపై ఉనన కొమ్మలు సిబ్బందితో తొలగిస్తున్నామన్నారు. కాబట్టి ప్రజలు, రైతులు సహకరించాలన్నారు.

## ఐఐటిలో సత్తా చాటిన అజ్జాన పాఠశాల

బలిజిపేట, జూలై 11 ప్రభాతవార్త :




జడ్పీహెచ్ఎస్ అజ్జాడలో ఇద్దరికి ఐఐటి సీట్లు రావడం జరిగింది. చింతా మేఘన, నూజీవీడు ఐఐటిలో, పరిశర్ల ఉమామేశ్వరి శ్రీకాకుళ: ఐఐటిలో సీట్లు సంపాదించారు. వారికి పాఠశాల ప్రదానోపాధా ఉలు రౌతు సంఘం నాయుడు, పాఠశ్యాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## సీఎం దృష్టికి కురుపాం సమస్యలు

కురుపాం, జూలై 11 ప్రభాతవార్త :



30 ఏళ్ళ తరువాత కురుపాం శాసన సభను చేజిక్కించుకున్న కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. గురువారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ సందర్శించడానికి వచ్చిన సందర్భంగా ఆమె కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కురుపాం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహా నాయుడులకు మర్యాదపూర్వకంగా కలిసి కురుపాం నియోజకవర్గ సమస్యలను వివరిస్తూ కురుపాం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సీఎం చంద్రబాబుని కోరారు.

## పలు పీడర్లలో విద్యుత్ అంతరాయం

మక్కువ, జూలై 11 ప్రభాతవార్త

నేటి ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నాం మూడు గంటల వరకు 11 కె.వి మక్కువ హెడ్‌క్వార్టర్ పీడర్, 33 కె.వి మావుడి విద్యుత్ అంతరాయం కలుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.వి కిశోర్ వెల్లడించారు. మావుడి సబ్‌స్టేషన్ పరిధిలోగల మూడు ఫీడర్లు లైన్‌పై చెట్లు తీయుట, లైన్ మెంటినెన్స్ కోసం విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని మావుడి సబ్‌స్టేషన్ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## కార్యకర్తలు ఆవేశపడవద్ద ఆలోచించండి - చిన్నశ్రీను

బొబ్బిలి:జూలై 11ప్రభాతవార్త:



కార్యకర్తలు ఆవేశ పడవద్దు ఆలోచించండి అని జిల్లా వైఎస్ఆర్‌పార్టీ కన్వీనర్, జిల్లాపరిషత్ అద్యక్షులు మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) అన్నారు. గురువారం స్థానిక మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అద్యక్షతన నియోజకవర్గస్థాయి సమీక్షసమాదవేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, నాగుమండలాకు చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్బంగా చిన్న శ్రీను మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆలోచనవిధానంతో ప్రజలకు ఇచ్చిన హామీలు శత శాతం పూర్తి చేసిన ప్రలమనోభావంలో జయంచలేకపోయామని ప్రజాతీర్పును మనం తాచాతప్పకుండా పాటించాలని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం వచ్చి నెలరోజులు కాస్తుందని వారు చేస్తున్న పనులు చూసి మీరు ఆవేశ పడవద్ద 6నెలు సమయం ఓపిక పట్టండి రాష్ట్ర నాయకత్వం ప్రకరాం మనం నడుచు కొవాలని అన్నారు. మనకులీగల్ సెల్‌ఉంది కార్యక్తలకు ఓఆపదవస్తే మీవెంటమీమున్నామని బరోషా ఇచ్చారు. నిజమైన కార్యకర్తలు అంటేమీరు కార్యక్రమాన్ని ఇంతవిజయవంతం చేయడానికి మీయొక్క మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్నలనాయుడు, ఆయన సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడు మీద ఉన్న అభిమానమే అన్నారు. నెలరోజులలో బోగాపురం విమానాశ్రమం పరిశీలినకువచ్చారంటే మనం చేసి అభివృద్ధి చూడడానికే అన్నారు. 36శాతం పనులు చేపట్టాం 500మిగులు భూములు ప్రభుత్వానికి ఉంచామని గుర్తించాలని అన్నారు. ఉన్నపనులు వారు పూర్తి చేసి ఈప్రాంత అభివృద్ధి తొడ్పడాలని ఆశిస్తూన్నామని అన్నారు.ఈకార్యకర్_లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి బేబినాయన స్వాగతం

బొబ్బిలి:జూలై 11ప్రభాతవార్త:



రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విజయనగరంజిల్లా విచ్చేయుచున్న సందర్బంగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు సాదరంగా స్వాగతం పలికారు. గురువారం బోగాపురం విమానాశ్రమం పరిశీలినకు విచ్చేయు సందర్బంగా బోగాపురం వద్ద చంద్రబాబు నాయుడును కలసి పుష్ప గుచ్చాన్ని అంద జేసారు. అనంతరం ఆయనతో సమావేశంలో పాల్గొన్నారు.ఈప్రాంత సమస్యలుపైకూడా ఆయనవద్ద ప్రాస్తావించనట్లు ఆయన తెలియజేసారు.

## పాఠశాల నిర్వహణలో అలసత్వం వహించవద్దు

గుర్ల, జూలై 11 ప్రభాతవార్త :



పాఠశాల నిర్వహణలో అలసత్వం వహించకుండా మెరుగైన విద్యాప్రమాణాలు అందించాలని మండల విద్యాశ్యాఖాధికారి ఎం.శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండలంలో వల్లాపురం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముందుగా పిఎంశ్రీ కార్యక్రమం అమలుపై సమీక్షించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుకు పై ఆరా తీశారు. టాయిలెట్, తాగునీరు, భౌతిక అవసరాల ల్యాబ్, కెరేర్‌గైడ్ లైన్స్ అమలు తీరు తదితర అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా 64 మంది ఆరోతరగతి విద్యార్థులకు డిక్టనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి ఫలితాల్లో సత్తాచాటిన జడ్పీహెచ్ విద్యార్థులు

బాడంగి, జూలై 11 ప్రభాతవార్త :



ట్రిపుల్‌ఐటి ఫలితాల్లో బాడంగి జడ్పీహైస్కూల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ముగడ గ్రామానికి చెందిన చిరు వ్యాపారి కుమారుడు మాసాబత్తుల జై గణేస్ టెన్త్ ఫలితాల్లో 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి నూజీవీడు ట్రిపుల్‌కి ఎంపిక కాగా, బాడంగి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కుమారుడు మరడాన శివ 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. వీరిని పాఠశాల హెచ్.ఎం దత్తి సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఎం చంద్రబాబును కలిసిన రవిశేఖర్, ఆనంద్‌కుమార్

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త :



విమానాశ్రయం పనులు పరిశీలించేందుకు గురువారం భోగాపురం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నెల్లిమర్లకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గం టిడిపి పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు నేరుగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి చంద్రబాబునాయుడును సత్కరించారు. పార్టీ పరిస్థితులపై కొద్ది సేపు మాట్లాడారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త :



డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అర్బన్ మలేరియా అధికారి సురేష్ అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక రామతీర్థం జంక్షన్ ప్రాధమిక పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ నిల ్వ ఉన్న నీటిలోనే డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందుతాయని అన్నారు. నీఇటి తొట్టెలు, కుండ పెంకులు, టైర్లు, ట్యూబులు, కొబ్బరి బొండాలు తదితర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిలో ఈ దోమలు వ్యాప్తిచెందుతాయని ఆయన వివరించారు. ఈ తరహా నిల్వ నీరు లేకుండా పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్దులు ఈ విషయాలపై తల్లిదండ్రులకు కూడా వివరించాలని సూచించారు. ఈ సందర ్బంగా ఫ్లెక్సీ తో పలు అంశాలపై విద్యార్దులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు స్కిల్ డెవెలప్‌మెంటు శిక్షణ

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త :

నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న స్కిల్ డెవెలప్‌మెంటు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగంచేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ ఎన్.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విటి అగ్రహారం బిసి కాలనీలోనూ రెండు నేక్ శిక్షనా కేంద్రాలులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు 18 నుంచి 45 సంవత్సరాలు వయసు , కనీసం 8వ తరగతి విద్యార్హత ఉన్న ఆసక్తి గల అభ్యర్దులకు ఈ నెల 9వ తేదీ నుంచి సుమారు 2 లేదా 3 నెలలు పాటు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికేట్‌లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వివరాలకు 9398286654 నంబరకు సంప్రదించాలని ఆయన సూచించారు. అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనలర్, ఫీల్డ్ టెక్నీషియన్, ఎయిర్ కండిషనర్, హెల్పర్ ఎలక్ట్రిషియన్ తదతర కోర్సులపై శిక్షణ ఉంటుందని తెలిపారు

## ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో సత్తాచాటిన కొండములగాం మోడల్ స్కూల్ విద్యార్థులు

రణస్థలం, జూలై 11ప్రభాతవార్త



ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో కొండములగాం మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. గురువారం వెలువడిన ఫలితాల్లో 17మంది మోడల్ స్కూల్ విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. నూజవీడు ట్రిపుల్ ఐటీకి కె శిరీష, బి శ్రావణి, ఎ పూర్ణిమ, ఎమ్ హిమవర్షిణి, వి కిరణ్, సుఫియా షాహిన్, పి జ్యోతిర్మయి, జి యోగేశ్వరి, పి తనూష, కె జ్యోతి, ఎమ్ వనజాక్షి, సిహెచ్ నిరంజన్ ఎంపిక కాగా శ్రీకాకుళంలో ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీకి బి జ్యోష్న, సిహెచ్ కళ్యాణి, యు భవాని, ఒంగోలు ట్రిపుల్ ఐటీకీ ఎన్ కిర్తన, ఆర్‌కె వ్యాలి ట్రిపుల్ ఐటీకీ సిహెచ్ ప్రమీల ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటీలో సత్తాచాటిన 17మంది విద్యార్థులు కొండములగాం మోడల్ స్కూల్‌కు చెందినవారే కావడం ఈ అద్భుత ఫలితాలపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ అప్పలనాయుడు

రణస్థలం, జూలై 11ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులను పరిశీలించేందుకు గురువారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు విజయనగరం పార్ల మెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు.

## ట్రిపుల్ ఐటికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక

కంచిలి, జూలై 11 ప్రభాతవార్త



గురువారం విడుదలైన ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో కంచిలి మండలం డోలగోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఉప్పాడ రమేష్ తెలిపారు. గన్ని నిర్మల (నూజివీడు), రాజశ్రీనాయక్ (నుజివీడు), కదంబాల స్నేహ (శ్రీకాకుళం), కడియం కృష్ణవేణి (శ్రీకాకుళం), స్నేహ నేపాక్ (శ్రీకాకుళం) ట్రిపుల్ ఐటీ కళాశాలలకు ఎంపికయ్యారు. వీరి ఎంపికకు ఎంతగానో కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎంఎస్‌పల్లి ఏపీ మోడల్ స్కూల్ నుంచి కాయ సంధ్య, బల్లెడ జ్యోత్స్నవి, పిల్లి దీపక్, కర్తలి ప్రీతిలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుతో సిరిపురం మర్యాదపూర్వక భేటీ

### సిరిపురం తెలిపిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి

కొత్తూరు, జూలై 11 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడుతో గురువారం పాతపట్నం నియోజకవర్గ బిజెపీ నేత ప్రముఖ పారిశ్రామిక, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు విజయవాడలోని మంత్రి నివాసముంటున్న కరెన్సీ కాలనీలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ముందుగా సిరిపురం తేజేశ్వరరావు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాభినందనలు తెలిపారు. ఈ మేరకు పాత పట్నం నియోజకవర్గంలోని పలు సమస్యలను తేజేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎన్‌టిఆర్ కార్యాలయ వర్గాలు సమాచారం. సిరిపురం తేజేశ్వరరావు తెలిపిన సమస్యల పట్ల మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త




ద్విచక్ర వాహనం నడిపిన, వెనుక కూర్చున్న ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. గురువారం మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే చెడు ప్రభావాలపై జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత ఆధ్వర్యంలో కోటబొమ్మాళి న్యాయవాదాఉలు సంయుక్తంగా గ్రామంలో ర్యాలీని నిర్వహించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిరస్త్రానం స్వీయ రక్షణకు, కుటుంబ శ్రేయస్సుకు ముఖ్య సాధనమని, అదే విధంగా అకాల మరణాలు, రోడ్డు ప్రమాదాలు ద్వారా హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం అయితే వెంటనే వ్యక్తి మరణించడం జరుగుతుందని, దీని వల్ల ఒక కుటుంబం మొత్తం ఆ వ్యక్తిని కోల్పోయి తద్వారా కుటుంబం యొక్క అభివృద్ధి మొత్తం కుంటుపడుతుందని, ప్రమాదాలు ఎక్కువగా సంభవించడానికి అవకాశం ఉంది కనుక ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వారికి వారి కుటుంబానికి రక్షణ పొందే విధంగా ఉండాలని న్యాయమూర్తి తెలిపారు. అంతే కాకుండా మీ స్నేహితులకు సన్నిహితులకు, వారి ప్రాణ రక్షణ కొరకు హెల్మెట్‌లను బహుకరించండని, అది వారికి జీవితకాలం గుర్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణరావు, కార్యదర్శి తిరుమలరావు, సీనియర్ న్యాయవాదులు పూజారి వాసుదేవరావు, డి.నరసింహామూర్తి, వెలమల అప్పలనాయుడు, బి.ధర్మారావు, కె.మన్మధరావు, వై.వెంకటరావు, సిహెచ్.వెంకటరావు, కె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో మంచినీటికి అవస్థలు!

రాజాం, జూలై 11 ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘ పరిధిలో ప్రతిరోజు పంపిణీ చేసే మంచినీటి సరఫరాలో భాగంగా ఏదో ఒక సమస్యతో ప్రతిరోజు మంచినీటి సరఫరా జరగడం లేదు. ఇటీవల కొన్ని సాంకేతిక సమస్యల వలన ఒక నెల రోజుల పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లిన విషయం విధితమే. మళ్లీ ఇప్పుడు అదే తంతు. అధికారుల్లో చిత్తశుద్ధి కొరవ డంతో మంచినీటికి కరువుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మంచినీటి సరఫరా జరుగు తుందో లేదో తెలియని పరిస్థితిలో పట్టణవాసులు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. ఒక వేళ నీరు సరఫరా జరిగితే వచ్చే నీరు కూడా బురద నీరు వస్తుంది. క్లోరినేషన్ కూడా చేయడం లేదు. తరచూ ఏదో ఒక సమస్య చెప్పుకొస్తూ ప్రతిరోజూ మంచినీటి సరఫరా కావడం లేదంటూ పట్టణవాసులు మున్సిపాలిటీ అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

శ్రీకాకుళం, జూలై 11 ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని శారదా డిగ్రీకాలేజ్‌లో గురువారం కాకినాడ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ క్యాంపస్ జాబ్‌మేళాలో కోజెంట్, నిట్ అండ్ ఐసిఐసిఐ బా ్యంక్, డెక్కన్ కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిబి, స్పందన, ఆల్‌స్టామ్ డెక్సాన్, హోండాయ్ మోబీస్ అండ్ రాక్స్‌మెన్ కంపెనీలు వివిధ స్థాయిల్లో ఉద్యోగాల ఎంపికను నిర్వహించగా కోజెంట్ నందు 12, నీట్ అండ్ ఐసీఐసీఐ బ్యాంక్ నందు 15, డెక్కన్ కెమికల్స్ నందు 6, హెడ్‌డిబి నందు 16, స్పందన నందు 16, డిక్సాన్ నందు 24 మంది మరియు రాక్స్‌మెన్ నందు 8 మంది ఎంపిక కాగా శారదా డిగ్రీ కళాశాల విద్యార్థులు 34 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మరియు వ్యవస్థాపకులు జె.పురుషోత్తమరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ జె.పురుషోత్తమరెడ్డి, ఒప్పంగి గ్రామ సర్పంచ్ చల్లా రవికుమార్, వికాస సంస్థ ప్రతినిదులు ఎన్.పవన్‌కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పశుగ్రాసంపై రైతులు ఆసక్తి చూపండి

### పశువైద్యాధికారి చైతన్య శంకర్

వీరఘట్టం, జూలై 11 ప్రభాతవార్త



పశుగ్రాసంపై రైతులు ఆసక్తి చూపాలని, తద్వారా ఆర్థికంగా లాభాలు పొందాలని వీరఘట్టం పశువైద్యాధికారి పి.చైతన్య శంకర్ రైతులకు పిలుపునిచ్చారు. గురువారం పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా మండలంలోని దశమంతపురం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా మంచి నాణ్యమైన పశుగ్రాసాన్ని పెంచడం వల్ల పశువులు ఆరోగ్యంతో పాటు జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుందని ఆయన అన్నారు. అలాగే పశుగ్రాసాన్ని సంవత్సరం అంతా ఉపయోగిస్తే దాణా ఖర్చు కూడా బాగా తగ్గుతుందని దీని ద్వారా రైతు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని ఆయన అన్నారు. పశుగ్రాసాన్ని పెంచడంలో కూడా మెలకువలను రైతులకు వివరించారు. ప్రతి రైతు పశుగ్రాసాన్ని పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## మా మండల సమస్యలు పరిష్కరించండి

కంచిలి, జూలై 11 ప్రభాతవార్త



కంచిలి మండలంలోని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌ను కోరారు. కంచిలి మండలంలో డిగ్రీ కాలేజీ, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అంపురం, ఘాటి ముకుందాపురం ఆర్‌అండ్‌బి రోడ్డు మరమ్మతులు చేయించాలని, అలాగే పోలేరు గ్రామానికి రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు.

## డిజిటల్ చెల్లింపుల పట్ల అమెజాన్ హౌ అర్బన్ ఇండియా పేస్ నివేదిక

టెక్కలి, జూలై 11 ప్రభాతవార్త

నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపుగా భారతదేశం పెంపొందించబడిన మార్పును వెల్లడిస్తూ కియర్నీ ఇండియా అమెజాన్ పే ఇండియా హౌ అర్బన్ ఇండియా పేస్ నివేదికను విడుదల చేశాయి. చెల్లింపు ప్రాధాన్యతల్లో పెద్ద మార్పు కలిగిందని 120 పట్టణాలు, 6వేలుకి పైగా వినియోగదారులు, వెయ్యి వ్యాపారాలు ఆధారంగా చేసిన ఈ సమగ్రమైన అధ్యయనం వెల్లడించింది. ఆన్‌లైన్ కొనుగోళ్ల కోసం డిజిటల్ చెల్లింపులకు 90 శాతం రెస్పాండెంట్స్ మద్దతు చేయగా, సుమారు సగం మంది ఆఫ్‌లైన్ స్టోర్స్‌కు ప్రాధాన్యతనిచ్చారు. ఈ పెను మార్పును గుర్తిస్తూ భారతదేశపు వ్యాపారులు వేగంగా స్వీకరించారు. హౌ అర్బన్ ఇండియా పేస్ నివేదిక ఒక శంఖారావం, సమ గ్రమైన సురక్షితమైన భవిష్యత్తు ప్రూఫ్ డిజిటల్ చెల్లింపుల ఆవరణ వ్యవస్థను రూపొందించడానికి సహాయపడుతుందని షశ్వత్ శర్మ, భాగస్వామి, ఫైనాన్షియల్ సర్వీసెస్ లీడ్, కియర్ని ఇండియా చెప్పారు.

## పెద్దలక్ష్మీపురం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం

పాతపట్నం, జూలై 11 ప్రభాతవార్త



పాతపట్నం మండలం పెద్ద లక్ష్మీపురం పంచాయతీ మరియు గ్రామంలో సర్పంచ్ అన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రజలందరు చికిత్సలు చేయించు కున్నారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించి మందులు వాడితే ఎటువంటి సమస్య అయినా నయం అవుతుందని సర్పంచ్ చెప్పారు. ఈశిబిరంలో గ్రామ ప్రజలు పాల్గొని వారికి ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెపు ఉమామహేశ్వరరావుతో పాటు నాయకులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ మరియు అధికారులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పనులు ప్రతిపాదనలు రద్దు చేయండి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీలు సుమారు 17 కొత్త పనుల ప్రతిపాదనలను రద్దు చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్స్‌తో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ గతంలో చేపట్టిన పాత బిల్లులకు డబ్బులు చెల్లించి కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికా రులకు రవికుమార్ ఆదేశించారు. గతంలో ఏడు సంవత్సరాల కిందట పైప్‌లైన్ పనులకు నిధులు మం జూరు చేయలేదని, సదరు ఆ కాంట్రాక్టర్ ఇంత వరకు బిల్లులు చెల్లించకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ శ్రీకాకుళం చాలా టెండర్లు వేయడం జరిగిందని ఇంతకు ఆ కాంట్రాక్టర్ ఉన్నారా లేరా కాకపోతే ఏ బినామి దీనిపై పూర్తి నివేదిక తనకు అందజేయాలని అన్నారు. అలాగే వి.షన్ముఖరావు, అమ్మాజీ కనస్ట్రక్షన్, బొర్రంపేట వారిచే పలు కాంట్రాక్టు పనులు చేపట్టం జరిగిందని వారి తాలుకా నివేదిక తనకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రవి, ఏఈ అప్పలనాయుడు, టిపిఎస్ హెచ్.వి.సత్యనారాయణ, నాయకులు తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, ఎస్.మురళిరావు, కూన అప్పలనాయుడు, దవళ అప్పలనాయుడు, జీడి ప్రసాద్, బొడ్డేపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సంతబొమ్మాళి విద్యార్థులు

సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని సంతబొమ్మాళి, దండుగోపాలపురం, బోరుభద్ర నౌపడ ఉన్నత పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని హెచ్‌ఎం బరాటం కామరాజు తెలిపారు. వీరిలో సాదు దేవి, తంగి జగదీష్‌లో నూజివీడుకు ఎంపిక కాగా, ఎడ్ల తేజ, సాదు మానస, పందిరి ఉమా, బల్ల హర్షిత, గున్న కీర్తి, గుంటముక్కల సూర్య శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి ఎంపికయ్యారని హెచ్‌ఎం తెలిపారు. అలాగే దండుగోపాలపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని హెచ్‌ఎం కోత చైతన్య తెలిపారు. వీరిలో అప్పిని కీర్తన నూజివీడు, అలజంగి షన్ముఖ ప్రియ శ్రీకాకుళం, వాడరేవు భూమిక శ్రీకాకుళం, కింజరాపు సాత్విక ఒంగోలు క్యాంపస్‌ల్లో సీట్లు సాధించారని హెచ్‌ఎం తెలిపారు. బోరుభద్ర జెడ్పీ హైస్కూల్ కి చెందిన విద్యార్థులు పాలిన హారిక, పందిరి ఓంకార్, చెక్క సంధ్య, జవ్వాది జాహ్నవి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.శ్వేత, యు.ప్రగతి, జి.భవ్యశ్రీ ట్రిబుల్ ఐటి సీట్లు సాధించారని హెచ్‌ఎం భానుప్రకాష్ తెలిపారు. ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటికి 19 మంది విద్యార్థులు ఎంపిక

వీరఘట్టం, జూలై 11 ప్రభాతవార్త

వీరఘట్టం మండలం నుంచి 19 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు ఆర్.ఆనందరావు, డి.గౌరీనాయుడులు గురువారం విలేకర్లకు తెలిపారు. ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు సాధించిన 19 మంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఇందులో తలవరం హైస్కూల్ నుంచి మజ్జి రాజేష్, తాడేల సాయి, శరణ్య, కొరికాన వాగ్దేవి, అల్లు యోగిత, దేవకివాడ ఉమామహేశ్వరరావు, వావిలపల్లి జ్ఞానేశ్వరి, తాడేల సాయి గాయత్రి, దేవకివాడ కావ్య, సిర్లి సాయిగణేష్‌లు ఎంపికయ్యారన్నారు. అలాగే నీలానగరం హైస్కూల్ నుంచి దుప్పల సౌజన్య, సింగరాతి చరణ్, బుగత రేవతి, బొత్స రామలక్ష్మీ, కరణం సోమశేఖరరావు, పరసబోతు ఈశ్వరి ఎంపికయ్యారన్నారు. అదే విధంగా తెట్టంగి హైస్కూల్ నుంచి బోగాది నీరజ, చించలాపు ఈశ్వర లక్ష్మి ఎంపిక కాగా కేజీబీవీ నుంచి యడ్ల మాధురి, గంగంపేట ఆశ్రమ పాఠశాల నుంచి కూరంగి రోహిత్‌లు ఎంపికయ్యా రన్నారు. వీరికి పాలకొండ ఉప విద్యాశాఖాధికారి పఠ్రి కృష్ణమూర్తి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుంట్రెడ్డి రవి ప్రసాద్, దూసి నాగమణి తదితరులు విద్యార్థులను అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బూర్జ, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని టిడిఆర్‌పేట, అయ్యావారిపేట గ్రామానికి చెందిన చోడవరపు భార్గవ్ కుమార్ (27) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగుపాటుకు బలైన ఓ యువకుని జ్ఞాపకాలు ఇంకా మర్చిపోక ముందే మళ్లీ ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే అయ్యావారిపేట గ్రామానికి చెందిన చోడవరపు లక్ష్మణుడు, సూర్యం దంపతులకు ఏకైక కుమారుడు చోడవరపు భార్గవ్‌కుమార్. గురువారం ఉదయం తన ఇంటి నుంచి బయలుదేరి యధావిధిగా తల్లిదండ్రులకు వెళ్లివస్తానని చెప్పి గ్రామం నుంచి శ్రీకాకుళం మీదుగా పైడి భీమవరం రెడ్డీస్ ల్యాబ్‌లో విధులు నిర్వహించేందుకు బయలుదేరి వెళ్లాడు. ఇంతలో విధి వక్రీకరించి సింగన్నపాలెం సిఎస్‌పి రోడ్డు వద్ద మరమ్మతులకు గురైన లారీ రోడ్డు పక్కన ఆగి ఉంది. ఎదురుగా వస్తున్న వాహనం లైటింగ్ వల్ల ఆగి ఉన్న లారీ కనిపించకపోవడంతో ఆ లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో భార్గవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, జూలై 11 ప్రభాతవార్త

వీరఘట్టం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 33 కెవి మెయింటినెన్స్, ఇతర పనులు నిర్వహించడం వలన ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.జి.కె.మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం సబ్‌స్టేషన్ పరిధిలో కడకెళ్ల, నడిమికెల్ల, విక్రంపురం, కంబర, నడుకూరు, వీరఘట్టం, చలివేంద్రి, దశుమంతపురం, మహదేవివలస, నర్సిపురం, కొట్టుగుమడ, గడగమ్మ, రేగులపాడు, చిదిమి, తూడి పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రక్తహీనత నివారణ మనందరి ధ్యేయం : హెచ్‌ఎం తిరుమలరావు

కొత్తూరు, జూలై 11 ప్రభాతవార్త



విద్యార్థుల్లో రక్తహీనతను అధిగమించి ఆరోగ్యంగా ఉండటానికి ఐఎఫ్ఎ టాబ్లెట్స్ ఎంతగానో దోహదపడతాయని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు అన్నారు. పాఠశాలలో ప్రతి గురువారం సుమారు నూట ఎనభై మంది బాలబాలికలకు ఈ టాబ్లెట్స్‌ను వైద్యశాఖ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కడుము సబ్‌సెంటర్, సిహెచ్‌ఓ ఎంఎల్ హెచ్‌పి వైద్యురాలు వై.విమలాదేవి ఆధ్వర్యంలో టాబ్లెట్స్ పంపిణీ జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో విమలాదేవి విద్యార్థులను ఉద్దేశించి పలు ఆరోగ్య సూత్రాలను సూచించారు. ఈ మాత్రలు అలసట లేకుండా ఉత్సాహంగా ఉండేందుకు తోడ్పడతాయని తెలిపారు. నీరసం, నిస్సత్తువ రాకుండా చేయడంతో పాటు జీర్ణశక్తి మెరగవుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాఉలు గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మనాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్, రబికుమార్ మహాపాత్రో, సస్మితాపాడి, సింగంశెట్టి మురళీకృష్ణలతో సహా వైద్య సిబ్బంది ఎం.సరస్వతి, ఆశా కార్యకర్తలు ఆర్.సరోజిని, డి.సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఆముదాలవలస, జూలై 11 ప్రభాతవార్త



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సిఎఫ్ఎల్ చిగురుపల్లి చిన్ను అన్నారు. మెట్టెక్కివలసలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ మోసాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మ్యాన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఏటీఎం కార్డు వల్ల కలిగే ఉపయోగాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీఓ మెట్ట అమ్మినాయుడు, ఆర్‌పి శోభారాణి, జయలక్ష్మీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై కందిపప్పు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 11 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరికి సబ్సిడీకి కందిపప్పు అందించడం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం రైతు బజార్ ఆవరణలో సబ్సిడీపై కంది పప్పు విక్రయాల స్టాల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత వైకాపా హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటాయని, సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితిలో నేడు టీడీపీ ప్రభుత్వం సబ్సిడీపై కందిపప్పు విక్రయించాలనే ఉద్దేశ్యంతో నేడు ప్రారంభించడం జరిగిందని వివరించారు. టీడీపీ హయాంలో నిత్యావసర వస్తువులు నిలకడగా ఉన్నాయని అన్నారు. పేదవాడు అవసరాలు తీర్చడమే టీడీపీ ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. రైతు బజార్‌లో ప్రజలకు అనుకూలంగా ధరలు ఉంటాయని, ప్రజలు నేరుగా రైతు బజార్‌లో సరుకులు కొనుగోలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, ఇంజరాపు విశ్వనాథం, బాటా శీను, బరాటం జగదీష్, డిప్యూటీ తహశీల్దార్ డి.అమర్నాథ్, కె.రాము, రెవెన్యూ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

రాజాం, జూలై 11 ప్రభాతవార్త



రాజాం మండలం శ్యాంపురం గ్రామంలో ఉచిత ఇసుక విధానం అమలులోకి రావడంతో భవన నిర్మాణ కార్మి కులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకు న్నారు. అనంతరం కూటమి నాయకులు కేక్‌ను కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంలో కూటమి నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పరిపాలనలో ఇసుక కొరత వలన కూలి పనులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఉచిత ఇసుక విధానం అమలులోకి రావడంతో కూటమి సభ్యులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్మీపురంలో పశుగ్రాస వారోత్సవాలు

సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు జరుగుతున్న పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా గురువారం సంతబొమ్మాళి మండలంలో లక్ష్మీపురం గ్రామంలో పాడి రైతు పెద్దిని లోకనాథం యొక్క పొలంలో ప్రత్యేక పశుగ్రాస వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. టెక్కలి అసిస్టెంట్ డైరెక్టర్ జి.రఘునాథ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అప్పలసూరి వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్ఎస్‌జి జొన్న విత్తనాలు సబ్సిడీపై ఐదు కేజీలు 115 కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో నీటి లభ్యత ఎక్కువగా ఉన్న కారణం చేత పశుసంపద ఎక్కువ అనే నానుడు నుంచి శ్రీకాకుళం జిల్లా రైతులకు కూడా పశువులు మేపు, పచ్చగడ్డి, అవసరాన్ని ఆవశ్యకతను గుర్తించి ముఖ్యంగా సంతబొమ్మాళి మండలం రైతులు సుమారు 30 ఎకరాల్లో జాతులైన హైబ్రీడ్ నేపియర్, కోవన్, కో2 సాగు చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, అసిస్టెండ్ డైరెక్టర్ జి.రఘునాథ్, సంతబొమ్మాళి మండల పశువైద్యాధికారి డాక్టర్ అప్పలసూరి, వీరాస్వామి, పలువురు రైతు సేవా కేంద్రం హాస్బెండరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

12-7pg10exHMNWJQEBA-final.qxd OK:12-7pg10exHMNWJQEBA-final.qxd 1/1/02 5:55 AM Page 1



# టీమిండియా@150




## టి 20ల్లో తొలి జట్టుగా భారత్ రికార్డ్

## 230 మ్యాచ్‌ల్లో 69 ఓటమి, 5 డ్రా, 6 పెండింగ్

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో టీమిండియా అరుదైన రికార్డు సాధించింది. ఈ టోర్నీల్లో 150 విజయాలు సాధించిన తొలి జట్టుగా భారత్ ఘనత సంపాదించింది. జింబాబ్వేతో ఈ నెల 10వ తేదీన జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో నెగ్గిన టీమిండియా తదుపరి ఈ మైలు రాయిని అందుకుంది. 2006 సంవత్సరంలో పొట్టి ఫార్మాట్ క్రికెట్‌ను ప్రారంభించిన టీమిండియా ఇప్పటి వరకూ మొత్తం 230 మ్యాచ్‌లు ఆడగా, వీటిలో 150 మ్యాచ్‌లో విజయం సాధించింది. మరో 69 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. ఇక 5 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, ఇంకో 6 మ్యాచ్‌ల్లో ఫలితం తేలకుండా పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇక టీ 20ల్లో అత్యధిక విజయాలు సాధించిన టాప్ 5 జట్లను చూస్తే టీమిండియా 150 మ్యాచ్‌ల్లో గెలుపొంది నెంబర్ వన్ స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 142 మ్యాచ్‌లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ 111 విజయాలతో మూడో స్థానంలోను, ఆస్ట్రేలియా 105 విజయాలతో నాల్గవ స్థానంలోను, దక్షిణాఫ్రికా 104 విజయాలతో టాప్ 5లో 5వ స్తానంలో ఉంది. కాగా భారత్ పాల్గొన్న 230 మ్యాచ్‌ల్లో అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో తొలిసారిగా 2006 సంవత్సరంలో దక్షిణాఫ్రికాతో తలపడ్డ భారత్ ఫస్ట్ మ్యాచ్‌లోనే విజయం నమోదు చేసింది. ఆ తర్వాత ఏడాది జరిగిన టీ 20 వరల్డ్ కప్ కూడా టీమిండియా సొంతం చేసుకుంది. ఇక ఇంటర్నేషనల్ టీ 20 క్రికెట్ చరిత్రలో టీమిండియా మొత్తం 18 జట్లతో తలపడింది. అందులో అత్యధికంగా పటిష్ట ఆస్ట్రేలియాతో 32 సార్లు తలపడగా 20 మ్యాచ్‌ల్లో టీమిండియా గెలుపొందింది. టీ 20ల్లో భారత్ ఒకే ప్రత్యర్థిపై నమోదు చేసిన విజయాల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. ఆ తర్వాత అత్యధికంగా వెస్టిండీస్‌లో 30 మ్యాచ్‌లు ఆడగా, ఇందులో 19 మ్యాచ్‌లు, శ్రీలంకతో 29 మ్యాచ్‌ల్లో 19 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. అలాగే బంగ్లాదేశ్‌తో 14 మ్యాచ్‌ల్లో 13 మ్యాచ్‌లు, ఆఫ్గనిస్థాన్‌తో 9 మ్యాచ్‌ల్లో 7, దక్షిణాఫ్రికాతో 27 మ్యాచ్‌ల్లో 15, ఇంగ్లండ్‌తో 24 మ్యాచ్‌లోన13, న్యూజిలాండ్‌తో 25 మ్యాచ్‌లో 12, పాకిస్థాన్‌తో 13 మ్యాచ్‌ల్లో 9, ఐర్లాండ్‌తో 8 మ్యాచ్‌ల్లో 8, జింబాబ్వేతో 11 మ్యాచ్‌ల్లో 8 మ్యాచ్‌లను టీమిండియా గెలిచింది. అలాగే హాంకాంగ్, నమీబియా, అమెరికా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను ఒక్కొక్కో మ్యాచ్‌లో టీమిండియా పాల్గొనగా, వాటన్నింటీలోనూ గెలుపు సాధించింది. అయితే స్కాట్లాండ్‌తో 2 మ్యాచ్‌లు ఆడగా ఒకటి గెలవగా, మరొక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కాగా అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిధ్యం ఇచ్చిన ఐసీసీఐ టీ 20 వరల్డ్ కప్-2024లో టీమిండియా 8 విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఓటమి లేకుండా టీమిండియా వరుస విజయాలతో దూసుకెళ్లి దాదాపు 17 సంవత్సరాల తర్వాత ట్రోఫీని ముద్దాడింది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నమెంట్‌లో ఒక్క ఓటమి లేకండుడా ట్రోఫీ నెగ్గిన జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో...
## వరుసగా ఇండియా మూడో ఓటమి




### 54 పరుగులతో దక్షిణాఫ్రికా విజయం

### అయినా పాయింట్ల ఆధారంగా సెమీస్‌లోకి భారత్

### నేడు ఆస్ట్రేలియాతో ఇండియన్ ఛాంపియన్స్ ఢీ

ఢిల్లీ: వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో ఇండియా ఛాంపియన్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. 54 పరుగుల తేడాతో ఇండియా ఛాంపియన్స్‌పై దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ విజయం సాధించింది. నార్తాంప్టన్ వేదికగా దక్షిఫ్రికా ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ మళ్లీ ఫెయిల్ కాగా, యూసఫ్, ఇర్ఫాన్‌లు మెరుపులు మెరిపించినా చివరకు ఇండియా ఛాంపియన్స్‌కు పరాజయం తప్ప లేదు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండయా నిర్ణీ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. భారత్ బ్యాటర్లలో యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్‌లు ఆఖరిలో ఒకింత రాణించినప్పటికీ జట్టును మాత్రం గెలిపించ లేకపోయారు. యూసఫ్ పఠాన్ 44 బంతుల్లో 54 పరుగులతో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ చేయగా, ఇర్ఫాన్ 21 బంతుల్లో 35 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో పోరాడినప్పటికీ అప్పటికే మ్యాచ్ భారత్ చేయిదాటిపోయింది. కెప్టెన్ యువరాజ్ సింగ్ 5 పరుగులు మాత్రమే చేసి మరోసారి ఫెయిల్ అయ్యాడు. మిగిన వారంతా పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఫిలిండర్ 2 వికెట్లు పడగొట్టగా, చార్ల్ లాంగెవెల్ట్, తహీర్, స్పైమెన్ తలా వికెట్ సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోర్ చేసింది. సఫారీ బ్యాటర్లలో స్నైమెన్ 73 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, లివీ 25 బంతుల్లో 60 పరుగులు, 5 ఫక్షర్లు, 5 సిక్స్‌లతో చెలరేగిపోయాడు. భారత్ బౌలర్లలో హర్భజన్ సింగ్ 4 వికెట్లు పడగొట్టగా, కులకర్ణి, వినయ్‌కుమార్, యూసఫ్ తలా వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌లో ఓటమి పాలైనప్పటికీ సెమీ ఫైనల్స్‌లో భారత్ అడుగు పెట్టింది. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో భారత్ నిలిచి సెమ ఈస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ టోర్నీలో చెరో రెండు విజయాలు సాధించిన భారత్, దక్షిణాఫ్రికా జట్టు పాయింట్ల పరంగా సమంగా నిలిచాయి. అయితే దక్షిణాఫ్రికా -1.340 రన్ రేట్ కంటే భారత్ -1.267 రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో సెమీస్‌కు యువీ సేన అర్హత సాధించింది. ఈ నెల 12వ తేదీన నార్తంప్టన్ వేదికగా ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో భారత్ ఛాంపియన్స్ తలపడనుంది.



## యూరో కప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్

### నేడు స్పెయిన్‌తో ఢీ

**ఢిల్లీ:** జర్మనీ వేదికగా దాదాపు నాలుగు వారాలుగా ఫుట్‌బాల్ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రతిష్టాత్మక యూరో కప్ టోర్నీ చివరి దశకు చేరుకుంది. తొలి సెమీస్‌లో ఫ్రాన్స్‌ను స్పెయిన్ మట్టి కరిపించగా, గురువారం ఉదయం జరిగిన రెండో సెమీస్‌లో ఇంగ్లండ్ 2-1తో నెదర్లాండ్స్‌ను ఓడించి ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్ తరపున జేవీ సిమన్స్ 7వ నిముషం లోనే గోల్ చేసి డచ్ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఇంగ్లండ్ తర్వాగానే పుంజుకుంది. 18వ నిముషంలో వచ్చిన పెనాల్టీ అవకాశాన్ని హ్యారీ కేన్ సద్వినియోగం చేసుకుని ఆ జట్టుకు తొలి గోల్ అందించాడు. ఆ తర్వాత ఇరు జట్లూ గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు చేయ లేదు. ఇక ఆట ముగుస్తుందనగా 90వ నిముషంలో ఓలీ వాట్కిన్స్ గోల్ చేసి ఇంగ్లండ్‌ను యూరో కప్ ఫైనల్ చేర్చాడు. ఇప్పటికే ఫైనల్ చేరిన స్పెయిన్, ఇంగ్లడ్‌తో శుక్రవారం టైటిల్ పోరులో తలపడనున్నాయి. 12 ఏళ్ల తర్వాత యూరో కప్ ఫైనల్ చేసిన స్పెయిన్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉండగా, ఇంగ్లండ్ సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరో ఛాంపియన్‌గా నిలవాలని భావిస్తోంది.

## వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయం



**ఢిల్లీ:** వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయమయ్యాయి. కెరీర్‌లో 25వ టైటిల్ వేటలో ఉన్న సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ఈ టోర్నీ సెమీస్‌కు ప్రవేశించాడు. క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్స్ డీ మినార్‌తో తలపడాల్సి ఉనాన గాయం కారణంగా అతడు తప్పుకోవడంతో రెండో సీడ్ జోకో ఫైనల్-4కు అర్హత సాధించాడు. తొలి సెమీస్ స్పెయిన్‌కు చెందిన అల్కారజ్, డేనిల్ మెద్వెదెవ్ మధ్య జరగనుంది. ఇక మహిళల విభాగంలో కజికిస్థాన్‌కు చెందిన నాలుగో సీడ్ ఎలీనా రిబాకినా 6-3, 6-2తో ఉక్రెయిన్‌కు చెందిన ఎలీనా స్వితోలినాను ఓడించి సెమీస్‌కు చేరింది. మరో మ్యాచ్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన టర్బొర క్రెజికోవా 6-4, 7-6, 7-4తో లాత్వియాకు చెందిన జలెన ఒట్సొపెంకోను చిత్తు చేసి తొలిసారి వింబుల్డన్ సెమీస్‌కు చేరింది. మొదటి సెమీస్‌లో క్రెజికోవా 2022లో టైటిల్ గెలిచిన రిబాకినాతో ఢీకొననుంది. రెండో సెమీస్ అన్‌సీడెడ్ క్రొయేషియాకు చెందిన డొనవెకిచ్, ఇటలీకి చెందిన జాస్మిన్ పలోని మధ్య జరగనుంది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ సెమీస్ బెర్త్‌లు ఖరారు

### అస్ట్రేలియాతో తలపడనున్న టీమిండియా

**ఢిల్లీ:** వరల్ ఛాంపియన్‌షిప్ అఫ్ లెజండ్స్-2024 టోర్నీలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. తొలి సెమీ ఫైనల్లో పాకిస్థాన్-వెస్టిండీస్, రెండో సెమీస్‌లో భారత్-అస్ట్రేలియా అమీతుమీకి సిద్ధమయ్యాయి. ఈ రెండు మ్యాచ్‌లు ఈ నెల 12వ తేదీ శుక్రవారం నార్తంప్టన్ వేదికగా జరుగనున్నాయి. దిగ్గజ క్రికెటర్లతో కూడిన అరు దేశాలు వరల్డ్ ఛాంపియన్‌షిప్ అఫ్ లెంజండ్స్ టోర్నీలో పాల్గొన్నాయి. వీటిలో అస్ట్రేలియా, పాకిస్థాన్, వెస్టిండీస్, భారత్ సెమీస్‌కు చేరగా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఇంటిబాట పట్టాయి. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్, ఇండియా ఛాంపియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌తో తొలి దశ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓడినా మెరుగైన రన్ రేటు కారణంగా భారత్ సెమీస్‌కు చేరింది. దీనికి ముందు జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై అస్ట్రేలియా రికార్డు స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో అస్ట్రేలియా 20ఓవర్లలో 274పరుగులు చేయగా, వెస్టిండీస్‌సైతం గట్టిగా పోరాడి 219పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో ఓటమితో విండీస్‌ఇంటిబాటపట్టగా, అసిస్ సెమీఫైనల్స్‌కు చేరింది.

## ఫ్లిప్‌కార్ట్ డిజిటల్ చెల్లింపుల్లో రాయితీ!

**ముంబై, జులై 11:** ఇ-కామర్స్ రంగ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల విభాగంలో దూసు కెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. రీఛార్జ్, బిల్లు చెల్లింపు కేటగిరీలలోకి ప్రవేశించింది. ఫ్లిప్‌కార్ట్ కొత్త కేటగిరీలో ఫాస్టాగ్, డిటిహెచ్ రీఛార్జ్‌లు, ల్యాండ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపులను డిటిహెచ్ రీఛార్జ్, ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపులతో సహా ఐదు కొత్త రీఛార్జ్, బిల్లు చెల్లింపు వర్గాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో విద్యుత్, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ వంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అభివృద్ధి చేసిన భారత్ బిల్ పేమెంట్స్ సిస్టమ్‌తో కొత్త సేవలను అనుసంధానించడానికి ఫ్లిప్‌కార్ట్ బిల్‌డెక్స్‌తో భాగస్వామ్యం కలిగిఉంది. ఇప్పుడు మీరు ఫ్లిప్‌కార్ట్ యుపిఐ నుంచి అందుకున్న సూపర్ కాయిన్‌ల ద్వారా 10శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. 2024 ఆర్థిక సంవత్సరంలో, బిబిపిఎస్ సుమారు 1.3 బిలియన్‌ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. 2026ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య మూడు బిలియన్లకు మించి ఉంటుందని అంచనా. భారత్ బిల్ చెల్లింపుల వ్యవస్థలో 20కంటే ఎక్కువ రకాల బిల్లులు, 21వేల కంటే ఎక్కువ బిల్లర్లున్నాయి. ఇప్పుడు 70శాతాని కిపైగా బిల్లులు చెల్లింపులు డిజిటల్ మార్గాల ద్వారానే జరుగుతున్నాయి. కొత్తకేటగిరీలను ప్రారంభించడం ద్వారా ఈ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను ఆకర్షించడానికి ఫ్లిప్‌కార్ట్ ప్రయత్నించింది. డిజిటల్ చెల్లింపుల రంగం విపరీతమైన ఊపందుకుంటోందని ఫ్లిప్‌కార్ట్ పేమెంట్స్ అండ్ సూపర్ కాయిన్స్ వైస్ ప్రెసిడెంట్ అన్నారు. ఫ్లిప్‌కార్ట్ తన యాప్‌లో ఫాస్టాగ్, చేర్చింది. ఇప్పుడు కస్టమర్‌లు ఫ్లిప్‌కార్ట్ యుపిఐని ఉపయోగించి సూపర్‌కయిన్స్‌ని సంపాదించడం ద్వారా 10శాతం వరకు ఆఫర్‌లను పొందవచ్చు.




## ఫండ్స్‌లో పెరిగిన సిప్ పెట్టుబడి..

**ముంబై, జులై 11:** జూన్ 2024లో మొదటిసారిగా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడి రూ.21వేల కోట్లు దాటి రూ.21,262 కోట్లకు చేరుకుంది. ఏప్రిల్, జూన్ మధ్య 2024-25 ఆర్థిక సంవ త్సరం మొదటి త్రైమాసికంలో, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.62,537 కోట్ల పెట్టుబడి వచ్చింది. భారత్‌లోని రిటైల్ ఇన్వెస్టర్లు నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబ డులు పెడుతున్నా లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ ద్వారా పరోక్షంగా పెట్టుబడులు పెట్టినా వెనకడుగు వేయడం లేదని ఈ గణాంకాలను బట్టి తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల ఈ ఉత్సాహం కారణంగా భారతీయ స్టాక్ మార్కెట్ ఆల్ టైమ్ హై దగ్గర ట్రేడవుతోంది. ఎఎంఎఫ్ఐ డేటా ప్రకారం ఏప్రిల్‌లో మ్యూచువల్ ఫండ్స్ సిప్ ద్వారా 20,371 కోట్ల రూపాయల పెట్టుబడి వచ్చింది. మే 2024లో ఇది రూ.20,904 కోట్లకు పెరిగింది. ఇప్పు డు జూన్‌లో రూ.21,262 కోట్లకు చేరింది. 2024 మొదటి ఆరు నెలల్లో సిప్ ద్వారా రూ.1,19,833 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 9 కోట్ల కంటే తక్కువ సిప్ ఖాతా లున్నాయి. ప్రస్తుతం సిప్ ఖాతాల సంఖ్య 8,98,66,962 కోట్లు, రాను న్న రోజుల్లో ఇది భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అంటే సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మరింత పెరిగే అవకాశంఉంది. 2016-17ఆర్థిక సంవత్సరంలో రూ.43,921 కోట్లను సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టారు. 2020-21 ఆర్థిక సంవత్స రంలో ఇది రూ.96,080 కోట్లకు పెరిగింది. 2021- 22లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా రూ.1.24లక్షల కోట్లకుచేరింది.

## రూ.9.3 లక్షల కోట్లతో జియో ఐపిఒ!

**ముంబై, జులై 11:** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన టెలికం యూనిట్ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ఐపిఒగా వచ్చే అవకాశం ఉంది. 2025లో మెగా ఐపిఒ వచ్చే అవకాశం ఉంది. ఈ ఐపిఒ విలువ రూ.9.3 లక్షల కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని జెఫరీస్ అంచనా వేస్తోంది. జియో 112 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో జాబితా అవకాశం ఉందని పేర్కొంది. రిల యన్స్ ఇండస్ట్రీస్ షేరు ధరకు 7-15 శాతం అప్‌సైడ్ జోడించవచ్చని కూడా జెఫరీస్ జులై 11న నోట్‌లో తెలిపింది. బ్రోకరేజ్ రిల్ స్టాక్‌పై 'కొనుగోలు' రేటింగ్‌ను కొనసాగించింది. ఒక్కో షేరుకు టార్గెట్ ప్రైస్‌ను రూ.3,580గా నిర్ణయించింది. ఇది చివరి ముగింపు ధర రూ.3,164కి 13 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను సూచిస్తుంది. జనవరి నుంచి రిల్ షేరు ధర 22 శాతాని కిపైగా పెరిగింది. ఇది నిఫ్టీ50 కంటే 12శాతం లాభపడింది. మొత్తం ఐపిఒ మైనారిటీ వాటాదారులచే అమ్మకానికి ఆఫర్‌గా ఉండవచ్చని జెఫరీస్ వివరించింది. రిలయన్స్ జియోని స్పేస్ చేసి, ధరల ఆవిష్కరణ తర్వాత దానిని జాబితా చేయవచ్చని బ్రోకరేజ్ తెలి పింది. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు జియో లిస్టింగ్ కోసం స్పిన్ ఆఫ్ మార్గానికి మొగ్గుచూపుతున్నారని పేర్కొంది. ఆగస్టు 2023లో రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఆర్థిక సేవల విభాగం జియో ఫైనాన్షియల్ డిమెర్జ్ పద్ధతిలో జాబితా చేసింది. జూన్‌లో రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ వినియోగదారు లకు అపరిమిత డేటాను అందించే కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించింది. టారిఫ్ తరలింపు టెలికం సంస్థ మానిటైజేషన్, సబ్‌స్క్రైబర్ మార్కెట్ వాటాను పొందడంపై దృష్టిసారించిందని జెఫరీస్ పేర్కొంది. జియో తర్వాత ప్రత్యర్థులు భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కూడా కొత్త టారిఫ్ ప్లాన్‌లను ఆవిష్కరించాయి.




## ఐఫోన్ యూజర్లకు ముప్పు: ఆపిల్ హెచ్చరిక!

**వాషింగ్టన్, జులై 11:** భారత్‌లోని ఐఫోన్ వినియోగదారులకు ఆపిల్ అప్రమత్తం చేసింది. కొంతమంది వారి ఫోన్లు పెగాసస్ లాంటి కిరాయి స్పైవేర్ దాడికి గురి కావచ్చని హెచ్చరించింది. స్పైవేర్ ఫోన్లపై నియంత్రణను పొందవచ్చని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 98 ఇతర దేశాలలోని వినియోగదారులకు పంపిన రెండవ నోటిఫికేషన్‌లో కంపెనీ తెలిపింది. 2021 నుంచి ఆపిల్ ఈ నోటిఫికేషన్‌లను 150 కంటే ఎక్కువ దేశాల్లోని యూజర్లకు పంపింది. ఎన్ఎస్ఒ గ్రూప్‌నకు చెందిన పెగాసస్ తరహా మెర్సెనరీ స్పైవేర్ దాడులు అనూహ్యంగా అరుదైనవని, సాధారణ సైబర్ క్రిమినల్ యాక్టివిటీ, కన్స్యూమర్ మాల్‌వేర్ కంటే చాలా అధునాతనమైనవని ఆపిల్ పేర్కొంది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెనీనస రెస్పాన్స్ టీమ్ కూడా ఐఫోన్, ఐపాడ్‌లకు సంబంధించిన ఆపిల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో అనేక ముప్పులను గుర్తించింది.



## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,170 పాయింట్ల ప్రారంభమై చివరికి 27 పాయింట్లు నష్టపోయి 79,464.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 8.50 పాయింట్లు నష్టపోయి 24,316 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.56 గా ఉంది. ఐటిసి, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ ధర 85.50 డాలర్లు, బంగారం ఔన్సు 2388 డాలర్ల వద్ద ట్రేడయింది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.